
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderebad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

23-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 52 పేజీలు: 10+4 వెల: 6.50


ప్రధాని మోడీకి భూటాన్ అత్యున్నత పురస్కారం
5లో

ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి చర్యలు

## పేదరిక నిర్మూలన దిశగా

# నూతన మేనిఫెస్టో



ఐదేళ్లలో ఇప్పటి వరకు రూ.1లక్ష53వేల కోట్లు విలువగల 30,65,315 ఇళ్ల స్థలాలు పంపిణి

రూ.32,909 కోట్లతో జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు

66లక్షల,35వేల మంది లబ్ధిదారులకు వైఎస్సార్ పెన్షన్

నవరత్నాలు కొనసాగిస్తూ సామాజిక భద్రతా వలయం రూపకల్పన: సిఎం జగన్

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్త:** ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారి అవసరాలను తీర్చడానికి మన ప్రభుత్వం విశేష కృషి చేసిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పేదల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారి కోసం ఒక బలమైన సామాజిక భద్రతా వలయాన్ని రూపొందించిందన్నారు.ఆ దిశలో మన గత ఎన్నికల వాగ్దానంలోని నవరత్నాలు పథకాలను కొనసాగిస్తూ, పేదరిక నిర్మూలన దిశలో నూతన మేనిఫెస్టో రూపొందిస్తున్నామన్నారు. ఎన్నికలకు కార్యకర్తలను సన్నద్ధం చేసే దిశలో సీఎం జగన్ తన కార్యాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల వారికి విస్తృతంగా స్థాయిలో వర్చువల్‌గా, మౌఖికంగా సూచనలు అందిస్తున్నారు.ఈ క్రమంలో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో తనను కలుసుకున్న ఆయా జిల్లా నాయ కులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఆస్తి హక్కు కల్పించే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.నివేశన స్థలం,ఇంటి నిర్మాణం,సంక్షేమ ఫించనులు, ప్రజాపంపిణీ వ్యవస్థ(పీడీఎస్) ద్వారా ఇంటింటికి రేషన్‌ను పంపిణీ చేస్తున్నామన్నారు.వివిధ పథకాల ద్వారా సామాన్యులకు ఆర్థిక మద్దతును ఇస్తోందన్నారు.ఈ కృషి పేదరికాన్ని దాని మూలల నుండి నిర్మూలించాలనే తపన, నిబద్ధతను గట్టిగా చెబుతుందన్నారు.గత ప్రభుత్వం తన ఐదేళ్ళ కాలంలో 4,63,697 ఇళ్ళ పట్టాలు మాత్రమే పంపిణీ చేసిందన్నారు.మన ప్రభుత్వం 2019నుంచి ఇప్పటి వరకు రూ.1లక్ష53 వేల కోట్లు విలువగల 30,65,315 ఇళ్ళ స్థలాలను ఇచ్చిందన్నారు. పేదలందరికి ఇళ్ళ పథకం ద్వారా మా ప్రభుత్వం ప్రతి లబ్దిదారునికి ఇంటి ఖర్చుకు రూ.1.80లక్షలు ఇవ్వడమే కాకుండా మౌలిక సదుపాయాల కల్పనకు ఒక్కో ఇంటికి రూ 6.90లక్షలు కేటాయించిందన్నారు.దీని వలన గృహనిర్మాణ పనుల్లో వేగం పుంజుకుందన్నారు.ఈ పథకం కింద 22 లక్షల ఇళ్ళు కేటాయించామన్నారు.వాటిలో దాదాపు 10లక్షల ఇళ్ళు పూర్తయ్యాయన్నారు. మిగిలిన ఇళ్ళను 2024 డిసెంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాయన్నారు.తమ ప్రభుత్వం రూ.32,909 కోట్లు అంచనా వ్యయంతో వైఎస్సార్ జగనన్న కాలనీల్లో మంచినీటి సరఫరా, విద్యుత్తు,రోడ్లు మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ గ్రూపులుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.వైఎస్సార్ జగనన్న కాలనీల్లో కాలనీల్లో ఇప్పటి వరకు 1,62,538 మంది లబ్దిదారులు నివాసముంటున్నారన్నారు.ఎలాంటి వివక్ష లేకుండా అన్ని సంక్షేమ పథకాల అర్హులందరికి అందాలనే ప్రభుత్వ విధానానికి అనుగుణంగా,ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రయోజనాలు అందేలా చూడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ,వార్డు సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ పథకం విధానంలో అమలు చేస్తోంది.కులం,మతం,ఇతరంశాలతో సంబంధం లేకుండా ప్రయోజనాలు అందరికి చేరేలా చేస్తుందన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీ పథకం,సంక్షేమ కార్యక్రమాల వలన కోవిడ్-19 మహామ్మారి సమయంలో కలిగిన ఆర్థిక ఇబ్బందుల నుండి ప్రజలకు భరోసానిచ్చి రక్షణ కల్పించామన్నారు. ప్రభుత్వ దార్శినికతను సాకారం చేసి దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు నిస్వార్థంగా, అవిశ్రాంతంగా పనిచేసిన గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లుకు మనం కృతజ్ఞతలుగా ఉండాలన్నారు.వారి సేవలను అడ్డుకోవాలని విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి.అయినప్పటికి సంక్షేమ కార్యక్రమాలు మనం కొనసాగి స్తామన్నారు.ఎన్నికల నిబంధనలను అతిక్రమించకుండా ప్రతి సంక్షేమ కార్యక్రమం అమలవుతుందన్నారు. గత అయిదేళ్ళ కాల వ్యవధిలో తమ ప్రభుత్వం ప్రత్యక్ష నగదు బదిలీ పథకం (డిబిటి) ద్వారా రూ.2.53 లక్షల కోట్లను ఇతర పథకాల ద్వారా రూ.1.68లక్షల కోట్లను బదిలీ చేసామన్నారు.గత అయిదేళ్ళలో రూ.4,21లక్షల కోట్లను ప్రజలకు బదిలీ చేసామన్నారు. విజయవంతమైన,సమగ్రమైన ఈ ప్రత్యక్ష, ఇతర పథకాల అమలుకారణంగా లక్షలాది కుటుంబాలను పేదరికం >>2



శుక్రవారం న్యూఢిల్లీలో సిఎం కేజ్రీవాల్‌ను ఇడి కార్యాలయానికి తరలిస్తున్న అధికారులు

## ఢిల్లీ లిక్కర్ స్కాం..సిఎం కేజ్రీవాల్‌కు

# ఆరు రోజుల కస్టడీ

ఇడి కార్యాలయానికి తరలింపు

జైల్లో వున్నా నా జీవితం ప్రజలకే అంకితం: ఢిల్లీ సిఎం

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఆ రాష్ట్రముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈ నెల 28వ తేదీ వరకు ఈడీ కస్టడీ ఇస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారంరాత్రి ఆదేశాలు జారీ చేసింది. కేజ్రీవాల్ కస్టడీ గురించి శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అటు ఈడీ తరపు న్యాయవాదులు ఇటు కేజ్రీవాల్ తరపు న్యాయవాదుల మధ్య హోరాహోరీగా వాదనలు జరిగిన తరువాత రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో రౌస్ అవెన్యూకోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు వెలువడిన వెంటనే ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను ఈడీ ప్రధాన కార్యాలయానికి భారీ భద్రత మధ్య తరలించారు. మరోవైపు ఈడీ కస్టడీలో వున్న కేజ్రీవాల్ కీలక వ్యా ఖ్యలు చేశారు. తాను జైల్లో వున్నా ఎక్కడ వున్నా తన జీవితం ప్రజలకే అంకితమని తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో గురువారం రాత్రి అరెస్టయిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను శుక్రవారం మధ్యాహ్నం ఈడీ అధికారులు భారీ బందోబస్తు మధ్య రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఈడీ తరపు న్యాయవాదులు కేజ్రీవాల్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. లిక్కర్ స్కాం వంద కోట్ల రూపాయలకే పరిమితం కాలేదని, ఇది 600 కోట్ల రూపాయలకు మించి పోయిందని వారు కోర్టులో వాదించారు. ఈ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సౌత్ గ్రూప్ తరపున రాగా ఈ మొ త్తం వ్యవహారం కేజ్రీవాల్ అండదండలతో నడిచిందని ఈడీ తరపు న్యాయవాదులు పేర్కొన్నారు. గత గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థు తరపున ఖర్చు చేసేందుకు వాడిన 45 కోట్ల రూపాయల సొమ్ము ఢిల్లీ లిక్కర్ నుంచి వచ్చినవేనివారు వాదించారు. దీనికి సంబంధించిన ఫోన్ సమాచారం తాలూకు రికార్డులు ఈడీ వద్ద వున్నాయని, ఢిల్లీ లిక్కర్ పాలసీలో కేజ్రీవాల్ కీలక కుట్రదారుడుగా వున్నారని వారు >>2

## వేసవి నీటి ఎద్దడి నివారణకు

# రూ.115కోట్లు

శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా: సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి



మంచినీటి ఎద్దడిపై అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వేసవిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి స్పష్టం చేసారు.ఆ దిశ వచ్చే జూన్ నెలాఖరు వరకు కార్యచరణ రూపొందించామని స్పష్టం చేసారు.వేసవి నీటి ఎద్దడిని అధిగమించేందుకు రూ.115కోట్లుతో ప్రణాళిక సిద్ధం చేసామన్నారు. సచివాలయంలో ఆయన వివిధ భాగాల అధికారులతో వేసవి మంచినీటి ఎద్దడి, >>2

# 'పుష్పక్' ప్రయోగం సక్సెస్



రెక్కలు చక్రాలతో రూపొందించిన పునర్వినియోగ రాకెట్ పుష్పక్

అంతరిక్ష యాత్రల ఖర్చు తగ్గించడమే లక్ష్యం

స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానానికి గీటురాయి

ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ సమక్షంలో చిత్రదుర్గలో ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మార్చి 22 ప్రభాతవార్త:** అంతరిక్ష యాత్రల ఖర్చు తగ్గించడమే లక్ష్యంగా ఇస్రో పునర్వినియోగ రాకెట్ల ప్రయోగంలో కీలక ఘట్టాన్ని చేరుకుంది. కొన్ని దశాబ్ధాలుగా రీయూజబుల్ రాకెట్ల తయారీ, పరీక్షలు, ప్రయోగాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం ఈ తరహా కీలక ప్రయోగం విజయవంతంగా జరిపారు. అంతరిక్షంలోకి రాకెట్ల ద్వారా ఉపగ్రహాలను ప్రయోగించిన తర్వాత మళ్లీవాటిని వినియోగించే ప్రక్రియలో భాగంగానే ఇస్రో ఈ పునర్వి >>2

## టిడిపి మూడో జాబితాలో

# బిసిలకు పెద్దపీట

టిడిపి అధినేత చంద్రబాబు



**అమరావతి, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకు సంబంధించి టిడిపి అభ్యర్థుల మూడవ జాబితాను శుక్రవారం పార్టీ అధిష్ఠానం విడుదల చేసింది. ఈ జాబితాలో 11 అసెంబ్లీ స్థానాలతోపాటు 13 పార్లమెంట్ స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. ఇదిలా ఉండగా, టిడిపి, జనసేన, బిజెపి పొత్తులోభాగంగా 144 అసెంబ్లీ, 17 పార్లమెంట్ స్థానాల్లో టిడిపి బరిలోకి దిగనుంది. ఇప్పటికే 128 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను టిడిపి ప్రకటించింది. తాజాగా మరో 11 మంది అభ్యర్థులను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. కాగా పార్టీకి సంబంధించి 5 అసెంబ్లీ స్థానాలతోపాటు 4 ఎంపి స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను పెండింగ్‌లో ఉంచింది.

**టిడిపి మూడవ జాబితాలో .. అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి**

పలాస-గౌతు శిరీష్,. పాతపట్నం మామిడి గోవిందరావు, శ్రీకాకుళం-గొండు శంకర్, శృంగవరపుకోట- కోట లలితకుమారి, కాకినాడ సిటీ-వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), అమలాపురం (ఎస్సీ)-అయితాబత్తుల ఆనంద రావు, పెనమలూరు-బోడె ప్రసాద్, మైలవరం-వసంత వెంకట కృష్ణప్రసాద్, నరసరావుపేట-డాక్టర్ చదలవాడ అరవిందబాబు, చీరాల-మద్దులూరి మాలకొండయ్య యాదవ్, సర్వేపల్లి- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఉన్నారు.

**లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులు:** శ్రీకాకుళం-కింజారపు రామ్మోహన్‌నాయుడు, విశాఖపట్నం -మతుకుమిల్లి భరత్, అమలాపురం-గంటి హరీష్, ఏలూరు-పుట్టా మహేశ్ యాదవ్, విజయవాడ- కేశినేని శివనాథ్ (చిన్ని), గుంటూరు- డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట- లావు శ్రీకృష్ణదేవరాయలు, బాపట్ల- టి.కృష్ణ ప్రసాద్, నెల్లూరు-వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, చిత్తూరు-దగ్గుమళ్ల ప్రసాదరావు, కర్నూలు-బస్తిపాటి నాగరాజు (పంచలింగాల నాగరాజు), నంద్యాల- బైరెడ్డి శబరి, హిందూపురం-బీకే పార్థసారథి ఉన్నారు.

**ప్రజలందరూ ఆశీర్వదించాలి: చంద్రబాబు**

రానున్న ఎన్నికలకు సంబంధించి టిడిపి మూడవ జాబితా విడుదల సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఎక్స్ (ట్విట్టర్) ద్వారా శుక్రవారం పోస్ట్ చేశారు. రాష్ట్ర >>2



## విశాఖ డ్రగ్స్‌కేసులో

# చంద్రబాబు, పురందేశ్వరి బంధువులు

ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయాలనుకుని భంగపడ్డారు: సజ్జల

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్త:** విశాఖ డ్రగ్స్ విషయంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. డ్రగ్స్ విషయంలో భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం నేత పాత్ర ఉందని అనుమానం ఉందన్నారు.డ్రగ్స్ విషయంలో భారతీయ జనతాపార్టీ, తెలుగుదేశం నేతల ఉందన్నారు.శుక్రవారం తాడేపల్లి ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖ పోర్టులో సీబీఐ డ్రగ్స్‌ను సీజ్ చేసింది.పురందేశ్వరి బంధువులకు ఆ కంపెనీతో సంబంధాలు ఉన్నాయి. టీడీపీనేతలు కావాలనే మాపై ఆరోపణలు చేస్తున్నారు.చంద్రబాబు ఇంగితం లేకుండా మాటాడుతున్నారు.వ్యవస్థల మీద గౌరవం లేని వ్యక్తి చంద్రబాబు వీధి స్థాయి మనస్తతత్వం చంద్రబాబుదన్నారు. తప్పు చేసి రివర్స్ >>2

## ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో

# రూ.9.75 లక్షల నగదు స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అల్లవరం, మార్చి 22, ప్రభాతవార్త :** అల్లవరంలో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ కార్ల తనిఖీల్లో రూ.9.75లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నుంచి కొమరగిరిపట్నం వైపుగా వస్తున్న కారులో ఈ నగదు లభ్యం అయినట్లు అల్లవరం ఎంపిడీఓ బి.కృష్ణమోహన్ తెలిపారు. ఈ నగదు అమలాపురంలో బ్యాంకులో డ్రా చేసినట్లు కారు యజమాని తెలిపారని, భూమి రిజిస్ట్రేషన్ కోసం తీసుకెళ్తున్నట్లు చెప్పాడని చెప్పారు. సరైన పత్రాలు చూపకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ సూచనలతో ఆనగదును డీఆర్డీఏ పీడీ వద్దకు పంపించారు. అయితే ఈ నగదు వివరాలు తెలిపేందుకు బ్యాంకు >>2

# కాంగ్రెస్‌కు బిజెపి ఎంపి కంపెనీ విరాళం!



సిఎం రమేష్

రెండు విడతలుగా రూ.45 కోట్ల బాండ్ల కొనుగోళ్లు

**చెన్నై, మార్చి 21:** రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలపై నడుస్తున్న వివాదం వేళ బిజెపి రాజ్యసభ సభ్యుడు సిఎంరమేష్ కుటుంబ కంపెనీ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన విరాళాలు ఇపుడు చర్చనీయాంశం అయ్యాయి. బిజెపి తరపున ఎంపిగా కొనసాగుతున్న సీఎం రమేష్ కంపెనీ కాంగ్రెస్ పార్టీకి రెండు విడతలుగా రూ.45 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను అందచేసింది. హిమాచల్‌ప్రదేశ్‌లో 1098 కోట్ల రూపాయల వ్యయంతో కూడిన సున్నీ హైడ్రో ఎలక్రిక్‌ప్రాజెక్టును ఇపిసి పద్దతిలో కాంట్రాక్టు పొందిన వెంటనే ఐదు కోట్ల విలువైన బాండ్లను కొనుగోలుచేసింది. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిరోజులముందే ఈ బాండ్లను కొనుగోలుచేసారని, తిరిగి మళ్లీ రెండునెలల తర్వాత 40 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను సిఎంరమేష్ కంపెనీ కాంగ్రెస్ పార్టీకోసం కొనుగోలుచేసిందని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన విరాళాల జాబితాలో తేలింది. హిమాచల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఎంపిగా బిజెపినుంచి కొనసాగుతున్నా ఆయన కంపెనీ పరంగా కాంగ్రెస్ పార్టీకి భారీ మొత్తం బాండ్లరూపంలో విరాళం ఇచ్చింది. రిత్విక్‌ప్రా జెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రైవేటు లిస్టెడ్ కంపెనీ హైదరాబాద్ కేంద్రంగాపనిచేస్తోంది. హిమాచల్‌ప్రదేశ్‌లో 382మెగావాట్ల సున్నీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు కాంట్రాక్టు పొందిన తర్వాతనే ఈ కంపెనీ బాండ్లరూపంలో విరాళాలిచ్చింది. ఉత్తరాఖండ్‌లో తపో వన్ విష్ణుగడ్ హైడ్రో ఎలక్ట్రిక్‌ప్రాజెక్టు కాంట్రాక్టు పొందిన తర్వాతకూడా ఈ మొత్తం 45 కోట్ల రూపాయల బాండ్లను విరాళాలుగా ప్రకటించింది. జోషిమఠ్‌లో రోడ్లు,ఇళ్లు కూలిపోతున్న జోషిమఠ్‌కు ఈప్రాజెక్టు ప్రాంతం అతి సమీపంలోనే ఉంది. ఈప్రాంత వాసులు కొందరునిపుణులు ఈప్రాంతంలో భూగర్భ టన్నెలింగ్‌వల్ల పర్యావరణ పరిస్థితులు దెబ్బతింటాయని హెచ్చరించారు. సున్నీ డామ్ కాంట్రాక్టు పొందిన తర్వాతనే ఆర్పీపీఎల్ కోటి రూపాయలు చొప్పున ఐదు బాండ్లను 2023 జనవరి 27వ తేదీ కొనుగోలుచేసింది. మరో విడతగా 40 బాండ్లను 40 కోట్లవిలువైన వాటిని 2023 ఏప్రిల్ 11వ తేదీ కొనుగోలుచేసింది. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ కొనుగోళ్లు జరిగాయి. ఆర్థికవ్యవహారాల కేబినెట్‌కమిటీ గత ఏడాది జనవరి 4వ తేదీ 2614 కోట్ల విలువైన సున్నీ డామ్‌ప్రాజెక్టును ఆమోదించింది. పదిరోజుల తర్వాత ఆర్పీపీఎల్‌కు ఈ డామ్‌కాంట్రాక్టు లభించింది. అయితే ఈ కంపెనీ నిర్మాణం, మౌలిక వనరుల అభివృద్ధిరంగంలో అగ్రగామిగా కొనసాగుతున్నట్లు తెలిపింది. హైడ్రోపవర్‌ప్రాజెక్టులు, కాంక్రీటు డ్యామ్‌లు, స్పిల్‌వేలు, సోలార్‌ప్రాజెక్టులు, టన్నెళ్లు, ఇరిగేషన్ కాలువలు,వంతెనలు, హైవేలు, హౌసింగ్‌కాలనీలు వంటి వాటిని దేశవ్యాప్తంగా తమ కంపెనీ నిర్మించిందని చెప్పుకుంటున్నది. సిమ్లా మండి జిల్లాలమధ్య ప్రవహిస్తున్న సట్లెజ్ నదిపై ఈ హైడ్రో ఎలక్ట్రిక్‌ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నది. ఈప్రాజెక్టువల్ల స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు తమ భూములు, వ్యవసాయం దెబ్బతిన్నాయని,చట్టపరంగా తమకు రావాల్సిన సహాయ పునరావాస పథకం కింద పరిహారాలు అందడంలేదనిఆరోపిస్తున్నా ప్రాజెక్టుపనులు మాత్రం సాగుతున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నది. ప్రాజెక్టు సైట్‌నుంచి శిథిలాలు తమ ప్రాంతంలో పడుతున్నాయని, వాస్తవానికి ప్రాజెక్టుపరిసరాల్లో 900 మీటర్ల రేడియస్‌గా నిర్దేశించినా అంతకుమించి శిథిలాలు పడుతూ తమ పంటపొలాలునాశనం అవుతు న్నాయని ఆరోపిస్తున్నారు. అలాగే చట్టపరంగా ఈ ప్రాజెక్టులో స్థానికులకు ఉపాధి కూడా కల్పించడంలేదన్న విమర్శలు ఎదురయ్యాయి. గత ఏడాది డిసెంబరులోనే ఈప్రాజెక్టుపై నిరసనలు భారీ ఎత్తున నిర్వహించారు. సుమారు వెయ్యిమందికిపైగా భూమి యజమానులు తమ భూములను పాక్షికంగాను,మొత్తంగానో నష్టపోయారు. అందువల్లనే ఈరైతులు కూడా దేశవ్యాప్తంగా రైతులు నిర్వహించే నిరసనోద్యమంలో కూడా పాల్గొంటున్నారు. వాస్తవానికి సీఎం రమేష్ రెండుపర్యాయాలు రాజ్యసభ ఎంపిగా ఉన్నారు. ఈసారి ఎన్నికల్లో పార్టీ హైకమాండ్ తనను విశాఖపట్టణం నియోజక వర్గంనుంచి పోటీచేయమని ఆదేశించిందని చెపుతున్నారు. టిడిపి, జనసేన, >>2



శుక్రవారం ఉదయం నేల నుంచి నింగికి ఎగురుతున్న పుష్పక్

# 'పుష్పక్' ప్రయోగం సక్సెస్

>> యోగ ప్రయోగాలకు 2012లోనే శ్రీకారం చుట్టింది. అయితే శుక్రవారం జరిపిన ప్రయోగంలో నూటికి నూరుశాతం ఉపయోగించిన పునర్వినియోగ రాకెట్లను తిరిగి సేకరించగలిగింది. కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా చల్లకెరె సమీపంలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఏటిఆర్) నుంచి పుష్పక్ ప్రయోగం చేపట్టారు. ఇస్రో ఈ పునర్వినియోగ రాకెట్‌కు రెక్కలు అమర్చి పుష్పక్ విమానాన్ని గుర్తుకుతెస్తూ పుష్పక్ పేరుపెట్టింది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు సీనియర్ శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారుల సమక్షంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు ఈ ప్రయోగం జరిపారు. ఇందుకు సంబంధించి చిత్రదుర్గలో ఉన్న అనుకూల ప్రదేశాన్ని ఎంచుకున్నారు. ఇంతకుముందు కూడా అక్కడ హెలికాప్టర్ ద్వారా ఆర్‌ఎల్‌వి తరహా ప్రయోగం జరిపి ఉన్నారు. ఇస్రో తయారు చేసిన రీయూజబుల్ లాంచ్ వెహికల్‌అటానమస్ ల్యాండింగ్ ప్రయోగాన్ని (ఆర్‌ఎల్‌వి ఎల్‌ఇఎక్స్-02)ను విజయవంతంగా జరిపారు. గత ఏడాది ఈ తరహాలో ఎల్‌ఇఎక్స్-01ను పూర్తి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు స్వతంత్ర ల్యాండింగ్‌లో ప్రస్తుతం పుష్పక్ సామర్థ్యాన్ని ఎల్‌ఇఎక్స్-02 ద్వారా పరీక్షించారు. ఇదిపూర్తిగా మన స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించడం విశేషం.

**4.5 కిలోమీటర్ల ఎత్తుకు:** ఐఎఎఫ్‌కు చెందిన చినూక్ హెలికాప్టర్‌లో ఆర్‌ఎల్‌విని 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి వదిలిపెట్టారు. అవరోధాలు ఏర్పడినా వాటిని సరిదిద్దుకుంటూ నిర్దేశిత మార్గంలోకి వచ్చిన ఆర్‌ఎల్‌వి స్వయంగా ల్యాండ్ అయ్యింది. అత్యంత ఖచ్చితత్వంతో నిర్దేశించిన వేగంతో ప్రయాణించి రన్‌వేపై దిగిన ఈ వాహక నౌక బ్రేక్ పారాషూట్, ల్యాండింగ్ గేర్ బ్రేక్స్, నోస్ వీల్ స్టీరింగ్ సిస్టం సాయంతో తనకు తానుగానే నిలిచిపోయింది. ఆర్‌ఎల్‌వి స్వతంత్ర ల్యాండింగ్‌కు అవసరమైన నావిగేషన్, కంట్రోల్ సిస్టమ్స్, ల్యాండింగ్ గేర్ వంటి వాటిని డిసిలరేషన్ సిస్టమ్స్‌లో దేశీయంగా అభివృద్ధి చేసిన సాంకేతిక సామర్థ్యం నిరూపితమైంది. ఎల్‌ఇఎక్స్-1లో ఉపయోగించిన బాడీ ఫ్లైట్ సిస్టమ్స్‌నే ఈ ప్రయోగంలోనూ వాడారు. దీనితో హార్డ్‌వేర్, ఫ్లైట్ సిస్టమ్స్ పునర్వినియోగ సామర్థ్యం కూడా నిరూపించినట్లయింది. ఎల్‌ఇఎక్స్-01 పరిశీలనల అనంతరం అధిక లోడ్‌ను తట్టుకునేలా ఎయిర్ ఫ్రేమ్ స్ట్రక్చర్, ల్యాండింగ్ గేర్‌ను ఈసారి మరింత బలోపేతం చేసినట్లు ఇస్రో తెలిపింది. ఈ ప్రయోగాన్ని ఇస్రో ఇనర్షియల్స్ సిస్టం యూనిట్ లిక్విడ్ ప్రొపెల్షన్ సిస్టం సెంటర్‌తో కలిసి విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్ వారు విజయవంతంగా చేపట్టారు.

ఐఎఎఫ్, ఎడిఇ, ఎడిఆర్‌డిఇ, సిఇఎంఐ ఎల్‌ఎసి కూడా సహకరించాయి. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌ఎల్‌విరాకెట్‌తో పాటు ఇందులో ఉపయో గించిన పరికరాలను సేకరించారు. ఇది భార తదేశపు మొట్టమొదటిపూర్తిస్థాయి పునర్వినియోగ వాహక నౌకగా చెబుతున్నారు. భవిష్య త్తులో జరిగే గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి క్షేమంగా అంతరిక్షం నుంచి తిరిగి వచ్చే సిస్టంల రూపకల్పనకు ఈ సాంకేతిక పరిజ్ఞానం కూడా అంతో ఇంతో దోహదప డుతుందని నమ్ముతున్నారు.

# పేదరిక నిర్మూలన దిశగా నూతన మేనిఫెస్టో

>> నుండి తప్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచి కొత్త అవకాశాలను కల్పిస్తూ వారి అభివృద్ధి, అభ్యున్నతికి ప్రభుత్వం దోహద పడుతుందన్నారు. 2019 స్థిరధర సూచి ప్రకారం మన రాష్ట్ర తలసరి ఆదాయం రూ.1,54,031గా ఉందన్నారు. అప్పట్లో మన రాష్ట్రం 18వ స్థానంలో ఉందన్నారు. మన రాష్ట్రం ఇప్పుడు తలసరి ఆదాయం రూ.2,19,618గా ఉండి, 9వ ర్యాంకు సాధించిందన్నారు. మన ప్రభుత్వం వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం పరిధిలో గరిష్ట వయోపరిమితిని 60 సంవత్సరాలకు తగ్గించి సంతృప్త స్థాయిలో అమలు చేస్తోందన్నారు. ఈ పథకం కింద పెన్షన్ మొత్తంను జనవరి2024 నుండి నెలకు రూ.మూడువేలకు, ఆరోగ్య ఫించన్లు రూ.10వేలకు పెంచ బడ్డాయన్నారు. 2019లో పెన్షను పంపిణీ మొత్తం నెలకు రూ.1,385 కోట్లు ఉండేదన్నారు. 2024 జనవరి నాటికి రూ.1,986 కోట్లుకు పెంచి అమలు చేస్తున్నామన్నారు. 2019 నుండి తమ ప్రభుత్వం 66లక్షల, 35వేల మంది లబ్ధిదారులకు వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా రూ.84వ731 కోట్లు పంపిణీ చేసామన్నారు. ప్రజల కష్టాలను పాదయాత్ర సమయంలో తాను నేరుగా గమనించానన్నారు. పేదరికం ఎంత భయంకరమైందో కొన్ని కుటుంబాలను చూసినప్పుడు గమనించానన్నారు. పేదరిక నిర్మూలన దిశలో మన ప్రభుత్వం ఉండాలనే సంకల్పం ఆ క్షణంలోనే ఏర్పడిందన్నారు. కష్టమొస్తే మా జగన్ అన్న, మా బిడ్డ ఉన్నాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. అందుకే తాను వారితోనే పొత్తుతో ముందుకు వెళ్తున్నానన్నారు. ప్రజలే మన పార్టీకి బ్రాండ్ అంబాసిడర్లు అన్నారు. మంచి చేసాం. ప్రజలను వారి మద్దతు అడుగుతున్నామన్నారు. సీఎం జగన్ ఒక పక్క ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే "మేమం తా సిద్ధం" బస్సు యాత్రకు సన్నద్ధమవుతూనూ వీలైనంత వరకు ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. అక్కడి నేతలు, కార్యకర్తలతో నేరుగా ఇంట్రాక్ట్ అవుతున్నారు. పార్టీలో క్షేత్రస్థాయి కేడర్, గృహ సారథులకు ఆయన పలు నిర్దేశనం చేస్తున్నారు. కచ్చితంగా అన్ని అసెంబ్లీలో గెలిచే దిశలో పార్టీ క్యాడరు కృషి చేయాలని కోరుతున్నారు.

# చంద్రబాబు, పురందేశ్వరి బంధువులు

>> లో మాఫియానే ఆరోపణలు చేస్తున్నారు. మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని చంద్రబాబు కలలు కంటున్నారు. వాళ్లకు చెప్పుకోవడానికి ఏమీ లేక ఇలాంటి ప్రచారం చేస్తున్నారు. డ్రగ్స్ విషయంలో నిజాలు నిగ్గు తేల్చాలని సీబీఐకి లేఖ రాస్తామన్నారు. ఎన్నికల మిషన్ కుడా డ్రగ్స్‌పై దృష్టి పెట్టాలని కోరుతామన్నారు. ప్రజలను కన్ఫ్యూజ్‌చేసి పబ్బం గడుపుకోవాలని టీడీపీ ప్రయత్నిస్తోందన్నారు. డ్రగ్స్ కేసులో దొంగా దొంగా అన్నట్లు టీడీపీ ఆరోపణలు చేస్తోందన్నారు. చంద్రబాబుడు, లోకేష్‌కుడా దీనిపై ట్వీట్ పెట్టడం ఎంటీ అన్నారు. నిజాలు తెలుసుకోకుండా ట్వీట్ ఎలా పెడతారు? పురందేశ్వరి కుమా రుడు, వారి వియ్యంకుడు ఆ కంపెనీలో వాటాదారులు, చంద్రబాబు బంధువులు కుడా ఉన్నారు. వారి ప్రమేయం బయటపడటంతో ఇప్పుడు మాపై వేస్తున్నారు. ఈ డ్రగ్స్ దొరకటం వలన దేశానికి పెద్ద రిలీఫ్, దీని వెనుక ఎవరు ఉన్నారో ఇప్పుడు దర్యాప్తులో తేలుతుంది. గతంలో గంజాయిని బాబు ప్రోత్సహిస్తే, గంజాయిని మా ప్రభుత్వం ధ్వంసం చేసింది. గంజాయి సాగు చేసేవారిని ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించింది. డ్రగ్స్ ఇంపోర్టు చేసుకున్న సదరు ఆక్వ కంపెనీ మీద తమ ప్రభుత్వమే కేసులు కూడా పెట్టింది. డ్రగ్స్ కంటైనర్ వ్యవహారంపై పూర్తి విచారణ జరపాలని మిగతా దర్యాప్తు సంస్థలను కోరుతున్నామన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి తమపై తప్పుడు రాతలు రాసిన ప్రధాన మాధ్యమాలపై ప్రెస్‌కౌన్సిల్‌కి ఫిర్యాదు చేసామన్నారు. రాష్ట్రంలో మళ్లీ సీఎం జగన్ ప్రభుత్వమే వస్తుంది, ఇందులో డౌట్ లేదు, ఎలా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలన్నదే చంద్రబాబు ఆలో చనన్నారు. మేము పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్నామన్నారు. సీఎం జగన్ "మేమంతా సిద్ధం" పేరిట బస్సు యాత్రకు బయలు దేరుతుంటే చంద్రబాబు ఉలికిపడుతున్నాడన్నారు. పవన్ కల్యాణ్ ఎక్కడ పోటీ చేసినా తమ పార్టీ అభ్యర్థులు గెలుస్తారన్నారు. పిఠాపురంలో తమ పార్టీ వంగ గీత పవన్ కళ్యాణ్‌పై అత్యధిక భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు.

# టిడిపి మూడో జాబితాలో బిసిలకు పెద్దపీట

>> ప్రయోజనాలే లక్ష్యంగా, అజెండాగా ఎన్డీఏలో చేరినట్లు తెలి పారు. పార్లమెంట్‌లో బలమైన గళం విన్పించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం పోరాటం చేయగలిగిన నాయకులనే అభ్యర్థులుగా బరిలోకి దించుతు న్నట్టు చంద్రబాబు తెలిపారు. ప్రజాభిప్రాయం మేరకే ఎంపిక చేసి ప్రకటిస్తున్నామని, రాష్ట్ర ప్రజలంతా ఆశీర్వదించాలని చంద్రబాబు కోరారు.

# రూ.9.75 లక్షల నగదు స్వాధీనం

>> మేనేజర్ కూడా అధికారుల వద్దకు వచ్చినట్లు తెలిసింది. నగదు లభ్యం అయిన నేపథ్యంలో అల్లవరం తహశీల్దారు పి.సునీల్‌కుమార్ కూడా వచ్చి పరిశీలించారు. నగదుకు సంబంధించి పత్రాలు సంతృప్తి కరంగా ఉంటే నగదు వెనక్కు అప్పగిస్తామని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎంపిడీఓ కృష్ణమోహన్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్ శేఖర్‌బాబు, ఏంఈఓ 2 ఎస్ ఏడుకొండలు, కానిస్టే బుల్ లక్ష్మీ పాల్గొన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:22/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 285237
2nd Prize Rs.7000/- 15581
3rd Prize Rs.3500/-
15461 31659 48841 52439 56103
66150 84718 85323 88796 98070
4th Prize Rs.200/-
0519 0714 0887 1684 2592 2980 3958
5590 6318 9751
5th Prize Rs.100/-
1807 1961 2665 4665 5537 6459 6748
7449 8433 8681
6th Prize Rs.50/-
0178 1776 3869 5195 6544 8036 8954
0366 1895 3887 5206 6644 8161 8959
0568 1995 3920 5209 6650 8184 9319
0570 2120 3946 5217 6716 8233 9459
0669 2175 3971 5385 7056 8253 9493
0684 2475 3984 5440 7087 8359 9562
0697 2722 4094 5608 7203 8374 9631
0746 2746 4351 5744 7551 8437 9654
0861 2809 4450 5815 7552 8482 9766
0875 2912 4544 5935 7637 8495 9811
0935 3251 4625 5963 7643 8512
0997 3290 4823 5995 7847 8589
1191 3525 4876 6053 7866 8672
1314 3529 4913 6076 7881 8695
1552 3745 4929 6405 7884 8812

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 329996
2nd Prize Rs.7000/- 21415
3rd Prize Rs.3500/-
15333 27141 35098 35202 38270
55474 75320 75840 77436 99380
4th Prize Rs.200/-
0280 1228 2828 4643 5083 5458 6147
7883 9426 9501
5th Prize Rs.100/-
0551 3329 3793 3930 3946 5108 8035
8642 8705 9553
6th Prize Rs.50/-
0085 1401 2645 4539 5315 6691 8428
0105 1601 2788 4544 5373 6847 8479
0108 1651 3062 4548 5554 7169 8759
0205 1663 3203 4589 5597 7177 8880
0290 1678 3259 4595 5603 7463 8984
0606 1701 3303 4656 5726 7555 9172
0657 1714 3315 4687 5744 7659 9276
0715 1729 3331 4706 5836 7824 9331
0840 1730 3444 4709 5870 7869 9615
0856 1876 3490 4777 5953 7935 9836
0927 1982 3718 4854 6331 8095
0992 1994 3728 5095 6505 8183
1086 2025 3933 5143 6561 8278
1089 2061 4004 5168 6631 8318
1235 2268 4215 5232 6677 8397

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:22/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 171585
2nd Prize Rs.7000/- 83249
3rd Prize Rs.3500/-
11224 12740 16590 53116 59599
63152 77509 82954 83285 94667
4th Prize Rs.200/-
0025 2076 3767 3952 4406 5265 5893
7588 7811 9503
5th Prize Rs.100/-
0286 0383 1505 1578 1741 2467 2643
3816 5675 7006
6th Prize Rs.50/-
0255 1544 3159 4505 5692 7660 9580
0343 1560 3219 4558 5861 7679 9621
0434 2111 3270 4736 5898 7744 9636
0462 2127 3455 4816 6015 7814 9675
0473 2229 3525 4830 6118 7817 9776
0509 2277 3653 4842 6163 8094 9804
0535 2379 3681 4991 6223 8120 9810
0697 2451 3693 5080 6470 8500 9821
0736 2697 3910 5228 6548 8618 9833
0855 2774 4002 5259 6777 8722 9911
1105 2798 4027 5270 6821 9099
1111 2808 4079 5338 6827 9132
1114 2837 4341 5394 6839 9286
1134 3020 4356 5654 7169 9488
1204 3134 4438 5667 7330 9495

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 631439
2nd Prize Rs.7000/- 94882
3rd Prize Rs.3500/-
02318 23208 37625 39796 46726
58380 63054 65187 80833 99635
4th Prize Rs.200/-
0496 2424 2552 2635 3179 5567 5850
7955 8677 8970
5th Prize Rs.100/-
0099 0851 1597 2983 4565 5195 6016
7721 9133 9444
6th Prize Rs.50/-
0003 1256 2656 4717 6178 7699 8921
0031 1424 2768 4813 6246 7989 8957
0046 1591 2922 4872 6269 8009 9169
0110 1732 3004 5096 6313 8075 9182
0385 1842 3182 5150 6405 8463 9285
0472 1877 3226 5291 6491 8483 9358
0505 1990 3477 5375 6612 8500 9622
0534 2031 3606 5571 6960 8512 9782
0594 2066 3731 5624 6974 8514 9885
0683 2084 4080 5752 7235 8538 9964
0879 2221 4306 5753 7369 8582
0983 2245 4392 5977 7490 8602
1054 2250 4439 6098 7563 8760
1104 2464 4638 6142 7586 8765
1115 2560 4702 6144 7666 8787

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:22/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 462884
2nd Prize Rs.7000/- 38768
3rd Prize Rs.3500/-
04870 07876 08649 50455 51278
53827 59193 73258 93119 98511
4th Prize Rs.200/-
0104 0869 2665 4680 5731 7190 8010
8213 8898 8964
5th Prize Rs.100/-
1013 2785 3014 3209 5248 5776 6352
6456 8016 8035
6th Prize Rs.50/-
0507 1676 2846 4722 6041 7635 8747
0676 1878 3065 4737 6121 7741 8769
0703 1909 3166 4739 6193 7787 8813
0735 1914 3207 4938 6208 7834 8859
1012 1991 3620 4948 6340 7879 9328
1114 2017 3738 4966 6426 7918 9334
1243 2019 3781 5190 7075 7984 9467
1323 2046 3947 5389 7087 8101 9481
1334 2409 4078 5449 7104 8106 9506
1346 2517 4167 5508 7247 8401 9647
1387 2579 4259 5568 7270 8454
1535 2617 4288 5616 7289 8489
1555 2642 4454 5627 7397 8567
1563 2668 4621 5845 7515 8579
1597 2720 4659 5963 7600 8681

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 719916
2nd Prize Rs.7000/- 43466
3rd Prize Rs.3500/-
05518 12322 32210 34351 43961
47611 56100 58464 76279 85188
4th Prize Rs.200/-
0351 0418 1503 4001 4716 4951 5670
7115 7866 7917
5th Prize Rs.100/-
1092 1413 2584 3094 4593 6069 6583
7167 7485 7522
6th Prize Rs.50/-
0170 1707 3703 5547 7080 8063 9347
0179 1906 3811 5597 7099 8076 9498
0220 2150 3879 5637 7160 8097 9558
0275 2300 4052 5976 7257 8269 9586
0468 2429 4088 6143 7277 8295 9621
0556 2455 4115 6286 7390 8339 9772
0571 2473 4216 6508 7456 8402 9794
0654 2509 4484 6517 7642 8527 9823
0782 2556 4557 6778 7691 8613 9917
1024 2644 5057 6808 7695 8641 9990
1492 2711 5156 6855 7763 8695
1626 2851 5239 6892 7797 8801
1632 3203 5358 6999 7803 8843
1645 3266 5364 7024 7804 8921
1670 3684 5479 7051 7823 9111

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:22/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 521339
2nd Prize Rs.7000/- 87523
3rd Prize Rs.3500/-
07696 18542 21515 25147 26543
33196 41905 42980 44113 52382
4th Prize Rs.200/-
0984 1233 3575 3911 4681 6866 7012
8985 9091 9484
5th Prize Rs.100/-
0079 2439 3306 3486 4365 7282 8094
9241 9462 9597
6th Prize Rs.50/-
0061 1051 2419 3837 5097 6940 8675
0087 1272 2628 3846 5160 6948 8753
0164 1375 2681 4020 5415 7027 8803
0168 1549 2741 4104 5432 7052 9078
0228 1551 2764 4118 5578 7175 9378
0276 1554 2896 4128 5640 7322 9433
0360 1723 3186 4154 6080 7596 9495
0496 1804 3245 4317 6160 7598 9538
0709 1848 3289 4401 6234 7633 9641
0762 1988 3349 4407 6240 7920 9990
0838 2160 3601 4444 6287 7928
0861 2209 3616 4516 6337 8016
0912 2228 3640 4743 6529 8087
0926 2252 3757 4815 6657 8322
0935 2404 3788 4950 6703 8587

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 824738
2nd Prize Rs.7000/- 07378
3rd Prize Rs.3500/-
21873 32057 34952 40064 48727
60339 70107 71826 78606 79017
4th Prize Rs.200/-
0075 0500 1354 2882 3108 3465 3485
5902 6928 9612
5th Prize Rs.100/-
1670 2090 2802 3021 3520 3812 4681
4897 7601 8852
6th Prize Rs.50/-
0352 1553 3722 4916 6716 7788 8818
0625 1676 3774 5019 6816 7836 8963
0664 1844 3861 5261 6827 8113 8986
0690 1930 3916 5275 6924 8190 9115
0794 2012 3984 5628 6964 8233 9411
0815 2077 4075 5738 7229 8298 9604
0817 2364 4141 5793 7270 8311 9633
0942 2830 4324 5803 7307 8420 9677
0949 2918 4391 5804 7503 8599 9906
0997 3024 4439 6123 7524 8636 9946
1018 3045 4543 6127 7608 8668
1037 3101 4593 6150 7707 8678
1176 3440 4689 6351 7745 8679
1402 3708 4772 6418 7750 8721
1450 3719 4863 6437 7784 8785

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:22/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 976743
2nd Prize Rs.7000/- 57624
3rd Prize Rs.3500/-
01997 11854 41608 44074 55580
68237 68485 77106 79097 84393
4th Prize Rs.200/-
2117 2627 2812 2946 3522 4118 4748
5302 6619 8990
5th Prize Rs.100/-
2333 4793 5040 6170 6485 7975 8009
8729 9051 9076
6th Prize Rs.50/-
0098 1548 4592 5565 6584 8351 9265
0125 1620 4642 5704 6690 8386 9347
0150 1867 4671 5710 6844 8410 9359
0216 2059 4682 5770 6927 8456 9409
0223 2105 4747 5957 7005 8560 9500
0272 2423 4765 6064 7252 8759 9512
0661 3238 4782 6102 7421 8788 9535
0721 3296 4844 6127 7641 8810 9542
0731 3423 4970 6206 7654 8960 9769
1131 3632 5123 6276 7692 9054 9989
1207 3640 5176 6359 7713 9067
1216 3790 5328 6450 7996 9077
1302 3962 5334 6452 8108 9085
1406 4041 5479 6463 8188 9105
1430 4212 5535 6500 8206 9106

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 552314
2nd Prize Rs.7000/- 36765
3rd Prize Rs.3500/-
02131 08318 15139 36671 45780
57686 59719 66815 86365 98587
4th Prize Rs.200/-
0025 1140 1348 1436 1959 2847 5933
8794 8900 9723
5th Prize Rs.100/-
0186 0507 2088 2715 4502 5517 6026
6123 8797 9174
6th Prize Rs.50/-
0066 2185 3635 4173 5655 7093 8197
0114 2229 3700 4180 5942 7124 8513
0116 2249 3711 4200 6032 7187 8916
0390 2361 3732 4222 6170 7198 8944
0476 2534 3818 4309 6214 7425 9238
0733 2588 3848 4602 6251 7528 9258
0858 2639 3894 4627 6270 7534 9344
0973 2769 3972 4782 6310 7591 9610
1246 2797 3984 4810 6383 7626 9749
1300 3302 4029 5053 6385 7895 9811
1406 3322 4068 5058 6530 8014
1580 3347 4088 5097 6540 8042
1786 3388 4103 5121 6715 8125
1859 3406 4113 5227 6735 8162
1864 3626 4128 5504 6998 8177

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:22/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 735202
2nd Prize Rs.7000/- 68712
3rd Prize Rs.3500/-
13704 24332 24632 35951 46451
57766 68372 79143 81678 92201
4th Prize Rs.200/-
1333 2285 3915 5844 5923 6179 6251
6428 8062 8248
5th Prize Rs.100/-
1051 4118 4479 5177 5244 5330 6354
6921 7448 9307
6th Prize Rs.50/-
0194 2101 3977 4827 6419 7270 9099
0482 2227 4087 5071 6430 7542 9207
0486 2236 4093 5122 6548 7685 9282
0563 2248 4126 5134 6598 7868 9292
0889 2428 4129 5148 6633 7878 9434
1106 2506 4246 5153 6690 7922 9570
1114 2668 4436 5219 6782 8182 9655
1250 2781 4454 5521 6829 8214 9918
1320 2786 4539 5800 6875 8242 9922
1350 3003 4550 6038 6966 8301 9941
1537 3059 4650 6119 6991 8442
1590 3417 4659 6264 7092 8726
1672 3592 4751 6350 7149 8858
1682 3916 4779 6355 7228 8954
1914 3919 4792 6374 7250 9060

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 745666
2nd Prize Rs.7000/- 89121
3rd Prize Rs.3500/-
12692 23179 34548 45549 56192
56619 67274 78748 89556 91824
4th Prize Rs.200/-
0974 1201 1540 2623 3136 7131 7346
7369 8426 9257
5th Prize Rs.100/-
1458 1778 2205 2897 4042 4311 4655
5139 7693 9656
6th Prize Rs.50/-
0216 1920 3472 4563 6080 7256 8852
0319 1990 3532 4681 6121 7385 8886
0479 2256 3747 4701 6174 7415 9013
0712 2552 3776 4846 6506 7430 9217
0755 2602 3805 5044 6659 7578 9697
0790 2626 3818 5095 6854 7685 9770
0919 2676 3833 5189 6860 7859 9805
1065 2737 3988 5265 6861 8004 9877
1118 2777 4028 5289 7012 8196 9899
1336 2988 4040 5686 7021 8200 9930
1408 3088 4300 5814 7114 8363
1568 3173 4397 5889 7145 8469
1580 3295 4455 5913 7179 8622
1705 3324 4486 5967 7193 8781
1742 3345 4545 6004 7234 8810



శుక్రవారం భూటాన్ ప్రధాని త్సేరింగ్ తోబ్గేతో చర్చలు జరుపుతున్న ప్రధాని మోదీ

# కాంగ్రెస్‌కు బిజెపి ఎంపి కంపెనీ విరాళం

>> బిజెపి త్రైపల్‌లో విశాఖ బిజెపికి వెళ్లింది. అందువల్ల ఈస్థానంనుంచే పోటీచేయాలని నిర్ణయం చిందని ఆయన చెప్తున్నారు. 2019వరకూ టిడిపిలోనే ఉన్న సిఎం రమేష్ పార్టీ రాజ్యసభ ఎంపీగా తెలంగాణనుంచి 2014నుంచి 2018వరకూ కొనసాగారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడికి అత్యంత సన్నిహితునిగా మెలిగారు. ఆయన కుమారుడు రిత్విక్‌రమేష్ ఆర్పీపీఎల్‌కు ఆపరేషన్స్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్నారు. కుటుంబసభ్యులు కూడా కంపెనీ బోర్డులో సభ్యులుగా ఉన్నారు. చంద్రబాబు హయాంలోనే సీఎం రమేష్‌కు అనేక భారీ నిర్మాణాలు, సాగునీటిప్రాజెక్టుల కాంట్రాక్టులు కూడా దక్కాయి. టిడిపి ఎంపీగా ఉన్న కాలంలో ఆనాటి వైఎస్‌ఆర్ సతీమణి వైఎస్ విజయలక్ష్మి హైకోర్టులో పిటిషన్‌వేసి సిబిఐ దర్యాప్తును కోరారు. కంపెనీ రాబడులు 2003లో 61 కోట్లు ఉంటే ఒక్కసారిగా 2009నాటికి 488 కోట్లకు ఎలాపెరిగాయని ఆమెదర్యాప్తు జరిపించాలనికోరారు. అయితే రాజకీయంగా వచ్చిన పిటీషన్ అని హైకోర్టు కొట్టివేసింది. 2018 అక్టోబరునాటికి సీఎం రమేష్ టిడిపి ఎంపీగానే ఉన్నారు. ఆనాడు ప్రముఖ ఆంగ్లదినపత్రికలో ఆదాయపు పన్ను, ఈడీ అధికారులు సంయుక్తంగా దాడులు జరిపారని, కడపనివాసంలోను, ఆర్పీపీఎల్ ఆఫీసు ఆవరణల్లోను దాడులునిర్వహించారని, 100 కోట్లకు సంబంధించిన లావాదేవీలపై సోదాలునిర్వహించారన్నారు. ఆర్పీపీఎల్ లెక్కకు రాని లావాదేవీలతో 74 కోట్ల రూపాయలు నిధులు బదలాయించిందని మరో 26 కోట్లరూపాయలు కూడా ఇదే విధంగాబోగస్ లావాదేవీలు ఉన్నట్లు ఈడీ, ఐటి అధికారులు గుర్తించారు. ఈ దాడులు జరిగిన కొన్ని నెలలకే అంటే 2019 జూన్‌నెలలో సిఎంరమేష్ బిజెపిలో చేరిపోయారు. ఆ తర్వాత ఆయన నివాసంలోకానీ, కార్యాలయాల్లోకానీ ఎలాంటి దాడులు, సోదాలు జరక్క తపోవడం విశేషం.

# వేసవి నీటి ఎద్దడి నివారణకు రూ.115కోట్లు

>> భూగర్భజలాలు తగ్గిన ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తన కార్యాలయం నుంచి వివిధ విభాగాల అధికా రులతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పూర్తి కావచ్చిన మంచినీటి పథకాలన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తిగా నీటితో నింపాలని ఆదేశించారు. మంచినీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప. క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థానిక సంస్థలు మంచినీటి విషయంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు, శివారు ప్రాంతాల్లో మంచినీటి సరఫరా దృష్టిపెట్టి మరి చేయాలన్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక నిర్దేశిత కార్యచరణ క్రమం తప్పకుండా జరగాలన్నారు..పంచాయితీల పరి ధిలో బోర్లుకు మరమ్మత్తులు చేయాలన్నారు. అవసరమైన చోట కొత్తబోర్లు ఏర్పాటు చేయా లన్నారు. రక్షిత మంచి నీటి పథకాల ట్యాంకులు అవసరతలకు అనుగుణంగా నీటిని కలిగి ఉండాలన్నారు. సంప్‌వెల్స్ ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసి మంచినీటి నిల్వలను కలిగి ఉండాలన్నారు. మంచినీటి కుళాయి ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. ఎక్కడైనా మం చినీటికి ఇబ్బంది కలిగితే 1904 కాల్ సెంటర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే పరిష్క రించాలని ఆదేశించారు. పశువుల దాహర్తి కోసం నీటికి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటు బోరులను అద్దెకు తీసుకోవడంతో పాటు ఇప్పటికే ఉన్న బోరుల లోతు మరింతగా చేయాలన్నారు.

సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తిగా నీటితో నింపడం వంటి పనులు చేస్తున్నట్లు చెప్పారు. నీటి ఎద్దడి ఉన్న ఆవాసాలు, శివారు కాలనీలకు ట్యాంకర్లు ద్వారా ప్రతి రోజు మంచినీటి సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేసారు. నీటి ఎద్దడి ఉన్న 1,354 ఆవాసాలకు జూన్ వరకు ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేయాలని ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసామన్నారు. ఈ నెలలో 109 ఆవాసాలకు ట్యాంకర్లు ద్వారా నీటి సరఫరాకు అనుమతి మంజూరు చేసామని తెలిపారు. మున్సిపల్ పరిపాలన శాఖ కమీషనర్ శ్రీకేశ్ బాలాజీరావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్‌ఎస్ రావత్, కేవీవీ సత్యనారాయణ, ఆర్వీ కృష్ణారెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం.. ఆరు రోజుల కస్టడీ

>> వాదించారు. సౌత్ గ్రూప్ తరపున కొందరి నుంచి కేజ్రీవాల్ వంద కోట్ల రూపాయలను డిమాండ్ చేశారని ఈడీ తరపున వాదించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. లిక్కర్ స్కాంలో ఈడీ అధికారులపై ఆప్ అధినేత కేజ్రీవాల్ నిఘా వుంచి, వారి రాకపోకలపై వివరాలను ముందుగానే సేకరించినట్లు తమకు ఆధారాలు లభించాయని ఆయన కోర్టుకు విన్నవించారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ పాత్రపై ఇ ప్పటికే అరెస్టయిన నిందితులు అప్రూవర్లుగా మారి వాంగ్మూలం ఇచ్చారని, వీటన్నింటిని క్షుణ్ణంగా ప రిశీలించిన తరువాతే కోర్టు అనుమతితో ఆయన్ను అరెస్టు చేశామని, ఈ సందర్భంగా ఎక్కడా చట్టాన్ని ఉల్లంఘించలేదని, కేజ్రీవాల్ అరెస్టుపై కుటుంబ సభ్యులకు 28 పేజీలతో కూడిన రాతపూర్వక సమాచారం అందించామని అదన పు సొలిసిటర్ జనరల్ కోర్టుకు వివరించారు. కేజ్రీవాల్‌ను విచారించేందుకు వరుసగా తొమ్మిదిసార్లు సమన్లు జారీచేసినా విచారణకు రాలేదని, ప్రతీసారి ఏదో కహాని చెబుతూ గైర్హాజర్ అవడం పరిపాటిగా మారిందని ఆయన తెలిపారు. ఈ కేసులో కేజ్రీవాల్ నుంచి అనేక విషయాలను రాబట్టాల్సి వున్నందున ఆయనను పది రోజుల కస్ట డీకి ఇవ్వాలని అదనపు సొలిసి టర్ జనరల్ కోర్టును అభ్యర్థించారు. కేజ్రీవాల్‌తో పాటు ఇప్పటికే ఈడీ కస్టడీలో వున్న కవిత నుంచి లభించిన సమాచారం ఆధారంగా వి చారణలో కొత్త విషయాలు వె లుగుచూసే వీలుందని ఆయన తెలిపారు. ఈ కేసులో కవిత వెల్లడించిన వాంగ్మూలంలోనూ కేజ్రీవాల్ పాత్రపై నమ్మదగ్గ ఆధారాలు లభి ంచాయని ఆయన కోర్టుకు వివ రించారు. లిక్కర్ స్కాంలో భారీగా డబ్బులు చేతులు మారాయని, ఇదంతా హవాలా రూపంలో కొనసాగిందని, ఇందులో మనీలాండరి ంగ్ కోణం దాగి వుందని అదనపు సొలిసిటర్ జనరల్ కోర్టుకు వివరించారు. కాగా కేజ్రీవాల్‌పై ఈడీ అధికారులు మోపిన అభియోగాలను ఆయన తరపు న్యాయవాదులు తోసిపుచ్చారు. ఇది ముమ్మాటికీ కేజ్రీవాల్‌ను రాజకీయంగా అంతమొందించడానికేనని వారు పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం పాలసీలో అక్రమాలు జరిగాయని ఈడీ చెబుతు న్నదాంటో ఎంతమాత్రం వాస్తవం లేదని, ఇందులో ఆప్ నేతల పాత్ర వుందనడానికి కూడా ఎలాంటి సాక్ష్యాలు లేవని కేజ్రీవాల్ తరపు న్యాయవాదులు కోర్టుకు వివరి ంచారు. ప్రతీ రాష్ట్రం తనకు అనుకూ లమైన మద్యం పాలసీని తయారు చేసుకున్నట్లుగానే ఢిల్లీ కూడా సొంతంగా ఒక విధానాన్ని ఎంచుకుందని, ఇందులో ఎవరికీ ఎ లాంటి అభ్యంతరాలు వుండాల్సి న అవ సరం లేదని వారు వాదించారు. ఇతర రాష్ట్రాల మద్యం పాలసీల్లో లేని అడ్డంకులు ఒక్క ఢిల్లీలోనే వున్నాయని ఈడీ ఆరోపిస్తుండడం వింతగా వుం దని కేజ్రీవాల్ తర పు న్యాయవాదులు వెల్లడించారు. కేజ్రీవాల్ ప్రస్తుతం ఢిల్లీ సిఎంగా వుండడంతో పాటు త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎని ్నకల్లో కీలకంగా వ్యవహ రించనున్నారని, ఈ సమయంలో ఈడీ అధికారులు కావాలని ఆయనను అరెస్టు చేయడం వెనుక రాజకీయ కుట్ర వుందని వారు వాదించారు . పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేజ్రీవాల్‌ను అరెస్టు చేసి ఆప్‌ను ఒంటరి చేయాలనుకోవడంలో ఇదో కుట్రగా వారు అభివర్ణించారు. కేజ్రీవాల్ అరెస్టు పూర్తిగా అక్రమ మని, ఆయనను వెంటనే విడుదల చేయాలని న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి కేజ్రీవా ల్‌కు ఆరు రోజుల ఈడీ కస్టడీ ఇస్తూ ఆదేశాలు ఇచ్చారు. అంతకు ముందు దీనిపై తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో కస్ట డీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి ఆదేశాల తరువాత ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను తమ కార్యాలయానికి తరలించారు. మరోవైపు కోర్టులో కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను జైల్లో వున్నా ఎక్కడవున్నా తన జీవితం పూర్తిగా ప్రజలకే అంకితమని పేర్కొన్నారు.

**ముగిసిన కవిత ఆరవ రోజు ఈడీ విచారణ:** ఇదిలావుండగా లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి ఈడీ కస్టడీలో వున్న బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత ఆరవ రోజు విచారణ శుక్రవారం నాడు ముగిసింది. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సాగిన ఈ విచారణలో ఈడీ తరపున డిప్యూటీ డైరక్టర్ భానుప్రియా మీనాతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఆరవ రోజు విచారణలో ఈడీ అధికారులు పలు అంశాలను కవిత ముందు వుంచి ప్రశ్నల వర్షం కురిపించారని సమాచారం. ఈడీ అధికారుల ప్రశ్నలకు కవిత కొన్నిం టికే సమాధానాలు ఇచ్చారని, మిగతా వాటికి మౌనం వహించారని తెలిసింది. మరోవైపు కవిత ఈడీ కస్టడీ శనివారంతో ముగియనుంది. మధ్యాహ్నం 12 గంటల స మయంలో కవితను ఈడీ అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరచనున్నారు. అనంతరం కవితను తీహార్ జైలుకు తరలించే వీలుంది. మరోవైపు ఇదే కేసులో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ సైతం ఈడీ కస్టడీకి రావడంతో శనివారం ఉదయం ఆయనను, కవితను ఎదురెదురుగా వుంచి విచారించే వీలుందని సమాచారం. ఇందుకోసం ఈ డీ అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. లిక్కర్ స్కాంలో కవితతో పాటు కేజ్రీవాల్ కీలకంగా వ్యవహరించారని ఈడీ అధికారులు మొదటి నుంచి ఆరో పిస్తుండడం తెలిసిందే. వీరిద్దరిని కలిపి విచారిస్తే అనేక విషయాలు వెలుగు చూస్తాయని కూడా ఈడీ అధికారులు అనేకమార్లు తెలిపారు. ఈ అవకాశం ఇప్పుడు లభిం చడంతో ఈడీ అధికారులు శనివారం నాడు కవితతో పాటు కేజ్రీవాల్‌ను ఒకేచోట వుంచి విచారించేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. మరోవైపు కవితను మరో వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఈడీ అధికారులు కోరే వీలుంది. వారం రోజుల కస్టడీలో కవిత పెద్దగా సమాచారం ఏమీ వెల్లడించనందున ఆమెను మరోదఫా విచారి ంచేందుకు అనుమతించాలని ఈడీ కోర్టును కోరనుందని సమాచారం. కేజ్రీవాల్ కూడా తమ కస్టడీలో వుండడంతో ఈ కేసులో ఇద్దరిని కలిపి విచారిస్తే మరిన్ని విషయా లు వెలుగుచూసే వీలుందని ఈడీ అధికారులు భావిస్తున్నారు. దీనిపై కోర్టు ఎలా స్పందిస్తుందో చూడాల్సి వుంది.

## వారం - వర్జ్యం

తేది: 23-03-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
త్రయోదశి ఉ 7:18 , పుబ్బ పూర్తి
వ,మ 01:29 -3:17,
దు:ఉ 06:18 - 07:55,
శుభసమయం ఉ.8:00-8:30,
రాహుకాలం - ఉ. 09:00-10:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**వృషభ:** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మిథునం:** నూతన పెట్టుబడులకు అనుకూలం కాలం. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలం.

**కర్కాటకం:** సోదరులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమవుతాయి. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**కన్య:** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. అనుకోని అతిథి నుంచి శుభవార్తలు వింటారు.

**తుల :** నూతన మిత్రులు పరిచయమై సహాయం అందిస్తారు. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. కుటుంబంలో కలహాలు సంభవిస్తాయి.

**ధనుస్సు:** సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. శుభకార్యాలు ఘనంగా చేస్తారు.

**మకరం :** దూరప్రయాణాలు లాభిస్తాయి. బాధ్యతలు పెరుగుతాయి.

**కుంభం:** ఇంటర్వ్యూలలో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మీనం:** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంగీతం ఆకర్షిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్



## కోనలో పెనుశిల లక్ష్మీనృసింహ స్వామిని దర్శించుకున్న మాజీ సిఎం చంద్రబాబు

**రాపూరు,(నెల్లూరు) మార్చి22ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారిని శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతియ ఆధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శించుకోన్నారు. హైదరాబాదులోని బేగంపేట ఎయిర్ పోర్టు నుండి గోనుపల్లికి హెలికాప్టర్‌లో చేరుకున్న చంద్రబాబు నాయుడు అక్కడి నుండి నేరుగారోడ్డు మార్గాన పెంచలకోన చేరుకున్నారు. కోనకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆలయ అధికారులు సాధర స్వాగతం పలికారు. కోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాములు సమర్పించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆధికారులు ఆయనకు స్వామి వారి చిత్రపఠాన్ని,స్వామి వారి ప్రసాదాన్ని ఆందజేశారు. అర్చకస్వాములు ఆయనకు వేదమంత్రాలతోఆశీర్వచనాలు ఆందజేశారు. అనంతరం ఆయన నేరుగా గోనుపల్లి గ్రామం వద్ద వున్న హెలిఫ్యాడ్‌కు చేరుకోని విజయవాడకు బయలుదేరి వెళ్లారు. చంద్రబాబు వెంట మాజీ మంత్రి, టిడిపి పాలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వెంకటగిరి మాజీ ఏమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ, వెంకటగిరి,సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్దులుకురుగోండ్ల సాయిప్రియ,మాజీ ఏమ్మెల్యేలు నెలవల సుబ్రమణ్యం,పరసా రత్నం, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు కోండేపి గంగా ప్రసాద్,వేమిరెడ్డి పట్టాబి రామి రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మీ, రాపూరు మండల టిడిపి ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, కోండ్లపూడి రాఘవ రెడ్డి, పచ్చిగళ్ల రత్నం, తిరుపతిపార్లమెంట్ టిడిపి మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ముక్తియార్, పెంచలకోన దేవస్ధానం మాజీ సభ్యుడు పీర్ల సోమయ్య, వెంకటగిరి,రాపూరు మాజీ ఏయంసీ ఛైర్మన్‌లు రాజేశ్వర రావు, బెల్లంకోండ మస్తాన్ నాయుడు, వెంకటగిరి నియోజకవర్గం పరిధి లోని పలువురు టిడిపి,జనసేన నాయకులు వున్నారు.

## భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత!



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలో శుక్రవారం పోలీసులు గంజాయి పట్టుకున్నారు. భద్రాచలం మీదుగా హైద్రాబాద్‌కు బొలేరో వాహనంలో తరలిస్తున్న గంజాయిని భద్రాచలం చెక్‌పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. 66 కేజీల గంజాయి పట్టుకున్నట్లు తెలిసింది. 32 ప్యాకెట్ల రూపంలో దొరికినట్లు సమాచారం. దీని విలువ సుమారు రూ.17లక్షలు అంచనా ఉండవచ్చునని తెలుస్తోంది. గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి పోలీసు శాఖ అధికారికంగా ఎటువంటి ప్రకటన జారీ చేయలేదు.

## ప్రచారాల్లో పాల్గొన్న వలంటీర్లు ఔట్ సోర్సింగ్ సిబ్బంది తొలగింపు

### రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి



**గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 22,ప్రభాతవార్త :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రచారాల్లో ఉద్యోగులు,వాలంటీర్లు,ఔట్‌సోరి ్ంగ్ ఉద్యోగులు ఎవరూ పాల్గొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమీషనర్ మరియు గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి స్పష్టం చేశారు.సార్వత్రిక ఎన్నికల ఎన్నికకోడ్ అమల్లోకి వచ్చిన అనంతరం రాజకీయ నాయకుల సమావేశాలకు హాజరైన 12మంది వాలంటీర్లను,ప్రజాప్రతినిధులతో ప్రచారాల్లో ఉన్న ఇద్దరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తూ కమీషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాల్సిందేనని,నిబంధనలు మీరి ఉద్యోగులు రాజకీయ పార్టీల ప్రచారాలు సభలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల ప్రత్తిపాడు నియోజకవర్గ ఓ రాజకీయ పార్టీ అభ్యర్థి తన ఇంట్లో నిర్వహించిన రాజకీయ సమావేశానికి స్థానిక సచివాలయాల పరిధిలోని వాలంటీర్లు హాజరైనట్లు గుర్తించడం జరిగిందన్నారు. గుంటూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ నివేదిక మేరకు సమావేశానికి హాజరైన అల్లాడి పార్వతి, ఎస్. సుధాకృష్ణవేణి, కె.నాగవర్ధినిదేవి, యు. పుష్పాంజలి,డి.నీలిమ, ఎం. నాగేశ్వరరావు, ఎ.భాగ్యలక్ష్మీ, ఎం.శిరీష, డి.శిరీష, బి. సాయి, పి.భాగ్యశ్రీ, పి. సురేంద్రబాబులను వాలంటీర్ విధుల నుండి తొలగించినట్లు తెలిపారు.అలాగే నగరపాలక సంస్థకు చెందిన ముఖ్య ప్రజాప్రతినిధి వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఇద్దరు మినహా అందరూ రిపోర్టు చేశారని,రిపోర్టు చేయకుండా ఎన్నికల ప్రచారంలో ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులైన నాగ కుమార్,సతీష్‌లను విధుల నుండి తొలగించామన్నారు.అలాగే డిప్యూటీ మేయర్‌ల వద్ద ఉన్న నగరపాలక సంస్థ ఔట్‌సోరి ్ంగ్ సిబ్బంది అందరూ నగరపాలక సంస్థకు రిపోర్టు చేయడం జరిగిందన్నారు.

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎవరైనా రాజకీయ పార్టీల ప్రచారాల్లో లేదా సభలో పాల్గొంటే చర్యలు తీసుకొక తప్పదని హెచ్చరించారు.

## విశాఖ డ్రగ్స్ అంశంపై ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్సీ ఫిర్యాదు

### - ఘటన పరిధిలో చంద్రబాబు, లోకేష్, పురేందశ్వరిల పాత్రపై అనుమానం



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ,మార్చి22, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో డ్రగ్స్ పట్టుబడ్డ అంశంపై ఏపీ అధికార పార్టీ వైఎస్సార్సీపీ ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసింది. విశాఖ మాదక ద్రవ్యాల ముఠా పరిధిలో టీడీపీ అధినేతలు నారా చంద్రబాబు,ఆయన కుమారుడు లోకేష్‌ను,మాజీ కేంద్రమంత్రి పురందేశ్వరి, ఇతర కుటుంబ సభ్యుల కార్యకలపాలపై రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారికి ఫిర్యాదు చేసారు. ఎన్నికల్లో అసాంఘిక శక్తులను ప్రోత్సహించడడానికి టీడీపీ నేతలు ఈ డ్రగ్స్‌ని తెప్పించే ప్రయత్నం చేసారని ఫిర్యాదులో ఆరోపించారు. వై కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్ని వెంకట్రామయ్య (నాని), లేళ్ళ అప్పిరెడ్డి, మల్లాది విష్ణు, మనోహర్ రెడ్డి, నారాయణ మూర్తి సీఈవో తో బేటీ అయ్యారు. చంద్ర బాబు అవాస్తవాలతో వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై చేసిన ఎక్స్ వేదికలో చేసిన ట్వీట్‌పైన చర్యలు తీసుకోవాలని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశంపై లోతుగా విచారణ జరపాలన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల అధికారికి డ్రగ్స్ వ్యవహారంపై ఫిర్యాదు చేసామన్నారు. ఈ ఘటనలో చంద్రబాబు, పురందేశ్వరి,లోకేష్ పాత్రలపై విచారణ జరపాలని కోరారమన్నారు. ఈ డ్రగ్స్ వ్యవహారం బయటకు రాగానే తమ పార్టీని బదనాం చేసేందుకు ఎందుకు చంద్రబాబు అతని అనుకూల మాధ్యమాలు ప్రయత్నిం చాయో కుడా నిగ్గు తేల్చాలని డిమాండ్ చేసారు. విశాఖలో డ్రగ్స్‌ను సీబీఐ పట్టుకుందన్నారు. ఈ విషయంలో సీబీఐ నోరు విప్పకుండానే చంద్రబాబు తమ పార్టీపై విషం కక్కాడన్నారు. ఆ డ్రగ్స్ లావాదేవీలు జరిపిన సంస్థలు ఎవరో తెలకుండానే చంద్రబాబు ట్వీట్ చేసాడు. చంద్రబాబు మరిది, వదినకి చుట్టాల పిల్లలే డ్రగ్స్ వ్యవహారంలో ఉన్నారన్నారు. చంద్రబాబు ఓటు కోసం డ్రగ్స్ పంచేందుకు తెచ్చారేమో అన్న అనుమానం ఉందన్నారు. దీనిలో చంద్రబాబు,లోకేష్‌లపై విచారణ జరపాలని కోరామన్నారు. గతంలో అయి దేళ్ళ కిందట సింగ్‌పూర్ మంత్రిని తెచ్చాడు. ఆ మంత్రి జైల్లో ఉన్నాడు, చంద్రబాబుకు పలు దేశాల్లో మాఫియాలతో అంటకాగిన చరిత్ర ఉందన్నారు.

రాజకీయాల కోసం ఆయన ఎంతకైనా దిగజారి పోతారన్నారు. డ్రగ్స్‌ను ఓట్లను పంచకుండా అడ్డుకోవాలని ఈసీని కోరామన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తే చర్యలు తీసుకోవాలని ఈసీ నిబంధనలు ఉన్నాయన్నారు. చంద్రబాబు సతీమణి ఎన్నికల కోడ్‌ను వినియోగించి ఓటర్లను ప్రభావితం చేయడానికి చెక్కులు పంచారన్నారు. ఈ వ్యవహారాలన్నింటిపై ఈసీని విచారణ కోరామన్నారు.

## విజయవాడలో కారులో తరలిస్తున్న రూ.1.60కోట్లు విలువైన నగలు,నగదు స్వాధీనం

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్త:** ఎన్నికల కమీషన్ నిబంధనలను అనుసరించి ఏపీలో పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే విజయవాడ గవర్నర్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా 1,60కోట్లు నగలు. నగదును ఒక కారునుంచి స్వాధీనం చేసుకున్నారు. గాదె రవీంద్రబాబు అనే వ్యక్తి ఎన్టీఆర్ కాంప్లెక్స్ సమీపంలో కారును పార్కు చేస్తుండగా ఫ్లైయింగ్ స్క్వాడ్ ఇంచార్జీ గోవింద్‌హకుమార్, జి.సుబ్బారెడ్డి,గవర్నర్‌పేట సీఐ.ఎస్ఐ అనుమానంతో పట్టుకున్నారు. కారును తనిఖీ చేయగా 26.33లక్షల నగదు, 2.6కేజీల బంగారు నగలు గుర్తించారు. వీటికి రవీంద్రబాబు తగిన ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసారు. వాటిని ఆదాయ పన్ను శాఖ, జీఎస్టీకి పరిశీలన కోసం సమాచారం అందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసారు.

నగలు. నగదుకు సఒబంధించి పోలీసులు విచారణ చేస్తున్నారు. నగదు అంశాల గురించి పోలీసులు బస్సు. రైలు ప్రయాణీకులను తనిఖీ చేస్తున్నట్లు సమాచారం.

## రాష్ట్రంలో నెలాఖరు వరకు పలు రైళ్ల రద్దు

### - మరికొన్ని దారి మళ్లింపు..

**గుంతకల్లు రైల్వే, మార్చి 22 ప్రభాతవార్త** రాష్ట్రంలోని, దక్షిణ మధ్యరైల్వే గుంతకల్లు డివిజన్‌లో గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో, బుగ్గానిపల్లి సిమెంట్ నగర్-బేతం చెర్ల స్టేషన్ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న 6.61 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టినందున ఈ మార్గంలో నిత్యం తిరిగే పలు రైలు సర్వీసుల న ఇర్వహణకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఈ నెలాఖరు వరకు పలు రైలు సర్వీసులను రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైలు సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంటూరు- సికింద్రాబాద్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54, ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 27నుంచి 30 వరకు రద్దు చేయడంతోపాటు, గుంటూరు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 నుంచి 31 వరకు రద్దు చేశారు. గుంతకల్లు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 07288 ప్రత్యేక పాసింజర్‌ను ఈ నెల 27 నుంచి 30 వరకు, ద్రోణాచలం-గుత్తి-గ్రోణాచలంల మధ్య తిరిగే నెంబర్ 07289/90 ప్రత్యేక పాసింజర్ రైళ్లను ఈ నెల 27 నుంచి 30 వరకు రద్దు చేశారు. ద్రోణాచలం నుంచి కర్నూలు సిటీ వెళ్లే నెంబర్ 07291 ప్రత్యేక పాసింజర్‌ను ఈ నెల 27 నుంచి 30 వరకు, కర్నూలు నుంచి నంద్యాల వెళ్లే నెంబర్ 07499 ప్రత్యేక పాసింజర్‌ను ఈ నెల 27 నుంచి 30 వరకు, నంద్యాల నుంచి కర్నూలు సిటీ వెళ్లే నెంబర్07498 ప్రత్యేక పాసింజర్ రైలును ఈనెల 27 నుంచి 31 వరకు,కర్నూలు సిటీ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07292 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 27 నుంచి 31 వరకు రద్దు చేశారు. ఈనెల 27న, హౌరా నుంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టప్తి)కు బయల్దేరే నెంబర్ 22831 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను నంద్యాల, ఎర్రగుంట్ల, గుత్తి కోటల మీదుగా మళ్లించారు. అలాగే ఈ నెల 29న, సత్యసాయి ప్రశాతి నిలయం (పుట్టపర్తి) నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22832 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29న పూరి నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 2283 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కూడా నంద్యాల, ఎర్రగుంట్ల, గుత్తి కోటల మీదుగా మళ్లించామన్నారు.

## కోతుల దాడిలో విద్యార్ధికి తీవ్ర గాయాలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 22, ప్రభాతవార్త :** కోతులు నుండి ప్రాణాలు రక్షించుకునే క్రమంలో మొదటి అంతస్తు నుంచి కింద పడిపోయిన విద్యార్థికి తీవ్ర గాయాలైన సంఘటన గోపాలపురంలో శుక్రవారం చోటుచేసుకుంది. గాయపడిన విద్యార్థి తల్లిదండ్రులు ముస్తఫా, షహనాజ్ మాట్లాడుతూ గోపాలపురం మసీదు వీధిలో ఒక బిల్డింగ్‌లో మొదటి అంతస్తులో గత కొంతకలంగా అద్దెకు ఉంటున్నారు. తమ కుమారుడు సయ్యద్ అమన్ వేలచింతలగూడెం సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. మధ్యాహ్నం నుండి స్కూల్ జరగడంతో స్కూలుకు వెళ్లే క్రమంలో ఒక్కసారిగా సుమారు 10 కోతులకు పైగా ఆ విద్యార్థినిపై దాడికి తెగబడ్డాయి. వాటి నుంచి తప్పించుకునే క్రమంలో మొదటి అంతస్తు నుండి ఒక్కసారిగా కిందకు పడిపోయాడు. వెంటనే తల్లిదండ్రులు, బంధువుల సహాయంతో హుటాహుటీన కొయ్యలగూడెం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ స్కానింగ్లు నిర్వహించగా ఎడమ చెయ్యి పెరగడంతో చెయ్యికి సిమెంట్ కట్టు వేసినట్లు తెలిపారు. నడుము భాగంలో, దెబ్బలు తగలాయని తల్లిదండ్రులు వాపోయారు.

కోతులు బెడదతో బెంబేలెత్తిపోతున్నామని అధికారులకు ఎన్నిసార్లు మరో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించు కోవడం లేదని ఆరోపించారు. ఎప్పటికైనా వాటిని పట్టుకుని అటవీ ప్రాంతంలో వదలాలని కోరారు.

## ప్రతి ఒక్కరు జకాత్ చెల్లిస్తే ముస్లిం సమాజంలో పేదరికమే ఉండదు! :హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్



జామియా మజిద్‌లో ప్రసంగిస్తున్న రేహాన్

**శ్రీకాళహస్తి,మార్చి 22 ప్రభాతవార్త** ఇస్లాం మతంలో పేర్కొన్నట్లు మాన వుడు ఆచ రించా ల్సిన ఐదు సిద్దాం తాల్లో ఒకటైన జకాత్ చెల్లింపును నిబంధనల మేరకు చెల్లిస్తే ముస్లిం సమాజంలో పేదరికమే ఉండదని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్‌జిద్‌లో రంజన్ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక సమావేశంలో ఆయన ముస్లింలకు దిశ దెశ నిర్దేశం చేస్తూ జకాత్,ఫిత్రా చెల్లింపులకు సంబంధించి వివరించారు. నేడు సమాజంలో పేదరికం విలయ తాండవ చేస్తుందన్నారు. ఈ దుర్భర పరిస్థితి పోవాలంటే ప్రతి ఒక్కరు ఇస్లాం మత సిద్దాంతం మేరకు జకాత్‌ను చెల్లించాలని సూచించారు. ముస్లింగా జన్మించిన ప్రతి ఒక్కరు తన సంపాదనలో ఏడాదికి ఒక సారి 2శాతం జకాత్ గా నిరుపేదలకు అందించాలని దివ్యఖుర్ ఆన్‌లో పేర్కొనబడిందన్నారు. అలాగే మన వద్ద ఉన్న బంగారు మీద కూడా లెక్క కట్టాల్సి ఉంటుం దన్నారు. ముస్లింలు ఆచరించాల్సిన ఐదు ధర్మాలు కలిమా, నమాజు, ఉపవాస దీక్ష,హాజ్, జకాత్ ఎంతో ప్రాధాన్యత కల్గినదన్నారు. ˘లిమా,నమాజు ప్రతి రోజు ఆచరించాల్సింది కాగా రంజాన్ పవిత్ర మాసంలో అల్లాహ్ ఇచ్చిన వరం ఉపవాసదీక్షలతో పాటు జకాత్ చెల్లించాలన్నారు. అయితే జకాత్ నిరుపేదలైన బంధువులకు, సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అందించాలని సూచించారు. మనం ఇచ్చే ఆర్థిక సహాయంతో ఆ కుటుంబం బాగుపడాలన్నారు. మనం అల్లాహ్‌పేరుతో అందించే సహాయం మన సంపాదనలో ఎంతో ఒదుగు అవుతుందన్నారు. అలాగే జీవించి ఉన్న ప్రతి ఒక్కరు ఫిత్రా చెల్లించాలన్నారు. పూర్వం అందించిన సమాచారం మేరకు గోధుమలు రెండుంపావు కిలో లేదా మూడుకిలోల ఎండు ద్రాక్ష,లేదా ఖర్జూరపు కాయలు, బార్లీ బియ్యం ధరలను బేరిజు వేసు కొని ఫిత్రా చెల్లించాలని సూచించారు. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు రాత్రి వేళ తరావీహ్ నమాజులను ఆచరించాలని పిలుపు నిచ్చారు.

## రాజంపేట పార్లమెంట్ పై ఉత్కంఠ

### కడప ఎంపిగా వీరశివారెడ్డి, ఉమ్మడి కడప జిల్లాలో పెండింగ్‌లోనే నాలుగు అసెంబ్లీ స్థానాలు

**కడప,ప్రభాతవార్త బ్యూరో,మార్చి 22 :** తెలుగు దేశం పార్టీలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. ఆపార్టీ పోటీ చేసే 144 స్థానాల్లో ఇప్పటి వరకు 3 విడతల్లో 139 మంది అభ్యర్థులను మాత్రమే ప్రకటించింది. కేవలం 5 సీట్లు మాత్రమే ప్రకటించాల్సి ఉంది. వీటిలో 4 సీట్లు ఉమ్మడి కడప జిల్లా పరిధిలోనివే జమ్మలమడుగు, బద్వేల్, రాజంపేట, రైల్వే కోడూరు స్థానాలు ఉన్నాయి. బిజెపి, జెనసేన పొత్తుల కారణంగా ఈ సీట్లపై ప్రతిస్టంభన కొనసాగుతొంది జమ్మలమడుగు, బద్వేల్ సీట్లను బిజెపీ కి కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. అలాగే రైల్వే కోడూరు జనసేనాకు కేటాయించినట్లు సమాచారం. రాజంపేట మాత్రం టిడిపికే దక్కుతుందని తెలుగు తమ్ముళ్లు బావిస్తున్నప్పటికి కొంత సందిగ్ధత నెలకొంది జమ్మల మడుగు, బద్వేల్ బిజెపి ఖాతాలోనికి పోయినప్పటికీ బద్వేల్ లో భలమైన అభ్యర్థి లేకపోవడంతో టిడిపికే కేటాయిస్తారన్నది కూడా సస్పెన్స్ గానే ఉంది. ఎలాగైనా తమకే కేటాయించాలని స్థానిక టిడిపి నేతలు పట్టుబడుతున్నారు. దీంతో అభ్యర్థుల ప్రకటనలో గందరగోళం నెలకొంది. రాజంపేట పార్లమెంట్‌కు అభ్యర్థి ఎంపికలో హై టెన్స్‌న్ నెలకొంది. టిడిపి కా లేక బిజెపి కి పోతుందా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. చంద్రబాబు హామీతో సుగవాసి బాలసుబ్రమణ్యం రాజంపేట టిడిపి ఎంపీ అభ్యర్థిగా ప్రచారం చేస్తున్నారు. అయితే బిజెపికి ఈ సీటు వెళుతుందని జోరుగా ప్రచారం జరుగుతుండడంతో బాల సుబ్రమణ్యం ముందుకు వెళ్లాలంటే ఆలోచనలో పడ్డారు. రాజంపేట నుండి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి బిజెపి తరపున పోటీ చేయడం ఖాయమని ఆపార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ సీటు కోసం బిజెపి డిల్లీ పెద్దలు చంద్రబాబు నాయుడుపై వత్తిడి తీసుకువస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. తెలుగుదేశం పార్టీ 17 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తుండగా ఇప్పటికీ మెదటి విడతలో 13 సీట్లకు అభ్యర్థులను ప్రకటించారు. రాయలసీమలో అనంతపురం, తిరుపతి, రాజంపేట, కడప సీట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో బిజెపి కి ఎన్ని సీట్లు కేటాయిస్తారన్నది తేలాల్సి ఉంది. కడప బరిలో కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి ని దింపున్నట్లు తెలిసింది. ఇటీవలే చంద్రబాబు సమక్ష్యంలో టిడిపిలో చేరిన వీరశివారెడ్డిపై సర్వే చేస్తున్నట్లు సమాచారం శనివారం విజయవాడలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థులకు వర్క్‌షాపు నిర్వహిస్తున్నారు. పొత్తుల కారణంగా టిక్కెట్లు కోల్పోతామని బావించిన కొంత మంది ఆశావహులు ప్రచారాలకు దూరంగా ఉండడంతో ఆయా నియోజక వర్గాల్లో పార్టీ కార్యక్రమాలు స్థంబించాయి.

# తిరుమల సమాచారం

## తుంబురుతీర్థ ముక్కోటి భక్తులకు సకల సౌకర్యాలు

### -24,25తేదీల్లో నిర్ణీత సమయంలోనే అనుమతి



**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** ఫాల్గుణి మాసం ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో పౌర్ణమి సందర్భంగా ఆది,సోమవారాల్లో తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి వేడుకలు జరగనున్నాయి. ఈ తీర్థంలో వేలాదిమంది భక్తులు పవిత్రస్నానాలాచరించేందుకు వస్తుండటంతో అవసరమైన సకల సౌకర్యాలు కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఇప్పటికే తుంబురుతీర్థం వెళ్ళే అటవీప్రాంతంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు, తాగునీటి సదుపాయం. అల్పాహారం, అన్నప్రసాదాలు ,వైద్యసదుపాయాలు సిద్ధం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించారు. పూర్తిగా టిటిడి అటవీశాఖ, విజిలెన్స్, పోలీసు,పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. ఇప్పటికే తుంబురుతీర్థ ముక్కోటి ఏర్పాట్లపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒ నందకిశోర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్ ,2టౌన్ సిఐ సత్యనారాయణతో సమీక్షించారు. 24,25తేదీల్లో ఆదివారం.సోమవారం రెండు రోజులు తుంబురుతీర్థ ముక్కోటితీర్థంకు భక్తులను అనుమతించనున్నారు. తొలిరోజు ఆదివారం ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు భక్తులను అనుమతించి తీర్థంలో పుణ్యస్నానాలాచరించేలా చూస్తారు. 25వతేదీ పౌర్ణమి వేళ ఉదయం 5గంటల నుండి 11గంటల వరకు మాత్రమే అనుమతినిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నారు. తీర్థానికి విశేషంగా భక్తులు విచ్చేస్తున్నారు. తీర్థానికి అటవీప్రాంతంలో ఎక్కువ దూరం నడవాల్సి వస్తుండటంతో గుండె,శ్వాసకోశ సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతిలేదు. భక్తులు వంటసామాగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేసింది. ప్రకృతి సౌందర్యాలనడుమ నిర్వహించే తుంబురుతీర్థ ముక్కోటిని దర్శించి స్నానమాచరించడం ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు.

## తెప్పపై మురిసిన మలయప్ప



**తిరుమల, మార్చి 22ప్రభాతవార ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి తిరుమలలోని ఆలయ పుష్కరిణిలో జరుగుతున్న సాలకట్ల వార్షిక తెప్పోత్సవాల్లో మూడవరోజు శుక్రవారం రాత్రి శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి దర్శన మిచ్చారు. సాయంత్రం ఆలయం నుండి నాలుగుమాఢవీధుల్లో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు చేరుకుని ఇక్కడ తెప్పపై ఉత్సవ మూర్తులను వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఉభయదేవేరులను, స్వామి వారిని కొలువుదీర్చి భక్తుల గోవింద నామ స్మరణల మధ్య తెప్పను కదిలించారు. పుష్క రిణిలో నాలుగు చుట్లు ప్రదక్షణలు చేశారు. ఈ తెప్పోత్సవంలో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఒలు నందకిశోర్, గిరిధర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, 2 టౌన్ సిఐ సత్యనారాయణ. ఆలయ అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.

## ఎస్వీ అన్నప్రసాదంకు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 22ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అక్షయపాత్రలా నిర్వహిస్తున్న అన్నప్రసాదం కోసం ఎస్వీ అన్నదాన ట్రస్ట్‌కు దాత 10లక్షలు రూపాయలు విరాళం డిడి అందజేశారు. తిరుపతికి చెందిన దాత, ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.నారాయణరావు దంపతులు శుక్రవారం సాయంత్రం ఈ విరాళాన్ని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.

## శ్రీవారి అభిషేకసేవలో బల్వంత్ వెంగ్‌సర్కార్





**తిరుమల, మార్చి 22ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం వేకువజామున అభిషేకసేవలో భారత క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీ ఛైర్మన్,మాజీ క్రికెటర్ దిలీప్ బల్వంత్ వెంగ్‌సర్కార్, రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అనిల్‌కుమార్‌సింఘాల్ పాల్గొన్నారు. వేకువజామున వీళ్ళు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామివారి విశేషమైన అభిషేకసేవలో పాల్గొని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఏప్రిల్ 5నుండి 13వరకు కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయంలో ఏప్రిల్ 5వతేదీ నుండి 13వతేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఏప్రిల్ 4న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఉదయం 7గంటల నుండి 8.30గంటలవరకు, రాత్రి 7గంటల నుండి 8.30గంటల వరకు స్వామివారి వాహనసేవలు జరుగుతాయి. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలు ఏప్రిల్ 5వతేదీ శుక్రవారం ఉదయం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేష వాహనం, ఏప్రిల్ 6వతేదీ శనివారం ఉదయం చిన్న



శేషవాహనం,రాత్రి హంస వాహనం, 7వతేదీఉదయం సింహపువాహనం,రాత్రి ముత్యపుపందిరివాహనం, 8న ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాలవాహనం, 9వతేదీ మంగళవారం ఉదయం పల్లకీ ఉత్సవం,రాత్రి గరుడవాహనం, 10న ఉదయం హనుమంతవాహనం, రాత్రి గజవాహనం, 11వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, 12వతేదీ శుక్రవారం ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 13వతేదీ శనివారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో ముగుస్తాయి.

వార్త

అడుగు తర్వాత అడుగు వేసుకుంటూనే ఏ నిచ్చెన అయినా ఎక్కడం అవసరం.

-అర్బత్ నాట్

# సూత్రధారులే మూలం


చట్టాలకు సామాన్యులు లోకువ. సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన, కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాలనిజం అనిపిస్తుంది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పు చేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తి చూపడానికి కూడా జంకే దురదృష్టపు రోజులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలో అటుపాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగంకానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగాఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలు ఉన్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. అయినా ఒకటి, రెండు కాదు. వేలాది టన్నుల మాదకద్రవ్యాలు తరలిరావడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ మత్తుపదార్థాలు పట్టుబడుతున్నా, కేసులుపెట్టి జైళ్లకు పంపుతున్నా అవేమీ ఆగడం లేదు. సరఫరా అవుతన్న దాంట్లో పదోవంతు కూడా పట్టుబడడం లేదనేది అధికారవర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. ఇప్పుడు ఎక్కడ పట్టుకున్నా వందల కోట్లల్లో పట్టుబడుతుంది. రెండేళ్ల కిందట విజయవాడ చిరునామాతో అఫ్ఘానిస్థాన్ నుంచి వచ్చిన వేలకోట్ల రూపాయల విలువైన హెరాయిన్ గుజరాత్‌లో ముంద్రాపోర్టులో పట్టుబడడం సంచలనం అయితే ఇప్పుడు తాజాగా ఎన్నికల తరుణంలో నేరుగా బ్రెజిల్ నుంచి విశాఖపోర్టుకే లక్షలాది కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడడం గురువారం పెను సంచలనంగా మారింది. సిబిఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నది. గతంలో కేరళ సమీపంలో, అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అప్పట్లో అధికార వర్గాలు అంచనా వేశాయి. ఆ తర్వాత కూడా అరేబియా సముద్రంలో పట్టుబడుతూనే ఉన్నాయి. ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవి కావు. నావికాదళానికి చెందిన అధికారులు చేస్తున్న తనిఖీల్లో పట్టుబడుతున్నవి, అలాగే విమానాశ్రయాల్లో పట్టుబడుతున్నవి కూడా కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో కనుగొన్నవి, ఇక్కడాఅక్కడా అని కాదు నిత్యం ఈ తనిఖీల్లో పట్టు బడుతున్నాయి. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాల రవాణా, పంపిణీ చేస్తున్న బాగోతం దేశంలో పలురాష్ట్రాల్లో వెలుగుచూస్తూనే ఉన్నది. పంజాబ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, గోవా, తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నదని అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. ముంబయి మహానగరం కొకైన్‌కు కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ అంగీకరించక తప్పడంలేదు. ఇక అధికారుల కళ్లుగప్పి ఎన్నివందల టన్నుల మాదకద్రవ్యాలు తరలిస్తున్నారయో అంచనాలకే అందవు. ఇక గంజాయి సాగు దేశంలో అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీగానే సాగు అవుతున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులుచేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా రెండు, మూడునెలల్లో యథావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతాల్లో ఉన్న అమాయక రైతు కూలీలు కేసుల్లో ఇరుక్కుంటున్నారు. ఏళ్లతరబడి కోర్టులచుట్టూ తిరుగుతున్నారు. సూత్రధారులు మాత్రం తమచేతికి మట్టి అంటకుండా మళ్లీ అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. అందుకే గంజాయి ఆంధ్రప్రదేశ్ నుంచి దేశమంతా సరఫరా అవుతున్నదని వస్తున్నవార్తలను ఖండించలేనిపరిస్థితి. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది కోట్లవిలువైన వ్యాపారం జరుగుతున్నది. తరచుగా నైజీరియన్లు పట్టుబడుతున్నారు. వారిని పట్టుకొని కేసులుపెట్టి, జైలుకుపంపించి శిక్షలువేయించినా తిరిగి వచ్చి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులన్నా, చట్టాలన్నా, జైళ్లన్నా ఈ వ్యాపారులకు భయభక్తులు లేవనే విషయం మళ్లీమళ్లీ పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. మొత్తంమీద ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈ మత్తులోకి దించుతున్నారంటే పరిస్థితి ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. ఈమత్తుకు అలవాటుపడిన పిల్లలను మాన్పించేందుకు తల్లిదండ్రులుపడుతున్న వ్యయప్రయాసలు అన్నీ ఇన్నీ కావు. బయటకు చెప్పుకోలేరు. అలాని మాన్పించే ప్రయత్నం కోసం డాక్టర్ల వద్దకు వెళ్లకుండా ఉండలేరు. ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో మాటల్లో చెప్పలేం. కొన్ని నగరాల్లో సిగరెట్లల్లో మాదకద్రవ్యాలు నింపి అమ్ముకుంటున్నారు. మాదకద్ర వ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అవసరమైతే చట్టానికి మరింతపదును పెట్టాలి. వినియోగం, ఉత్పత్తి, నిల్వవ్యాపారానికి పాల్పడడం అత్యంత తీవ్రమైన నేరాలుగా కొన్నిదేశాలు పరిగణిస్తున్నాయి. వియత్నాం, కాంబోడియా, థాయిలాండ్ లాంటి దేశాలు ఈ నేరానికి ఏకంగా మరణశిక్షను విధిస్తున్నాయి. పాల కులు అలాంటి కఠిన శిక్షలవైపు దృష్టి సారించాలి. పాత్రధారులతోపాటు సూత్రధారులను కూడా పట్టుకోవాలి. అందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈజాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి, నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

సరిదిద్దకుండా వదిలేసిన తప్పులను మించిన ఆపదలు మరేమీ ఉండవు



వివేకానంద

ఇతరులు అనుసరించడానికి తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో వారు అభివృద్ధి చెందలేరు.



గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు

## పబ్లిక్ రిలేషన్స్ ముఖ్యం

సామాన్య ప్రజలతో ఎలాంటి సంబంధం లేకుండా ఖరీదైన బెంజికార్లలో తిరగడం పెద్ద పెద్ద భవనాల్లో, ఎసి రూముల్లో కూర్చుని విలాసవంతమైన జీవితాలు గడపడం సినిమా స్టార్‌లకి, బడా వ్యాపారస్తులకు, కార్పొరేట్ శక్తులకు చెల్లుతుంది. కానీ రాజకీయ నాయకులకు ఇలాంటి కుదరవు. వారు పేదలు, సామాన్య జనాల గురించి ఆలోచిస్తూ వారిమధ్యకొచ్చి తిరుగుతుండాలి. కష్టసుఖాలు తెలుసుకుంటుండాలి. ఇలా ఉండే నాయకులువెంటనే కాకపోయినా కొంతకాలానికైనా ఫైన్‌అవుతారు. రాజకీయాలలో రాణించి ఉన్నత పదవులను పొందుతారు. గతంలో పనిచేసిన కొందరు ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండేవారు, సెక్యూరిటీ ప్రాబ్లమ్ ఉన్నా లెక్క చేసేవారు కాదు. ప్రజల గుంపులోకి వెళ్లిపోతుండేవారు వారి సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ చూపుతుండేవారు. నాటి పాలకులకి మాటల కన్నా చేతలు ఎక్కువగా ఉండేవి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## వాహనాలపై పర్యవేక్షణ అవసరం

విద్యార్థులను బడికిచేర్చే ఆటోలభద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటో డ్రైవర్ల అత్యాశ తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రైవేట్ బస్సులకు ఫీజులు చెల్లించే స్థోమత లేని కారణంగా తప్పని పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ఆటోలో పంపించాల్సి వస్తోంది. రాష్ట్రంలో ప్రధాన పట్టణాల్లో ఉదయం 9గంటల లోపు సాయంత్రం 4గంటల తర్వాత నగర వీధుల్లో కిక్కిరిసి బడిఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒకొక్క ఆటోలో కనీసం 10 నుంచి 14 మంది విద్యార్థులను కుక్కేస్తున్నారు. స్కూల్స్ చేర్చే ప్రైవేట్ వాహనాలపై పర్యవేక్షణ లేకపోవడం కలవరానికి గురి చేస్తోంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## గోహింస మహాపాపం

గోమాత దైవస్వరూపం. పెద్దలు గోసంరక్షణ చేస్తూ ఉదయాన్నే గోవునుచూసి తృప్తిపడుతుంటారు. భూమాతలాగా ఆవుకూడా ఎంతో శాంతమైనది. మనం దాన్ని కొట్టి సాధించినా పాలు ఇవ్వడంమానదు. పశువులన్నింటిలో ఆవులు అమాయక ప్రాణులు. కల్మషం మచ్చుకైనా లేని జీవులు. పాలు మాత్రమే కాదు గోమ యం కూడా మనకెంతో ఉపయోగమైనది.

-ఎం.సుధాకర్‌గౌడ్, కరీంనగర్

## కాంగ్రెస్‌కు కష్టమే

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనితనంలో వేగాన్ని కనబరుస్తున్నారు. ప్రతిపక్ష బిఆర్‌ఎస్, బిజెపిలు ఎన్ని విమర్శలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరిస్తూ ఆరు గ్యారెంటీల అమలుకోసం ప్రయత్నిస్తూ ముందుకు పోతున్నారు. తమది చేతల ప్రభుత్వమని నిరూపిస్తున్నారు. ఇంతకు ముందు పనిచేసి, ముఖ్యమంత్రులకు భిన్నమైన పాలన అందిస్తున్నారు. రేవంత్ రెడ్డి పాలన ఇలానే కొనసాగి పేద ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉండాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడాలి. బిజెపి గెలిస్తే రేవంత్‌రెడ్డి హయంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టాలు తప్పవు. ప్రభుత్వ మనుగడ కూడా ప్రశ్నార్థకమవుతుంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఓటు రూటు మారుతున్నది!

ఒకనాడు ఎన్నికల్లో నిలిచేనాయకులు ప్రజలు తమను గెలిపిస్తే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామనే వారు. నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటామని చెప్పి ఓట్లు అడిగేవారు. సేవాభావంతో మెలుగుతామని హామీ ఇచ్చేవారు. కానీ నేడు ఎన్నికల ప్రచారంలో ఆతరహా ప్రస్తావన తగ్గిపోతున్నది. ఎంత సేపటికీ కరెంట్‌ఫ్రీ, బస్సు ఫ్రీ, వంటగ్యాస్ ఫ్రీఅంటూ ఉచితాల లిస్టు ఏకరువు పెడుతున్నారు. ఇంకా పెన్షన్ పెంచుతాం, యువతకు నిరుద్యోగ భృతి పెంచుతాం అంటూ ప్రలోభాల ఎరకు గురి చేస్తున్నారు. ఇంకా మద్యపాన ప్రియులకు మందుఇస్తాం, ఓటేస్తే మాకు నోటిస్తాం అని తెగబడి చెప్తున్నారు. ఈ విధంగా తయారైంది మన నాయకుల పోకడ. ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి విలువైన ఓటు ఉచితాల రూటు పట్టిపోవడం ప్రలోభాల ఎరలో చిక్కుకుపోవడం విచారకరం.

-తాతినేని, తులసీమోహన్, గుంటూరుజిల్లా

## వేసవి జాగ్రత్తలు

మార్చి నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. ఎండకు గొడుగులు పట్టుకునే అవకాశం ఏర్పడుతుంది. దాహం కోసం వాటర్ బాటిల్‌లు అందుబాటులో ఉండాలి. తెల్లటిటవల్ తలకు చుట్టుకోవాలి. ఏప్రిల్ నెలలో వడగాలులు ఉధృతం అయ్యే అవకాశం ఉంది. అవసరమైతేనే కల్తీలేని చల్లటిపానీయాలను తీసుకోవాలి. విద్యార్థులకు వేసవి సెలవుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులు స్నేహితులతో కలిసిఈతలు కొట్టడం, ఎండ సమయంలో వాహనాలు నడవడం వంటివి చేయరాదు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఐక్యతతోనే లక్ష్యం సాధ్యం!

**కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కనిపిస్తున్న ఐక్యత మునుపెన్నడూ చూడని ఒక సానుకూల రాజకీయ పరిణామం కాబట్టే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బలంగా కనిపిస్తుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నాన్చుడి ధోరణి కాకుండా వేగంగా నిర్ణయాలు తీసుకోవటం కూడా ప్రజలు హర్షిస్తున్నారు. ఇంటర్మీయట్ పరీక్షల సందర్భంగా ఒక్క నిమిషం నిబంధన విద్యార్థులకు నష్టం చేస్తుంది. ఆందోళన కలిగిస్తుందనే విషయం ప్రభుత్వం దృష్టికిరాగానే ప్రభుత్వం తక్షణం స్పందించి చర్యలు చేపట్టడం ఇందుకు ఉదాహరణ. ఈ వందరోజులలో మాది ప్రజాపాలన మేము ప్రజా సేవకులమని నిరూపించుకోవడానికి కాంగ్రెస్‌ప్రభుత్వం తాపత్రయపడినట్లుగానే కనిపిస్తుంది. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు జనరంజకంగా పాలిస్తే ప్రజల నుండి మద్దతు లభిస్తుంది అనటంలో సందేహంలేదు. ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు నిర్ణయాలు ఉండాలని ఆశిద్దాం.**

డాక్టర్ తిరునహరి శేషు

వంద రోజుల పరిపాలనలో ఒక ప్రభుత్వ పనితీరుని అంచనా వేయటం అంత సహేతుకం కాదు కానీ ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమాలను, ప్రభుత్వ ఉద్దేశాలను తెలుసుకోవడానికి 100 రోజుల సమయం సరిపోతుందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మూడో పర్యాయం జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మొదటిసారి విజయం సాధించి డిసెంబర్ 3న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి వంద రోజులు అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై అటు ప్రజలు ఇటు రాజకీయ వర్గాలలో విస్తృతమైన చర్చ జరుగుతుంది. మార్పుకావాలి కాంగ్రెస్ రావాలనే నినాదంతో శాసనసభ ఎన్నికలను ఎదుర్కొన్న కాంగ్రెస్‌పార్టీ దరిదాపు దశాబ్దకాలం పాటు పాలించిన బిఆర్‌ఎస్ పార్టీని కాదని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన నేపథ్యంలో ఈ వందరోజులలో కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వానికి భిన్నంగా ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయబోతుందనే నమ్మకం కలిగిందనే చెప్పాలి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఒక దశాబ్దం పాటు కొనసాగిన బిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలన ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టక పోవడం వలన ఆపార్టీ ఓటమి పాలైంది అనే విషయాన్ని చెప్పాలి. పాలన ప్రజల కేంద్రంగా కాకుండా ప్రజల అభీష్టం మేరకు కాకుండా ప్రాజెక్టులు పథకాలు, ప్రభుత్వ విధాన నిర్ణయాలు అన్ని ప్రభుత్వ అధినేత అభీష్టం మేరకే తీసుకున్నారనే అభిప్రాయం కలగక మానదు. నాటి ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను నెరవేర్చటంలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని ప్రజలు భావించారు. కాబట్టే బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అధికారం నుండి దించివేశారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యమ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాలు లాంటి ప్రధాన అంశాల విషయంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరి ఆ పార్టీ అధికారం కోల్పోవడానికి కారణమైందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ వందరోజులలో శాసన సభ ఎన్నికల సందర్భంగా ప్రజలకి హామీగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలులోకి తెచ్చినమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడంతోపాటు 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్తు వినియోగించే గృహాలకి ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల లాంటి హామీలను అమలులోకి తీసుకురావటం ఆరు గ్యారంటీల అమలు కోసం బడ్జెట్‌లో 53000 కోట్ల రూపాయలను కేటాయించటంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో ముఖ్యంగా మహిళా వర్గాలలో నమ్మకం కలిగిందనే చెప్పాలి. విద్యుత్ బిల్లులు గ్యాస్ సిలిండర్ ధరలు భరించలేని, పేద మధ్యతరగతి వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారంటీల అమలు ఊరట నిలిచిందనే చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత



ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీల ద్వారా లబ్ధి పొందటానికి అభయహస్తం కింద దరిదాపు ఒక కోటి 25 లక్షల మంది ప్రజలు దరఖాస్తు చేసుకున్నారంటేనే ఆరు గ్యారెంటీలపై ప్రజలు పెట్టుకున్న ఆశలను అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ వంద రోజులలో గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేయకుండా వదిలి వేసిన పోలీస్ కానిస్టేబుల్స్, నర్సింగ్ ఆఫీసర్స్ సింగరేణి గురుకులాలకు సంబంధించిన ఉద్యోగాల భర్తీకి ఉన్న అన్ని అడ్డంకులను తొలగించిన 31 వేలమంది నిరుద్యోగులకు, ఉద్యోగనియామక పత్రాలు అందజేయటమే కాదు. రాష్ట్రంలో ప్రధాన రిక్రూట్మెంట్ ఏజెన్సీ అయిన ఈఎస్సీ ఎస్సీని ప్రక్షాళన చేసే యువత నిరుద్యోగులు, విద్యార్థులలో ఒక విధంగా నమ్మకం కలిగించారనే చెప్పాలి. గ్రూప్‌వన్ కొత్త నోటిఫికేషన్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి కొత్త నోటిఫికేషన్ ఇవ్వటం కూడా నిరుద్యోగులలో ప్రభుత్వం పట్లనమ్మకం పెంచిందనే చెప్పాలి. గత ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతి ముఖ్యంగా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి నిర్మాణంలో నాణ్యతా లోపాలను రాష్ట్ర ప్రభుత్వంపై మోపిన అప్పుల భారాన్ని శ్వేతపత్ర రూపంలో ప్రజల ముందు పెట్టడమే కాదు. రాష్ట్ర అభివృద్ధికి దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొని 43 వేలకోట్ల రూపాయల పెట్టుబడులకి సంబంధించిన ఒప్పందాలను వివిధ కంపెనీలతో చేసుకోవటంతోపాటు గత ప్రభుత్వానికి భిన్నంగా కేంద్రంతో ఫెడరల్ స్ఫూర్తితో స్నేహ సంబంధాలను మెరుగుపరుచుకొని నిధులను అనుమతులను సాధించడానికి ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నాలే కృషి రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలను విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటం కూడా ప్రజలలో ప్రభుత్వ ప్రతిష్టను పెంచింది. ప్రభుత్వం ఏర్పాటైన ఈ మూడునెలల్లోనే రెండు ఎలివేటెడ్ కారిడార్లకు కేంద్ర నుండి అనుమతులు సాధించటం ప్రధాన మంత్రి రాష్ట్రపర్యటన వచ్చిన సందర్భంగా 11 అంశాలతో కూడిన వినతి పత్రం అందించటం, హైదరాబాద్ లాంటి కీలకమైన నగర అభివృద్ధికి మూడుఅంచెల విధానం చేపట్టటం రాష్ట్ర అభివృద్ధిపట్ల కొత్త ప్రభుత్వం చిత్తశుద్ధికి అద్దం పడుతుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గతకాంగ్రెస్ ప్రభుత్వాలకు భిన్నంగా కనిపిస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగ ఆ కాంగ్రెస్ సాంస్కృతికి భిన్నంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సమిష్టిగా కలిసి పనిచేస్తున్నారనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కనిపిస్తున్న ఐక్యత మునుపెన్నడూ చూడని ఒక సానుకూల రాజకీయ పరిణామం కాబట్టే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బలంగా కనిపిస్తుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నాన్చుడిధోరణి కాకుండా వేగంగా నిర్ణయాలు తీసుకోవటం కూడా ప్రజలు హర్షిస్తున్నారు. ఇంటర్మీయట్ పరీక్షల సందర్భంగా ఒక్క నిమిషం నిబంధన విద్యార్థులకు నష్టం చేస్తుంది. ఆందోళన కలిగిస్తుందనే విషయం ప్రభుత్వం దృష్టికిరాగానే ప్రభుత్వం తక్షణం స్పందించి చర్యలుచేపట్టడం ఇందుకు ఉదాహరణ. ఈ వందరోజులలో మాది ప్రజాపాలన మేము ప్రజా సేవకులమని నిరూపించుకోవడానికి కాంగ్రెస్‌ప్రభుత్వం తాపత్రయ పడినట్లుగానే కనిపిస్తుంది. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలమేరకు జనరంజకంగా పాలిస్తే ప్రజలనుండిమద్దతు లభిస్తుంది అనటంలో సందేహంలేదు. ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు నిర్ణయాలు ఉండాలని ఆశిద్దాం. •

# మానవ మనుగడనే ప్రశ్నార్థకం చేస్తోన్న వాతావరణం

ఎక్కులూరి నాగార్జున్‌రెడ్డి

ప్రకృతి తన సహజమైన నీరు, ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్, చక్రీయ విధానాలతో పర్యావరణంలో సామరస్యత నేర్పుతూ మొదట్లో మానవుడు తనచర్యల ద్వారా పర్యావరణానికి ఏ ఇబ్బంది కలుగని విధంగా జీవించాడు. కాని కాలక్రమేణా మన జీవన శైలిని మార్చుకునే క్రమంలో ప్రకృతి నిర్వహిస్తున్న సమతాస్థితికి ఆటంకాలు కలిగిస్తున్నాడు. తన ఆశలు అవసరాలు తీర్చుకుని వాటికోసం ప్రకృతిలోని సహజ వనరులను విపరీతంగా వాడుకోవడం మొదలుపెట్టి తన మనుగడకే ప్రమాదం కొనితెచ్చుకుంటున్నారు. జనాభా పెరుగుదల, పారిశ్రామిక అభివృద్ధి కారణంగా ప్రకృతి వనరులు తరిగిపోతున్నాయి. మానవుడు ప్రకృతిలో లభ్యమయ్యే ఎన్నో పదార్థాలను కృత్రిమంగా తయారు చేస్తున్నాడు. దీనిలో భాగంగా ఎన్నో పరిశ్రమలు స్థాపిస్తూ ముందుకు దూసుకెళుతున్నాడు. ఇలా ఎన్నో సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ అభివృద్ధి కార్యకలాపాలతో ఎన్నోవ్యర్థ పదార్థాలు, పర్యావరణంలోకి వచ్చి దాన్ని భయంకరంగా కలుషితం చేస్తున్నాయి. దీంతో కాలుష్య భూగోళ ప్రక్రియగా మారింది. కాలుష్యానికి కారణాలు జనాభా పెరుగుదల, పట్టణాభివృద్ధి, అడవుల నరికివేత, ఇంధన దహనం మొదలైనవి కాలుష్యానికి కారణాలు. దుమ్ము, వాయువు, తేమ, వాసన, పొగ, పొగమంచు, ఆవిరులు వంటి మలినాలు మనుషులకు, మొక్కలకు నష్టం కలిగించే మోతాదులో వాతావరణంలో ఉంటే దాన్ని వాయు కాలుష్యం అంటారు. ఇది గాలిలోని సమతుల్యాన్ని దెబ్బతీసే జీవరాశులపై దుష్ప్రభావాలను చూపుతుంది. గాలిలో ఉండే కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, సల్ఫరాక్సైడ్, ఓజోన్, క్లోరోఫ్లోర్ కార్బన్, హైడ్రోకార్బన్, మోగ్ లోహాలు, ధూళీ వంటి కాలుష్య కారకాల వల్ల వాతావరణం కాలుష్యం అవుతుంది. కాలుష్య ప్రభావం వాతావరణం కాలుష్యం తీవ్ర ప్రభావాలను చూపుతూ మానవుని మనుగడనే ప్రశ్నిస్తున్న రోజులివి. కార్బన్ డై ఆక్సైడ్‌వల్ల దృష్టి కోల్పోవడం, తలనొప్పి, అలసట, స్పృహ కోల్పోవడం చివరకు మరణం సంభవించవచ్చు. నైట్రోజన్ ఆక్సైడ్ వల్లపళ్లు ఎర్రగా మారుట. శ్వాసకోశ సంబంధ వ్యాధులు కలుగుట, కిరణజన్య సంయోగక్రియ వేగం తగ్గి ఆకులు నాశనం అగుట, మానవ జీవ కణాలకు, లోహాలకు హాని కలిగించుట, సల్ఫరాక్సైడ్ వల్ల నైట్రోజన్ ఆక్సైజలతో కలిసి వర్షపు నీటితో వర్షాల రూపంలో భూమిని చేరుతుంది. దీంతో పురాతన కట్టడాలు తమ ఉనికిని కోల్పోతున్నాయి. క్లోరోఫ్లోర్ కార్బన్‌వల్ల పరిశ్రమలకు వరాలు కాని పర్యావరణానికి శాపాలు అని చెప్పవచ్చు. చవకగా ఉండటం సులువుగా ఉపయోగించడం వల్ల శీతలీకరణ సామాగ్రిలో రాలుతున్నాయి. కాని ఇది చెడిపోతే వాతావరణంపై తీవ్రప్రభావాన్ని చూపి ఓజోన్‌పొరను విచ్ఛిత్తి చెందిస్తాయి. దీంతో సూర్యుని నుంచి వెలువడే అతినీల లోహితకిరణాలు నేరుగా భూమిపై ప్రసారం చెందడంతో చర్మ కేన్సర్, దృష్టిలోపం మరణం సంభవించును. శిలాజ ఇంధనాల దహనాన్ని ఆపాలి. అటు ప్రభుత్వం, ఇటు అధికారులు తమ బాధ్యతలను సరిగానిర్వహించాలి. సామాన్యునికి వాతావరణంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి. •

# వైద్యనారాయణుడు సుధాకర్

దామెర్ల సాయిబాబ

మరణించిన వారందరూ కీర్తిశేషులు కాలేరు. కీర్తించబడే సేవలు శ్రమ, నిస్వార్థంగా సమాజానికిఅందించిన వారు మాత్రమే కీర్తిశేషులవుతారు. డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకరరావు మరణం బంధుమిత్రులనేకాదు అనుచరులను, అభిమానులను ముఖ్యంగా ఆయనతో వైద్యసేవలు పొందిన ఎందరి మనసులనో కలచివేసే విషాదం. ప్రభుత్వ వైద్యుడుగా జీవితప్రస్థానం ప్రారంభించి ప్రజావైద్యుడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. నాలుగున్నర దశాబ్దాలకు పైగా ఆయన అందించిన వైద్యసేవలు గురించి గొప్పగా చెప్పుకుంటారు. రోగి జేబును చూసి వైద్యంచేసే ఈ దురదృష్టపురోజుల్లో ఆయన ఎప్పుడూ డబ్బుకోసం వైద్యం చేయలేదు. అదొక విధిగా, ధర్మంగా భావించేవారు. గాంధీ ఆసుపత్రిలో ఎండోక్రైనాలజీ డిపార్టుమెంట్ అధిపతిగా ఎదిగేవరకు నిరుపేదలకు ఆయన అందించిన సేవలు నిరుపమానమైనవి. నిరుపేదలు అనారోగ్యసమస్యలతో తనవద్దకు వస్తే తన విభాగానికి సంబంధించిన సమస్య కాకపోయినా సంబంధిత డాక్టర్ల వద్దకు స్వయంగా ఆయనే వెళ్లి చికిత్స ఏర్పాట్లు చేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. కొన్నిసార్లు మందుల కొనుగోళ్లకు చివరకు బస్సు ఛార్జీలకు కూడా డబ్బులేకపోయినా ఆయనే ఇచ్చి పంపేవారు. ఇటు పేదలకే కాదు అటు సంపన్నులకు, రాజకీయ నాయకులకు ఉన్నతాధికారులకు వైద్యం అందించేవారు. ఆయన ఆకస్మిక మరణం అలాంటి వారి మనసులను అతలాకుతలం చేస్తున్నది. మందుల విషయం లోకూడా రాజీపడేవారు కాదు. కొన్ని హైడోసులను వ్యతి రేకించేవారు. ఒకసారి ఇలాంటి అనుభవం సాక్షాత్తూ తెలుగుదేశాధీశుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు ఎదురైంది. ఎన్టీఆర్‌కు చక్కెర వ్యాధికి సంబంధించినంతవరకూ డాక్టర్ సుధాకర్‌రావు సలహాలు తీసుకొనేవారు. డాక్టర్ సుధాకర్‌రావును ఎన్టీఆర్ ఒకసారి పిలిచారు. తాను బలహీనంగా ఉన్నానని, బలం పెంచుకోవడానికి పలానా ఇంజెక్షన్ వాడవచ్చా అని అడుగుతూ ఒక చీటి చూపించారు. దానిని ఒక మిత్రుడు రాశాడని చెప్పారు. డాక్టర్ దిగ్భ్రాంతికి గురయ్యారు. అవి చాలా ప్రమాదకర ఔషధాలని, ఎమ్‌జిఆర్ ప్రాణాలు పోగొట్టుకున్నది ఇటువంటి మందులతో నేనని డాక్టరు సుధాకర్ ఎన్టీఆర్‌కు చెప్పారు. ఆ ఇంజెక్షన్ ఇవ్వడం వృత్తిపరమైన విలువలకు విరుద్ధమని, తాను ఆ పని చేయలేనని, స్పష్టంగా చెప్పడంతో ఎన్టీఆర్‌కు నచ్చలేదు. దాంతో ఎంతోకాలంగా కొనసాగుతున్న సంబంధాలు తెగిపోయాయి. ఎందరో విఐపిలకు ఆయన వైద్యం అందించేవారు. ఒక దశలో ఆయన ఉమ్మడిరాష్ట్రంలో ఉన్న అరడజన్ మంది సుప్రసిద్ధ డయాబెటిక్ స్పెషలిస్టుల్లో ఆయన ఒకరుగా గుర్తింపు తెచ్చుకున్నారు. దేశవ్యాప్తంగానే కాదు అంతర్జాతీయ సదుస్సులో పాల్గొని ప్రసంగాలిచ్చారు. వైద్యవృత్తి అంటే ఎనలేని అభిమానం. అందుకే కుమారుడు, కుమార్తెను, డాక్టర్లుగా చేయడమేగాక అల్లుడు, కోడలు కూడా డాక్టర్లనే తెచ్చుకొన్నారు. వైద్యవృత్తిపై అచెంచెల మక్కువ, సేవాతత్పరత లాంటి బలాలెన్నో ఉన్నా మానవ సహజమైన బలహీనతలు కూడా కొన్నిఉన్నాయి. రాజకీయ వ్యాపకంపై మక్కువ ఎక్కువ. ఆయన కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. తండ్రి శ్రీ యతిరాజారావు ఏడుసార్లు ఎమ్మెల్యే గా ఎన్నికై పంచాయితీ రాజ్‌పరిషత్ ఛైర్మన్‌గా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా, ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రిగా పని చేసా రు. తల్లి శ్రీమతి

## ఒక్క మాట



డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు

విమలాదేవి ఒకసారి ఎమ్మెల్యేగా వరం గల్ జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. సుధాకరరావు కూడా ఒకసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. క్రమేపీ రాజకీయమే ప్రధాన వ్యాపకంగా మారడంతో తనకు అత్యంత ప్రీతిపాత్రమైన వైద్యవృత్తికి కొంతదూరం అయ్యారు. అయితే రాజకీయాలకు అవసరమైన అత్యంత కీలకమైన, గజకర్ణ, గోకర్ణ టక్కుటమార విద్యలలో ఆరితేరకపోవడంతో అంతగా రాణించలేకపోయారు. రెండుసార్లు పరాజయంపాలయ్యారు. అందుకే ఆయన అభిమానులు, అనుచరులు డాక్టర్‌సాబ్ అమాయకుడు ఇప్పటి రాజకీయాలకు సరిపోడు అంటుంటారు. అటు రాజకీయాలు ఇటు వైద్యసేవలు అనుచరుల సమస్యలు, సమన్వయపరుచు కుంటూ వేళాపాళా లేకుండా నిర్విరామంగా తిరగడంతో ఆరోగ్యంపై ప్రభావం చూపింది. అప్పుడప్పుడూ ఆసుపత్రిలోచేరి చికిత్స చేయించుకుని బయటకు రావడం సాధారణం అయిపోయింది. మొన్న చివరిసారిగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చేరారు. అక్కడ పని చేస్తున్న డాక్టర్లు, సిస్టర్లు, సిబ్బంది ఆయనకు సుపరిచితులే. కొందరు డాక్టర్లు ఆయన్ను గురువుగా భావిస్తారు. చికిత్స విషయంలో ఎలాంటి లోపం లేకుండా సేవలందించారు. ఈ ప్రతినిధికి కూడా అప్పుడప్పుడూ వెళ్లిచూసి కొంతసేపు మాట్లాడే అవకాశం దక్కింది. ఈనెల 13వ తేదీ ఉదయం 8.30 గంటలకు ఆసుపత్రికి ఈ ప్రతినిధి వెళ్లాడు. కొద్దిసేపు లోకాభిరామాయణం మాట్లాడుకున్న తర్వాత తనకు దోసె కావాలని అక్కడ ఉన్న తన శ్రీమతి విజయలక్ష్మిని అడిగారు. దోసె తిన్న తర్వాత మంచినీళ్లు, టీ తాగారు. కుమార్తె డాక్టర్ కార్తీక వచ్చారు. పదిన్నర గంటలప్రాంతంలో శ్వాస తీసుకోవడం కొంత ఇబ్బందిగా మారింది. సిస్టర్లు చేసిన ప్రయత్నాలు ఆయనకు సంతృప్తి నివ్వలేదు. డాక్టర్లకు సమాచారం అందడంతో నిమిషాల్లోనే డాక్టర్ శశికాంత్ చేరుకున్నారు. ఆయన్ను చూడగానే ఇబ్బందిగా ఉంది. తనను వెంటనే ఇన్సెంటివ్‌కేర్ యూనిట్‌కు మార్చాలని కోరారు. డాక్టర్ శశికాంత్‌కూడా మరో ఆలోచన లేకుండా ఆఘమేఘాలపై 11 గంటల ప్రాంతంలో ఐసియులోకి మార్చారు. అప్పటినుండి రాత్రి వరకూ మృత్యువుతో పోరాడిపోరాడి ఎనిమిది గంటల ప్రాంతంలో ఈ లోకం వీడిపోయారు. డాక్టర్‌సాబ్ మరణించారన్న వార్త తెలియగానే బంధుమిత్రులు పలువురు రాజకీయ నాయకులు విషణ్ణ వదనాలతో ఆసుపత్రికి చేరుకున్నారు. అంత్యక్రియలు ఆయన కోరికమేరకే మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం ఆయన స్వగ్రామం వద్దేకొత్తపల్లిలో చేయాలని, ఆరాత్రి యశోద ఆసుపత్రి మార్చురీలో ఉంచారు. మరుసటి రోజు ఉదయం ఆయనతో పనిచేసిన డాక్టర్లు, సిబ్బంది తదితరులు చివరిసారి కొద్ది సేపుచూసే అవకాశం కల్పించేందుకు ఆ నిర్ణయం తీసుకొన్నారు. ఉదయం ఆరుగంటల నుండే బంధుమిత్రులు డాక్టర్లు రాజకీయ నాయకులు రావడం ఆరంభం అయింది. కానీ డాక్టర్ సుధాకర్ భౌతిక కాయాన్ని సెల్లార్‌లోని పార్కింగ్‌లో ఉన్న చిన్న మార్చురీలో పెట్టడంతో దానిలోకి వెళ్లడం పూల మాలలు, పూలు సమర్పించి నివాళ్లు అర్పించడం ఇబ్బందిగా మారింది. అంత పెద్ద డాక్టరు, మరెంతో రాజకీయ నేపథ్యం ఉన్నా ఏమిటీపరిస్థితి అక్కడికి వచ్చిన ప్రముఖులు కూడా బాధపడ్డారు. ఈలోగా మాజీ మంత్రులు వస్తున్నారని సమాచారం అందడంతో హడావిడిగా ఆ శవాల గది నుంచి బయటకు తెచ్చిపెట్టారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, దయాకరరావు, పొన్నాల లక్ష్మయ్య మరికొందరు ఉన్నతాధికారులు వచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడనుండి 8.30 గంటలకు బయలుదేరి 11.30 గంటల ప్రాంతంలో వద్దేకొత్త పల్లికి చేరుకునేసరికి జనం అక్కడ కిటకిటలాడిపోతున్నారు. పల్లె జనంఅయితే దుఃఖం ఆపుకోలేక వలవలా ఏడ్చారు. ఆప్తుణ్ణి, ఆత్మీయుణ్ణి కోల్పోయిన వారిలా కలత చెందారు. అశ్రునయనాలతో, విషణ్ణవదనాలతో ఆయన అంతిమయాత్ర నాలుగు గంటలప్రాంతంలో ప్రారంభమై ఆరున్నర గంటలకు ఆయన కుమారుడు డాక్టర్ వెంకట్ అనంతరావు చితికి నిప్పంటించడంతో అంత్యక్రియలు పూర్తయ్యాయి. అందుకే అంటారు మనం పుడితే తల్లిదండ్రులు సంతోషించాలి. బతికితే సమా జమే సంబరపడాలి. మరణిస్తే స్మశానం కూడా కన్నీరు పెట్టాలి. అదే జీవితం అంటారు. అలాంటి సార్థక మైన జీవితమాయనిది. ఒకసారి పదవివస్తే కోట్లాది రూపాయలు కూడపెట్టుకొనే ఈ దురదృష్టపు రోజుల్లో దశాబ్దాల తరబడి అటు సుప్రసిద్ధ వైద్యుడిగా, ఇటు రాజకీయాల్లో సేవలు అందించి తనకంటూ ఏమి సమకూర్చుకోకుండా, సంపాదించింది, వారసత్వంగా వచ్చిన సంపద ప్రజాసేవకు వెచ్చించిన నిస్వార్థపరుడు. అందుకే డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు కీర్తిశేషులు. •



## కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి..

### శిథిలాల కింద పడి ఒకరు మృతి, 30మందికి పైగా గాయాలు

**పాట్నా, మార్చి 22:** బీహార్‌లోని సుపాల్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న నాలుగులైన్ల వంతెన శుక్రవారం ఒక్కసారిగా పేకమేడలా కుప్పకూలింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. సుపాల్ జిల్లాలోని మరీచా సమీపంలో భైజాచ బకౌర్ మధ్య కోసీ నదిపై భారీ వంతెనను నిర్మిస్తున్న విషయం విదితమే. నిర్మాణంలో ఉన్న ఈ వంతెన శుక్రవారం ఉదయం 7 గంటలకు బ్రిడ్జిలోని కొంత భాగం కూలిపోయింది. అప్పటికే నిర్మాణపనులు జరుగుతుండడంతో శిథిలాల కింద పడి 30 మందికిపైగా కార్మికులు చిక్కుకుపోయారు. కార్మికుల ఆహాకారాలతో ఆ ప్రాంతం అంతా భయంకరంగా మారింది. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు, పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు గాయాలపాలైన తొమ్మిది మందిని రక్షించి ఆసుపత్రికి తరలించినట్లు సుపాల్ డిఎం కౌశల్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాగా కోసీ నదిపై రూ.1700 కోట్లకుపైగా వ్యయంతో వంతెనను నిర్మిస్తున్నారు. భగల్‌పూర్, ఖగారియా జిల్లాలను కలిపేలా ఈ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. 2014లో దీని నిర్మాణానికి బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ శంకుస్థాపన చేశారు. 2019 నాటికి నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉంది. కానీ ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదం బీహార్‌లోని భాగల్‌పూర్‌లో నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోవడాన్ని పోలి ఉందని పలువురు నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో తాజా ఘటన రాష్ట్ర అధికార ప్రభుత్వం, ప్రతిపక్ష బిజెపి మధ్య మాటల వాగ్వాదానికి దారితీసింది.

# 2జి స్కామ్ కలకలం..సిఎం సోదరికి షాక్

**న్యూఢిల్లీ, మార్చి 22:** 2జి స్కామ్ కేసులో కేంద్ర మాజీ మంత్రి ఎ.రాజా, డిఎంకె ఎంపి కనిమొళి తదితరుల విడుదలైన సిబిఐ దాఖలు చేసిన అప్పీళ్లను ఢిల్లీ హైకోర్టు శుక్రవారం విచారణకు అనుమతించింది. లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారు అయిన తర్వాత యేళ్ల క్రితం నాటి 2జి స్కామ్ కేసు మరోసారి తెరమీదకు రావడంతో తమిళనాడులో అధికారంలో ఉన్న డిఎంకె ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా తయారైయింది. ఈ 2జి స్పెక్ట్రమ్ దుర్వినియోగం కేసు చాలా ముఖ్యమైనది కావడంతో ఇప్పుడు డిఎంకెకు పెద్ద ఇబ్బందిని తెచ్చిపెట్టింది. తమిళనాడులో అధికారంలో ఉన్న డిఎంకె పార్టీకి 2జి స్కామ్ కేసు అప్రతిష్టను తెచ్చిపెట్టింది. 2జి స్కామ్ కేసులో డిఎంకె అధినేత, తమిళనాడు మాజీ సిఎం ఎం.కరుణానిధి కుమార్తె కనిమొళి తీహార్ జైలుకు వెళ్లారు. గతంలో 2జి స్కామ్ కేసు డిఎంకె పార్టీకి కష్టాలను తెచ్చిపెట్టింది. కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్

**సిబిఐ పిటిషన్లకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్**



(యుపిఎ) ప్రభుత్వం ఏర్పడినప్పుడు డిఎంకె నాయకుడు ఎ.రాజా కేంద్ర టెలికమ్యూనికేషన్ మంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత 2జి స్పెక్ట్రమ్ కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు వచ్చాయి. అంటే పబ్లిక్ బిడ్డింగ్‌కు బదులుగా ముందుగా వచ్చిన వారికి లబ్ధి చేకూరే విధానాన్ని అనుసరించారని ఆరోపణలు ఉన్నాయి. లక్షల కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని అప్పట్లో సెంట్రల్ ఆడిట్ కమిటీ ఆరోపించింది. దీని ఆధారంగా ఎ.రాజా, కనిమొళి సహా మొత్తం17మందిని అరెస్టు చేసి తీహార్ జైలుకు పంపించారు. అనంతరం అందరూ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ కేసులో నిందితులందరినీ నిర్దోషులుగా నిర్ధారించి 2018లో విడుదల చేశారు. ఢిల్లీ సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పును సవాలుచేస్తూ సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ హైకోర్టులో అప్పీలు దాఖలుచేశారు. ఈ అప్పీలుపై విచారణ పూర్తయింది. ఈపరిస్థితిలో సిబిఐ దాఖలు చేసిన అప్పీలును స్వీకరించాలా వద్దా అనేది ఢిల్లీ హైకోర్టు నిర్ణయించవచ్చు. ఈ సమయంలో 2జి స్కామ్ కేసులో సంబంధించి సిబిఐ అప్పీళ్లను స్వీకరిస్తామని ఢిల్లీ హైకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. ఈ అప్పీళ్లపై మేనుంచి విచారణ చేపడతామని ఢిల్లీ హైకోర్టుతెలిపింది. లోక్‌సభ ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైన సమయంలో మరోసారి 2జిస్కామ్ తెరమీదకు రావడంతో తమిళనాడులోని డిఎంకెప్రభుత్వంతో పాటు ఇండియా కూటమిలోని పార్టీలకు ఇబ్బంది ఎదురైయిందని తెలిసింది.



## ప్రధాని మోడీకి భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం 'డ్యూక్ గ్యాల్పో' అందజేత

**థింపూ, మార్చి 22:** భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది డ్రూక్ గ్యాల్పో'ను ప్రధాని నరేంద్ర మోడీ అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేతగా నిలిచారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం ఉదయం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి థింపులో ల్యాండ్ అయ్యారు. తాజా పర్యటనలో భాగంగా భూటాన్ అత్యున్న పౌర పురస్కారం 'డ్యూక్ గ్యాల్పో'ను అందుకున్నారు.భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్మేల్ వాంగ్‌చుక్ దీన్ని ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని అందకున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేతగా నిలిచారు. ఈ అవార్డును మోడీకి 2021లోనే ప్రకటించారు. అప్పటి నుంచి ఆ దేశానికి వెళ్లే అవకాశం ప్రధానికి రాలేదు. ఇప్పుడు ఆ అవార్డును భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్మేల్ వాంగ్‌చుక్ చేతులు మీదుగా మోడీ స్వయంగా అందు. ఇరు దేశాల సంబంధాలను బలోపేతం చేసినందుకు, కొవిడ్ సమయంలో తొలి విడతలోనే 5 లక్షల టీకాలను అంద జేయడం వంటి చర్యలు తీసుకొన్నందుకు గాను మోడీ ఈ అవార్డులను ప్రధానం చేస్తున్నారు. దీన్ని 140 కోట్ల మంది భారతీయులకు అంకితం ఇస్తున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ తాబ్గేతో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. పునరుత్పాదక ఇంధనం, వ్యవసాయం, పర్యావరణం, పర్యాటకం తదితర రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై అవగాహన కుదుర్చుకున్నారు. రెండు రోజులు అధికార పర్యటను శుక్రవారం ఉదయం భూటాన్ చేరుకున్నారు. కాగా వాస్తవానికి మోడీ నిన్ననే వెళ్లాల్సి ఉంది. అయితే, అక్కడ ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పర్యటన వాయిదా పడింది.ఒకరోజు ఆలస్యంగా ఇవాళ ఆ దేశ పర్యటనకు వెళ్లారు.


# తప్పు చేశాడు కాబట్టే అరెస్ట్ అయ్యారు

## కేజ్రీవాల్‌పై హజారే సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మార్చి 22:** లిక్కర్ పాలసీ స్కాం కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌పై సామాజిక కార్యకర్త అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు చేశారు. కేజ్రీవాల్ అరెస్ట్‌పై ప్రధాన ప్రతిపక్ష నేతలందరూ అతడికి మద్దతుగా నిలవగా, హజారే మాత్రం ఢిల్లీ సిఎంపై తీవ్ర విమర్శలు చేశారు. కేజ్రీవాల్ తప్పు చేశాడు కాబట్టే అరెస్ట్ అయ్యారని మండిపడ్డారు. తనతో కలిసి మద్యానికి వ్యతిరేకంగా గొంతెత్తి నిరసనలు చేసిన అరవింద్ కేజ్రీవాల్ లాంటి వ్యక్తి, ఈ రోజు మద్యం పాలసీ రూపొందించినందుకు బాధపడుతున్నానని అన్నారు. లిక్కర్ పాలసీపై కేజ్రీవాల్‌కు లేఖ రాశానని, కానీ ఆయన పట్టించుకోలేదన్నారు. తన సొంత లాభం కోసం పాలసీలు చేశారు కాబట్టే ఈడీ అరెస్ట్ చేసిందని దుయ్యబట్టారు. ఆప్ మద్యం పాలసీని రూపొందించకుండా ఉండాల్సిందని పేర్కొన్నారు. 'అరవింద్ కేజ్రీవాల్‌తో కలిసి పని చేసినందుకు సిగ్గుపడుతున్నా. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియా నాతో ఉన్నప్పుడు నేను ఎల్లప్పుడూ దేశ సంక్షేమానికి ముందు ఉండాలని వారికి చెప్పాను. లిక్కర్ పాలసీని వదిలేయమని కేజ్రీవాల్‌కు చాలా సార్లు చెప్పారు. అయినా అతను వినలేదు. డబ్బులకు ఆశపడి పాలసీ రూపొందించారు. కేజ్రీవాల్ పరిస్థితి చూసి బాధగా అనిపించడంలేదు. ఇప్పుడు నేను అతనికి ఎటువంటి సలహా ఇవ్వను. అతను నా మాట వినలేదు. అయినా ఇప్పుడు ఏం చేయలేం. చట్టం తనపని తాను చేస్తుంది' అని అన్నా హజారే పేర్కొన్నారు. కాగా హజారే గతంలోనూ లిక్కర్ పాలసీకి వ్యతిరేకంగా మాట్లాడిన విషయం విదితమే. 2022లో ఆయన కేజ్రీవాల్‌కు రాసిన లేఖలో 'మీరు సిఎం బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి లేఖ రాస్తున్నాను. ఎందుకంటే మీ ప్రభుత్వ రూపొందించిని మద్యం పాలసీ గురించి ఇటీవల వార్తల్లో చూసి నేను బాధపడ్డాను. మద్యం లాగే, అధికారం కూడా మత్తుగా ఉంటుంది. మీరు అధికారం మత్తులో ఉన్నారని అనిపిస్తుంది' అని పేర్కొన్నారు. అన్నా హజారే 2011లో అవినీతి వ్యతిరేక ఉద్యమం ప్రారంభించారు. దీని నుంచే ఆమ్ ఆద్మీ పార్టీ అవతరించింది. ఆ సమయంలో కేజ్రీవాల్‌కు తన ఆశీస్సులు అందించి, రాజకీయాల నుంచి దూరంగా ఉన్నారు హజారే. అయితే ఆ తర్వాత ఆప్ పార్టీపై హజారే పలు అంశాలపై విమర్శలు గుప్పించారు. కానీ కేజ్రీవాల్ అని ఆయన పార్టీ నేతలను కానీ హజారే విమర్శలపై స్పందించలేదు.

# ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి చర్యలు!



**వాషింగ్టన్, మార్చి 22:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి న్యూయార్క్ అటార్నీ జనరల్ చర్యలు మొదలుపెట్టారు. ఓ మోసం కేసులో 355 మిలియన్ డాలర్లు, దానిపై వడ్డీని చెల్లించాలని ఆయన్ను, ఆయన కుమారులు జూనియర్ ట్రంప్, ఎరిక్ ట్రంప్, ట్రంప్ ఆర్గనైజేషన్‌ను న్యూయార్క్ న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఈ మొత్తం 454 మిలియన్ డాలర్లకు చేరింది. చెల్లింపుల కోసం ట్రంప్ ఇప్పటివరకు ఎలాంటి యత్నం చేయకపోవడంతో అటార్నీ జనరల్ తదుపరి చర్యలు చేపట్టారు. ఉత్తర మాన్‌హట్టన్‌లోని ఆయన ప్రైవేట్ ఎస్టేట్ సెవన్ స్ప్రింగ్స్, గోల్ఫ్ కోర్సు స్వాధీనం చేసుకునే అవకాశాలున్నాయి. ఆస్తుల విలువపై యేళ్ల తరబడి అసత్యాలు చెప్పి బ్యాంకులు, బీమా కంపెనీలను మోసం చేశారని న్యూయార్క్ న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసు ఓడిపోతే కచ్చితంగా అపరాధ రుసుం చెల్లించేలా గ్యారంటీ మొత్తాన్ని ఇచ్చి తీరాలని వెల్లడించింది. మరోవైపు ఇది రాజ్యాంగ విరుద్ధమని ట్రంప్ అంటున్నారు. సెవన్ స్ప్రింగ్స్ ఎస్టేట్ దాదాపు 230ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దీనిని 1919లో నిర్మించారు. ట్రంప్ ఆర్గనైజేషన్ 7.5 మిలియన్ డాలర్లకు 1996లో కొనుగోలు చేసింది. దీనిని సమూలంగా మార్చాలని ట్రంప్ భావించినా ఆ ప్రణాళిక అమలు కాలేదు. ఆయన కుటుంబం తరచూ ఈ ఎస్టేట్‌కు వచ్చివెళుతుంటుంది. ఆయన గోల్ఫ్ కోర్స్‌లో 75వేల చదరపు అడుగుల క్లబ్ హౌస్‌ఉంది. దీనిని 1922లో ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలు కేసుల్లో ట్రంప్‌పై నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించిన పరువు నష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్‌కు 83.3మిలియన్ డాలర్లు అదనంగా చెల్లించాలని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించిన విషయం విదితమే.ఇదే కేసులో అంతకుముందు ఆయనకు 5 మిలియన్ డాలర్ల జరిమానా పడింది.

# కర్మ ఎవర్నీ వదిలిపెట్టదు..

## కేజ్రీవాల్ అరెస్ట్‌పై మాజీ రాష్ట్రపతి కుమార్తె సంచనల వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మార్చి 22:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌పై మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కుమార్తె శర్మిష్ఠ సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్మను ఎవరినీ వదిలిపెట్టదని, అప్పటి ఢిల్లీ సిఎం, కాంగ్రెస్ నాయకురాలు షీలా దీక్షిత్‌పై అన్నా హజారే బృందం నిరాధార, బాధ్యతారాహిత్య ఆరోపణలు చేశారని ఆరోపించారు. షీలా దీక్షిత్‌కు వ్యతిరేకంగా బండిళ్ల కొద్దీ ఆధారాలున్నాయని ప్రకటనలు చేశారు. కానీ ఓ ఒక్క ఆధారం బయటపెట్టలేదని శర్మిష్ఠ ముఖర్జీ తెలిపారు. ఆమెపై తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తులకు ఇప్పుడు కర్మ వెంటాడుతోందని, ఫలితాన్ని అనుభవిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు ప్రణబ్ కుమార్తె ఎక్స్‌లో స్పందించారు. 'ఆయన అన్నా హజారే గ్యాంగ్ కాంగ్రెస్ నాయకురాలు షీలా దీక్షిత్‌పై అత్యంత బాధ్యతారహితం, తప్పుడు ఆరోపణలు చేశారు. ఆమెకు వ్యతిరేకంగా సాక్ష్యాలు ట్రంకు పెట్టెలకొద్దీ ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకూ ఎవరూ ఆ ట్రంకు పెట్టెను చూపించలేదు. కర్మ వెంటాడింది' అని శర్మిష్ఠ ట్వీట్ చేశారు. ఇంతకుముందు శర్మిష్ఠ ముఖర్జీ మాట్లాడుతూ, ఇటీవల పార్టీ, నాయకత్వంపై తాను చేసిన విమర్శలకు సోషల్ మీడియాలో కాంగ్రెస్ మద్దతుదారులు దుర్మార్గంగా ట్రోల్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

## హిమాచల్‌లో కాంగ్రెస్ సర్కారుపై నీలినీడలు

## బిజెపిలో చేరిన ముగ్గురు ఇండిపెండెంట్‌లు!



**సిమ్లా, మార్చి 22:** హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం నీలినీడలు కమ్ముతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు రాజ్యసభ ఎన్నికల సందర్భంగా పార్టీ విప్‌ను ధిక్కరించి ఎన్డీఏ అభ్యర్థికి ఓటు వేశారు.ప్రతిపక్ష బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ సర్కారు తిరుగుబాటు చేశారు. దాంతో హిమాచల్ స్పీకర్ ఆ ఆరుగురు ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు. ఇటీవల షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం ఆ ఆరు స్థానాలకు ఉప ఎన్నికలకు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 68 స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. మ్యాజిక్ ఫిగర్‌కు కేవలం 6 సీట్లు ఎక్కువగా కాంగ్రెస్‌కు వచ్చాయి. ఈ క్రమంలో బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసింది. అందులో భాగంగా ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి అనర్హత వేటుకు గురయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 34 మందితో బొటాబొటీ తిరుగుబాటు చేసి అనర్హత వేటుకు గురయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 34 మందితో బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నది. మరో ఎమ్మెల్యే జేజారిన హిమాచల్ కాంగ్రెస్ సర్కారు కూలినట్టే ఈ క్రమంలో ఆ రాష్ట్రంలో గెలిచిన ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలతో బీజేపీ రాజీనామా చేయించింది. త్వంలో వాళ్లు బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు, ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్‌లో ఎమ్మెల్యేల సంఖ్య 59కి తగ్గింది.

ప్రభుత్వ ఏర్పాటుకు 30 మంది మద్దతు అవసరం ప్రస్తుతం బీజేపీ 25 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఆరు అసెంబ్లీ స్థానా లకు జరిగే ఉప ఎన్నికల్లో ఆరుగు బీజేపీ అభ్య ర్థులు గెలిస్తే సభలో వారి బలం 31కి చేరుకుంది. ప్రభుత్వ ఏర్పాటుచే 33మంది మద్దదు అవసరమవుతుంది. కాంగ్రెస్‌నుంచి మరో నలుగురిని బీజేపీ తనవపు తిప్పుకుంటే బీజేపీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. ఒక వేళ స్పీకర్ గతంలోలాగే వారిపైన కూడా అనర్హత వేటు వేసినా కాంగ్రెస్ బలం 30 పడిపోతుంది. అప్పుడు 31 మంది ఎమ్మెల్యేల బలం ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేం దుకు అవకాశం ఉంటుంది.

# అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రాణహాని




## ఆప్ మంత్రి సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, మార్చి 22:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రాణహాని ఉందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, కేబినేట్ మంత్రి సౌరభ్ భరద్వాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేసిన కేజ్రీవాల్ ప్రాణహాని ఉందని పదే పదే చెబుతున్నారని భరద్వాజ్ అన్నారు. కేజ్రీవాల్ అరెస్ట్ నేపథ్యంలో ఏరాటు చేసిన మీడియా సమావేశంలో భరద్వాజ్ మాట్లాడారు. ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్టైన తర్వాత ఓ పార్మాకంపెనీ డైరక్టర్ ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో రూ.25కోట్లను బీజేపీకి అందించారని ఆరోపణలు చేశారు. అంతే కాదు ఈడీ అరెస్టుతో అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రాణాలకు ముప్పు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. హైదరాబాద్ కేంద్రంగా ఫార్మా కంపెనీ నిర్వహించే ఓ సంస్థ డైరెక్టర్‌ను ఈడీ అరెస్టు చేసింది. సదరు కంపెనీ ఫార్మా 2022 నవంబర్‌లో బీజేపీకి రూ.కోట్ల ఎలక్టోరల్ బాండ్లను చెల్లించిందని' ఆయన ఆరోపించారు.తమ ఆమ్ ఆద్మీపార్టీ, కేజ్రీవాల్‌పై అభియోగాలు మోపినట్లుగా సంబంధిత కేసులపై ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన తీరు అవమానవీయమన్న భరద్వాజ్.. ఢిల్లీ సీఎం అరెస్ట్ తర్వాత ఆయన కుటుంబ సభ్యులను కలిసేందుకు బంధువులకు, పార్టీనేతలకు అనుమతి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.


## బిజెపి నాలుగో జాబితా విడుదల

## బరిలో సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్




**న్యూఢిల్లీ, మార్చి 22:** ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో 400పైగా సీట్లు సాధించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న ఎన్డీఏ కూటమి అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలోనే సెలబ్రిటీలకు లోక్‌సభ ఎంపి టికెట్లు కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా విడుదల చేసిన జాబితాలో నటి రాధికా శరత్ కుమార్‌కు టికెట్ ఇచ్చింది. తమిళనాడులోని విరుధ్‌నగర్ నుంచి రాధికాశరత్‌కుమార్ లోక్‌సభ బరిలో నిలువనున్నారు. మొత్తం 15 మందితో నాలుగో జాబితా విడుదల చేసిన బిజెపి, అందులో 14 తమిళనాడు నుంచి మరొక స్థానం పుదుచ్చేరి నుంచి వెలువరించింది. విరుధ్‌నగర్ నుంచి రాధికాశరత్‌కుమార్ పోటీ చేయనుండగా తిరువల్లూర్ నుంచి వి.బాలగణపతి, చెన్నై నార్త్ నుంచి పాల్ కనగరాజ్, తిరువన్నామలై నుంచి అశ్వత్థామన్, నమక్కల్ నుంచి కెపి రామలింగం, తిరుప్పూర్ నుంచి ఎపి మురుగానందం పొలాచ్చి నుంచి వసంతరాజన్ కరూర్ నుంచి సెంథిలినాథన్, చిదంబరం నుంచి కార్తియాయిని, నాపట్టణం నుండి రమేష్‌కు బిజెపి నాలుగో జాబితాలో పేరు కల్పించింది. పుదుచ్చేరి నుండి ఎ.నమశ్శివాయమ్. తమిళనాడు తిరువల్లూరు నుంచి బి.బాలగణపతి, నార్త్ చెన్నై నుంచి ఆర్‌సి పౌల్ కనగరాజ్. తిరువన్నామలై నుంచి ఎ. అశ్వత్థామ. నమక్కల్ నుండి డాక్టర్ కె పి రామలింగం. తిరుప్పూర్ నుండి ఎపి మురుగానందం. పొలాచ్చి నుండి కె వసంతరాజన్, కరూర్ నుండి వివి సెంథిల్‌నాథన్, చిదంబరం ఎస్సీ శ్రీమతి పి కార్తేయయిని. నాగపట్టినమ్ ఎస్సీ ఎస్‌జిఎం రమేష్. తంజావూర్ నుండి ఎం.మురుగానందం. శివగంగ డాక్టర్ దేవనాథన్ యాదవ్. మధురై ప్రొఫెసర్ రామశ్రీనివాసన్. విరుధ్‌నగర్ శ్రీమతి రాధికాశరత్‌కుమార్, తెంకాసి ఎస్సీ బి.జాన్ పాండియన్‌లు లోక్‌సభ స్థానాలకు పోటీ పడనున్నారు. తొలివిడతలో ఒకేసారి 195 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించి ఆశ్చర్యపరిచిన బిజెపి రెండో విడత జాబితాలో 72 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఇక మూడో జాబితాను విడుదల చేసిన కమలం పార్టీ ఒక్క తమిళనాడు నుంచి పోటీ చేసే 9 మంది అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. ఈ జాబితాలో తెలంగాణ మాజీ గవర్నర్ సౌందరరాజన్‌కు చోటు కల్పించింది. చెన్నై సౌత్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి తమిళిసై పోటీ చేయనున్నారు.

## మా ఓట్లన్నీ నోటాకే వేస్తాం.. కేరళలోని కన్నూర్ ప్రజల హెచ్చరిక




**తిరువనంతపురం, మార్చి 22:** ఎన్నికల ప్రచారం ఎక్కడికక్కడే ఊపందుకుంటోంది. కానీ కేరళ రాష్ట్రం కన్నూర్‌లోని నడువిల్ గ్రామ వాసులు మాత్రం ప్రచారానికి నో చెబుతున్నారు. కారణం అధ్వానమైన రోడ్లు. మెరుగైన రోడ్లు వేయనందుకు నిరసనగా తమ గ్రామంలో ఎలాంటి ఎన్నికల ప్రచారానికి అనుమతించబోమని ఆ గ్రామస్తులు ప్రకటించారు. తమ ప్రాంతానికి ఓట్లు అడగడానికి అభ్యర్థులెవరూ రాకూడదంటూ వివిధ చోట్ల ఫ్లెక్స్ బోర్డులు ఏర్పాటు చేశారు. నడువిల్లి పంచాయతీ పరిధిలోని 9,10,11,12 వార్డుల్లోని నాలుగు ప్రధాన రహదారులు అధ్వాన్నంగా మారాయి. రోడ్ల మరమ్మతులకు ఎన్నిసార్లు విన్నవించినా ఏ రాజకీయ పార్టీ కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో అత్యవసర పరిస్థితుల్లో తమ గ్రామానికి డ్రైవర్లు ఎవరూ రావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ బూటకపు వాగ్ధానాలు వింటూనే ఉన్నాం. వారి మాటలను ఇకపై విశ్వసించం. ప్రజాప్రతినిధులు, అధికారులు రాతపూర్వక హామీ ఇస్తేనే ఈ ఎన్నికల్లో పాల్గొంటాం. లేకపోతే అన్ని ఓట్లు నోటాకే వేసేస్తాం అని నడువిల్లి గ్రామస్తులు తెగేసి చెప్పేస్తున్నారు. కాగా ఇటీవలె రెండు రోడ్లకు నిధులు కేటాయించామని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో పనులు చేపడతామని పంచాయతీ అధికారులు చెబుతున్నారు.




## మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన 'పొన్ముడి'

**చెన్నై, మార్చి 22:** సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మరుసటిరోజు తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి శుక్రవారం చెన్నై రాజ్‌భవన్‌లో డీఎంకే ఎమ్మెల్యేకే పొన్ముడితో ప్రమాణం చేయించారు. పొన్ముడి తిరిగి కేబినేట్‌లో చేర్చుకోవడంపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చేసి సిఫార్సును గవర్నర్ ఆమోదించారు. ప్రస్తుతం మంత్ర ఇఆర్ఎస్ రాజకన్నప్పన్ నిర్వహిస్తున్న సాంకేతిక, విద్య, ఎలక్ట్రానిక్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ ఉన్నత విద్య వంటివాటిని పొన్ముడికి కేటాయించాలని స్టాలిన్ గవర్నర్‌కు సిఫార్సు చేశారు.పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు నిరాకరిస్త వచ్చిన తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవికి సుప్రీం చీవాట్లు పెడుతూ.. 24గం.ల్ల ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఈ రోజు గవర్నర్ పొన్ముడి చేత మం త్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పొన్ముడికి పుష్పగుచ్ఛం అందించారు.

పొన్ముడి ప్రమాణ స్వీకారోత్సవం తర్వాత, సీఎం స్టాలిన్ తన ఎక్స్ ఖాతాలో సుప్రీం కోర్టుకు సకాలంలో జోక్యం చేసుకున్నం దుకు ధన్యవాదాలు తెలిపారు.

## రికార్డు స్థాయిలో వలసలు ..

## ఆస్ట్రేలియా స్టూడెంట్ వీసా నిబంధనలు కఠినతరం



**సిడ్నీ,మార్చి 22:**అంతర్జాతీయ విద్యార్థులు, కార్మికుల వలసలు రికార్డు స్థాయికి చేరుకోవడటంతో ఆస్ట్రేలియా నియంత్రణ చర్యలకు దిగింది. 'స్టూడెంట్ వీసా' నిబంధనల్ని కఠినతరం చేయబోతున్నది. మారిన నిబంధనల్ని శనివారం అమల్లో తీసుకొచ్చేందుకు ఆస్ట్రేలియా చర్యలు చేపట్టింది. ఆ దేశ హోం మంత్రి క్లారి ఓనీల్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశంలో 'రెండల్ మార్కెట్' తీవ్ర ఒత్తిడికి గురవుతున్నదని, దీంతో స్టూడెంట్ వీసా నిబంధనల్ని కఠినతరం చేసేందుకు సిద్ధమైనట్టు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ఉద్యోగం చేసే ఉద్దేశంతో వస్తున్న అంతర్జాతీయ విద్యార్థులను అడ్డుకునేందుకు 'జెన్యూస్ స్టూడెంట్ టెస్ట్'ను ప్రవేశపెట్టనున్నట్టు చెప్పారు. విజిటర్స్ వీసాపై వచ్చే వారికి షరతులు విధించనున్నామని అన్నారు. ఆ దేశానికి ఏటా వస్తువును అంతర్జాతీయ విద్యార్థుల్లో అత్యధిక మంది ఇండియా, చైనా, ఫిలిప్పైన్స్ దేశాలకు చెందిన వారే ఉన్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు 131, మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి 22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 131 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,33,332కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,98,805 మంది కోలుకోగా 992మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,535కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.81 శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా,80,27,241మందివరకుకోలుకు న్నారు. 1,48,590మంది ప్రాణాలు కోల్పోయారు.

# స్వేచ్ఛగా ఓటు వినియోగానికి పోలీస్ శాఖ పటిష్ట చర్యలు : ఎస్సై రాజారెడ్డి

ప్రభాతవార్త–ఏలూరు : సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకున్నట్లు ఏలూరు రూరల్ ఎస్సై రాజారెడ్డి అన్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఏలూరు డిఎస్పీ ఇ.శ్రీనివాసులు ఆదేశాలపై శుక్రవారం ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ రాజ శేఖర్ ఆధ్వర్యంలో ఏలూరు రూరల్ ఎస్ఐ రాజ రెడ్డి, సిబ్బంది, సాయుధ దళాలతో కలిసి ఏలూరు వైఎస్ఆర్.కాలనీలో ఫుట్ పెట్రోలింగ్ ను నిర్వహించి ఎన్నికల లలో ప్రజలు పాటించాల్సిన విధి విధానాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా ఎస్ఐ రాజారెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుందని వివరించారు. ఏ విధమైన వైశ్యామ్యాలు లేకుండా తమకు నచ్చిన రాజకీయ పార్టీలకు ఓటు వేసుకునే విధంగా ఏ విధమైన సమస్యలను సృష్టించకుండా ఒకరికి ఒకరు సహకరించుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలపై ఉన్న అభిమానంతో ఎదుటి పార్టీలను దూషించరాదని హితవు పలికారు. ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను భయాందోళనకు గురిచేసి ఓటు వేయాలని బెదిరించడం లేదా ప్రలోభాలకు గురి చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజారెడ్డి హెచ్చరించారు.



పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## ఘనంగా లక్ష్మి నరసింహస్వామి వారి కళ్యాణం .

అత్తిలి – మార్చి మార్చి 22 ( ప్రభాత ప్రభాత వార్త ):అత్తిలి మండలం గుమ్మంపాడు శ్రీహరి ప్రహ్లాదపురం లో గల సుబ్రహ్మణ్యేశ్వర గో మహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. పిసుపాటి వెంకట రామ సుబ్రహ్మణ్యం , పూర్ణిమ దంపతులు కళ్యాణం చేసారు. కల్యాణాన్ని ధూళిపాళ పట్టాభిరామా శర్మ బ్రహ్మత్వంలో గుళ్ళపల్లి రఘురాం ఆధ్వర్యంలో నిర్వహించారు .గుమ్మంపాడు సర్పంచ్ వేగేశ్న ధన సత్యనారాయణరాజు , తణుకు నియోజకవర్గం కాపు సంఘం కన్వీనర్ అడ్డాల అనంతబాబు అతిధులుగా పాల్గొన్నారు. నరసాపురం పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల , తణుకు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పులవర్తి గిరిజ, ఆలయ ఆలయ గురువు పులవర్తి పులవర్తి రవీంద్ర ఫణి గోపాల్ , అర్చకుడు శ్రీహరి గోపాల్ , ములకపాటి



విశ్వభారతి తదితరులు ఆధ్వర్యంలో కళ్యాణం జరిగింది. కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని పరిసరాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు . ఆలయ పరిసరాలలో దశావతారాలు , శివలింగం , గోమాతలు , ఏనుగుల విగ్రహాలను ఏర్పాటుచేశారు . ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన జరిపారు.

## మండలంలో పార్టీ రంగులను తొలగింపు పూర్తి

నిడమర్రు ప్రభాతవార్త: నిడమర్రు మండలంలో ఎన్నికల నియమావళిని అనుసరించి ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పార్టీ నాయకుల మూడు రంగులను మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు వీఆర్ఏలు ఫ్లెక్సీలు ఓస్బింగులను తొలగించినట్లు ఎంపీడి ఓ. ఈ శివ రామ కృష్ణయ్య భువనపల్లి రైతు భరోసా కేంద్రం నిడమర్రు రైతు భరోసా కేంద్రం మిగిలి ఉండడంతో అవి నేటితో పూర్తి స్థాయిలో తొలగించడం జరిగిందని మండలంలో ప్రతి గ్రామంలో పరిశీలించడం



జరిగిందని ఎంపీడీవో తెలియజేశారు

## జంగారెడ్డిగూడెంలో జల దినోత్సవం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం జరుపుకోవడం ఎంతో అవసరమన్నారు. వర్షాకాలంలో నీటిని ఒడిసి పట్టడం ద్వారా జల సంరక్షణ చేయగలమని, భూగర్భ జలాలు అడుగంటిపోతే మన మానవాళి విపత్కర పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు టి.ఝాన్సీరాణి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్




ఎం.మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇది సచివాలయమా? లేక పొగాకు గోడౌనా!

జీలుగుమిల్లి, మార్చి–22, ప్రభాతవార్త: నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయం పొగాకు గోడౌన్ గా మారిపోయింది. మండలంలో కొన్ని సచివాలయాలు నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రజలకు పరిపాలన అందిస్తుండగా, మండల కేంద్రం జీలుగుమిల్లిలో నిర్మాణంలో ఉన్న సచివాలయం పొగాకు బస్తాలు, బేళ్ళతో ఓ గది నిండిపోయింది. అధికార పార్టీకి చెందిన ఒక వ్యక్తి పొగాకుతో నింపేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సచివాలయాన్ని 2020 సంవత్సరంలో రూ.42.00 లక్షల





వ్యయంతో నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. ఇప్పటికే నాలుగేళ్లు గడుస్తున్న సచివాలయ నిర్మాణం పూర్తి కాకపోవడం పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సచివాలయంలో ఉన్న పొగాకును తొలగించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. సచివాలయంలో పొగాకు నిల్వలుపై ఏఈ లక్ష్మణరావును ప్రభాతవార్త వివరణ కోరగా సచివాలయంలో పొగాకు ఎవరు నిల్వ ఉంచారో సమాచారం లేదని, తక్షణం పొగాకును తొలగిస్తామని పేర్కొన్నారు.


## అనుమతులులేకుండా ప్రచారాలు చేయకూడదు కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

భీమవరం మార్చి 22 ప్రభాతవార్త : ఎలాంటి అనుమతులు లేకుండా రాజకీయ పార్టీలు ప్రచారాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రయివేట్ ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం సార్వత్రిక ఎన్నికల ప్రచార సామగ్రి ప్రింటింగ్, ప్రచారాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి పొందవలసిన అనుమతులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మార్చి 16వ తేదీ సాయంత్రం నుండి ఎన్నికల కోడ్ ఆమలులో ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వాహనాలు, లౌడు స్పీకర్లు, ర్యాలీలు, సమావేశాలు, ఇంటింటికి



ప్రచారంకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి మరియు నియోజకవర్గాల ఆర్.ఓ ల నుండి 24 గంటల ముందుగా పర్మిషన్ పొందాలన్నారు. నేరుగా ఆర్.ఓ కు దరఖాస్తు అందజేసి లేదా సువిదా యాప్ ద్వారా పర్మిషన్ పొందిన తర్వాతనే వారి కార్యక్రమాలను నిర్వహించుకోవాలన్నారు. అనుమతి లేకుండా రాజకీయ పార్టీలు ప్రచారాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు.రాజకీయ పార్టీలు ప్రచార సామాగ్రికి సంబంధించి ముందుగానే జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన యం.సి.యం.సి కమిటీ నుండి పర్మిషన్ పొందిన తర్వాతనే ప్రింటింగ్ ప్రెస్ ల నుండి పామ్ ప్లెట్స్, పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు తయ్యారు చేయించుకోవలన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం వద్దకు ఏ రాజకీయ పార్టీలు వచ్చిన యం.సి.యం.సి కమిటీ జారీ చేసిన పర్మిషన్ లెటర్ తీసుకున్న తర్వాత ప్రింటింగ్ చేయాలన్నారు. ఎన్ని కాపీలు, ఎన్ని పోస్టర్ లు, ఫ్లెక్సీలు వాటి సైజు వంటి పూర్తి వివరాలు, ప్రింటింగ్ ప్రెస్ పేరు తప్పని సరిగా ఉండాలన్నారు. ఏప్రిల్ 17వ తేదీ వరకు చేసిన ఖర్చులను సంబంధిత పార్టీల ఖాతాలో జమచేయడం జరుగుతుందని, అభ్యర్థులు నామినేషన్లు వేసిన అప్పటి నుండి అయ్యిన ఖర్చులు సంబంధిత అభ్యర్థికి జమచేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రచారాలు, సమావేశాలలో వ్యక్తులను లేదా కులాన్ని, మతాన్ని కించపరిచే విధంగా మాట్లాడకూడదని ఆ ప్రకటనలో జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఎంసిసి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలి : కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త–ఏలూరు : ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఎటువంటి ఉల్లంఘనలకు తావులేకుండా ఉండాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణితో కలిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి, సి.విజన్, కంట్రోల్ రూమ్ నిర్వహణ, ప్రతికూల వార్తలపై చర్యలు తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తదుపరి జిల్లాలో అమలవుతున్న ఎన్నికల ప్రవర్తనా నియమావళి సందర్భంగా తీసుకోవల్సిన, తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఎంసిసి ఉల్లంఘనపై కఠినంగా వ్యవహరించాలన్నారు. సి. విజల్ ద్వారా పిర్యాదు చేసిన వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని వారు చేసిన పిర్యాదులను పరిశీలించి విచారణ చేపట్టి తగు చర్యలు చేపట్టాలన్నారు. సి.విజల్ నమోదైన పిర్యాదులకు వంద నిమిషాల్లో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతికూల వార్తలను పరిశీలించి వాటిపై నిర్ధిష్టమైన సమయంలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెక్ పోస్టుల వద్ద ఎస్ఎస్టి టీమ్ లు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. వివిధ రాజకీయ. ప్రచార కార్యక్రమాల అనుమతులు నిమిత్తం సువిదా యాప్, ఎన్ కోర్ ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి నిర్ధిష్ట కాలంలో అనుమతులు జారీ చేయాలన్నారు. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా లౌడ్ స్పీకర్లు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, తదితర వంటివి వాటికి ముందస్తు అనుమతి తీసుకోవాల్సిన విషయాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించాలన్నారు. చెక్ పోస్టుల వద్ద ఎస్ఎస్సి టీమ్ లు తనిఖీలు ముమ్మరం చేయాలని తెలిపారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ, డిఆర్ఓ డి.పుష్పమణి,ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్ఎస్.కె.ఖాజావలీ, యం.ముక్కంటి, కె.అద్దయ్య, వై.భవాని శంకరీ, కె.భాస్కర్, కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వరరావు, నోడల్ అధికారులు, ఉప రవాణా కమీషనరు శాంతకుమారి, జిల్లా పరిశ్రమల మేనేజరు ఆదిశేషు, ఎంసిసి నోడల్ అధికారులు జెడ్పి సిఇఓ కెఎస్ఎస్.సుబ్బారావు, ఉద్యానవన శాఖ డిడి రామ్మోహన్, జిల్లా ఖజానా అధికారి టి.కృష్ణ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎన్ ఎస్. కృపవరం, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ వెంకటేశ్వరరావు, ఎంసిసి మెంబర్ కె.బాబ్జి, ఎన్ఐసి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పటిష్టానికి కృషి చేసిన గారపాటికే ఏలూరు సీటు కేటాయించాలని డిమాండ్ -ఏలూరులో నిరసన వ్యక్తం చేసిన బిజెపి నేతలు

ప్రభాతవార్త–ఏలూరు : బిజెపి, టిడిపి, జనసేన పార్టీలలో పొత్తులో భాగంగా ఏలూరు పార్లమెంట్ సీటు టీడీపీ తరుపున కడపకు వ్యక్తికి కేటాయించడం తగదని మూడు పార్టీలు పునరాలోచన చేసి గారపాటి చౌదరికే ఏలూరు పార్లమెంట్ సీటు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏలూరు జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు నడపన దాన భాస్కర్, నగడపాటి సత్యనారాయణ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో బిజెపి బలపడకుండా కొందరు కుట్రపూరితంగా గారపాటి చౌదరికి సీటు కేటాయించకుండా చేయటం తగదన్నారు. 16 సంవత్సరాలుగా నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేస్తూ మరింత సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి గారపాటి చౌదరికి పార్టీలకతీతంగా ప్రజా మద్దతు ఉందని అన్నారు. బూత్ స్థాయి నుండి పార్టీ పటిష్టం చేయటానికి కృషి చేసిన స్థానిక వ్యక్తి గారపాటి చౌదరికే ఏలూరు పార్లమెంటు సీటు కేటాయించాలని ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గాది రాంబాబు అన్నారు. గత పది సంవత్సరాలుగా బిజెపి కార్యకర్తలకు అండగా నిలిచి ఏలూరు పార్లమెంట్లో బిజెపి బలోపేతానికి కృషిచేసిన



గారపాటి చౌదరికి న్యాయం జరిగే వరకూ తామంతా ఆయనకు అండగా ఉంటామన్నారు. బిజెపి రాష్ట్ర, కేంద్ర నాయకత్వం పునః పరిశీలన చేసి ఏలూరు బిజెపి అభ్యర్థిగా గారపాటి సీతారామాంజనేయ చౌదరిని ప్రకటించాలని, క్రమశిక్షణ కలిగిన బిజెపి కార్యకర్తలుగా తాము డిమాండ్ చేస్తున్నామని పలువురు జిల్లా మోర్చా అధ్యక్షులతో పాటు పలువురు మండల అధ్యక్షులు తెలిపారు. గారపాటి చౌదరికే ఏలూరు పార్లమెంట్ సీటు కేటాయించాలని బిజెపి నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి, దెందులూరు నియోజవర్గ కన్వీనర్లు ఒంటెద్దు ఏసు వరప్రసాద్, గుమ్మడి చైతన్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కీర్తి రాంప్రసాద్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు అడబాక నాగ సురేష్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస శాస్త్రి, అన్య భాష సెల్ కన్వీనర్ ప్రవీణ్ పటేల్, స్టేట్ కౌన్సిల్ నెంబర్ నాగం శివ, పామాయిల్ డైరెక్టర్ ఉండవల్లి వెంకటరావు, బుజ్జి గోపాల్, వీడిమ్ చౌదరి, కడగంటి శ్రీనివాస్, ప్రక్కి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### పరిశీలనలో ఉన్న ఫార్మ్ - 7, 8 అన్నింటిని మార్చి 26 నాటికి పరిష్కరించాలి




భీమవరం మార్చి 22 ప్రభాతవార్త :శుక్రవారం విజయవాడ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలుపరిచే అంశానికి సంబంధించి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పరిశీలనలో ఉన్న ఫార్మ్ –7 & 8 ధరఖాస్తులను ఈ నెల 26 నాటికీ పరిష్కరించాలని, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఇ.ఎస్.ఎమ్.ఎస్)ను పటిష్టంగా అమలుపరచాలని అన్ని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. చట్ట బద్ధమైన విధానాన్ని అనుసరిస్తూ నిర్ణీత సమయం లోనే వీటిని పరిష్కరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలుపరచాలని, ప్రతి పోలింగు స్టేషన్ లను విధిగా తనిఖీ చేసి కనీస వసతులు కల్పించాలన్నారు. అనుమతుల జారీని వేగవంతం చెయ్యాలని, సి–విజిల్ యాప్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా ఆదేశించారు. జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్, జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాసులు రాజు, జిల్లా కలెక్టరేటు పరిపాలన అధికారి పి.పాపారావు, ఎలక్షన్స్ సూపర్డెంటు సి.హెచ్.దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు, తదితరులు పాలొన్నారు.

## పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలి...

ఉండి. మార్చి 22.ప్రభాతవార్త: గర్భిణీలకు, బాలింతలకు, కిషోర్ బాల బాలికలకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందించాలని ఆకివీడు ప్రాజెక్టు సిడిపిఓ వాణి విజయరత్నం అన్నారు . మండల పరిధిలోని పాముల పర్రు గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పక్వాడ పౌష్టికాహారోత్సవాల్లో భాగంగా పోషక అభయాన్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆకివీడు ప్రాజెక్టు అధికారి వాణి విజయరత్నం, అంగన్వాడి సూపర్వైజర్ నాగలక్ష్మి హాజరై మాట్లాడారు. గర్భిణీలకు బాలింతలకు కిషోర్ బాలికలకు విటమిన్లతో కూడిన పౌష్టికాహారం అందించాలన్నారు. బలహీనత, రక్తహీనత, పట్ల బాలింతలు గర్భిణీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న చందంగా ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కిషోర్ బాలికలకు ప్రభుత్వం అందించే బలమైన ఆహారాన్ని క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. కిషోర్ బాలికలకు వస్తువులతో కూడిన విద్యా విజ్ఞానం అందించేందుకు అంగన్వాడీలు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ బి. వెంకటలక్ష్మి బి. జ్యోతి, కే .నాగమణి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.




## చాట్రాయి మండల బీజేపీ నాయకులలో అసంతృప్తి

### - తెదేపా కలుపుకోవటం లేదని ఆరోపణ - కానరాని ఉమ్మడి కార్యాచరణ

చాట్రాయి, మార్చి22, ప్రభాతవార్త : చాట్రాయి మండల భారతీయ జనతా పార్టీ నాయకులు అసంతృప్తిగా ఉన్నట్టు తెలియజేస్తున్నారు. తెలుగుదేశం పార్టీతో బిజెపి పొత్తు పెట్టుకున్నప్పటికీ చాట్రాయి మండలంలో మాత్రం తెలుగుదేశం నాయకులు కలుపుకుపోవటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతిమండలంలో ఉమ్మడి కార్యాచరణ కార్యక్రమాలు చేపట్టాలని బిజెపి అధినాయకత్వం పిలుపునిచ్చినప్పటికీ తెలుగుదేశం నాయకులు బిజెపి నాయకులను దూరంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా కొలుసు పార్థసారధిని తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రకటించినప్పటికీ నేటికీ బిజెపి నాయకులు కలిసేందుకు తెలుగుదేశం పార్టీ నాయకత్వం సుముఖత చూపటం లేదని మండల ఓబీసీ నాయకుడు ఆదిమూలం నాగమోహన శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎస్సీ సెల్ నాయకుడు బుర్రి శ్రీకర్ ఏలూరు పార్లమెంట్ స్థానాన్ని బిజెపికి కేటాయిస్తారని ఎంతో ఆశ పెట్టుకున్నామని ఆశలు అడియాశలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వికసత్ భారత్ పేరుతో గ్రామ గ్రామాల్లో బిజెపి విస్తరించిందని తెలుగుదేశం నాయకులు చులకన భావంతో ఉన్నారని వారు తీరు మారకుంటే పొత్తుకు సహకరించే పరిస్థితి ఉండదని చాట్రాయి మండలం లో ఉన్న పలువురు బిజెపి నాయకులు తెలియజేస్తున్నారు. ఏలూరు పార్లమెంటు స్థానానికి గారపాటి స్వప్న చౌదరికి కేటాయించాలంటూ ఆయనకు మద్దతుగా చాట్రాయి మండలం నుండి ఇటీవల ఏలూరులో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి రెండు వందల మంది పైగా కార్యకర్తలు తరలి వెళ్లారని ఆయన మద్దతుదారులు నిరాశతో ఉన్నామని వారు తెలియజేస్తున్నారు. చాట్రాయి మండలంలో బీజేపీ నాయకులను కలుపుకొని పోకపోతే చాట్రాయి మండలంలో మెజార్టీ సాధించి అవకాశాలు ఉండవని ఇది తెలుగుదేశం నాయకులు తెలుసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## అంగనవాడి కేంద్రంలో పోషణ అభయన్ వారోత్సవాలు..



ఉండి. మార్చి22. ప్రభాతవార్త : ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని బాలింతలు, గర్భిణీలు, కిషోర్ బాలికలు, సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్స్ చైతన్య, కుసుమ, జ్యోతి శ్రీ పిలుపునిచ్చారు. అంగన్వాడి కేంద్రాల్లో పోషణ అభయాన్, పక్వాడ, పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, కిషోర్ బాలికలకు పోస్ట్ కారం పై అవగాహన శుక్రవారం కల్పించారు. బలహీనత రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలను అధిగమించేందుకు పోషకాలతో కూడిన పోస్టాహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రోటీన్లతో కూడిన ఆహారాన్ని గర్భిణీలకు, బాలింతలకు, కిషోర్ బాలికలకు అందిస్తుందన్నారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాలతో కూడిన ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఆకుకూరలు చిరుధాన్యాలను ఆహారంలో ఎక్కువగా వినియోగించాలన్నారు. కిషోర్ బాలికల కు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు వస్తువులతో కూడిన విద్యాబుద్ధులు నేర్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని అందించడంతోపాటుగా విద్య, వైద్యం, పట్ల పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు అనంతలక్ష్మి, తవి టమ్మ ,రత్నం, సుబ్బలక్ష్మి, కనక లక్ష్మి, ఝాన్సీ, విజయ ,అనురాధ, అన్నపూర్ణ, జయ శ్రీ ,ఉమా, కిషోర్ బాలికలు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫారం-7, 8లను 26వ తేదీలోగా పరిష్కరించండి : ఈసి ముఖేష్ ఆదేశం



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో పెండింగ్లో ఉన్న ఫార్మ్ -7 & 8 లను ఈ నెల 26 కల్లా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. చట్ట బద్ధమైన విధానాన్ని అనుసరిస్తూ నిర్ణీత సమయంలోనే వీటిని పరిష్కరించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలుపరిచే అంశానికి సంబంధించి అన్ని జిల్లా ఎన్నికల అధికారులతో శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి హాజరయ్యారు. పోలింగ్ స్టేషన్లలో కనీస వసతులు కల్పన, అనుమతుల జారిని వేగవంతం చేయడం, సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదును సకాలంలో పరిష్కరించడం, ఎలక్ట్రానిక్ సీజన్ మేనేజ్మెంట్ సిస్టాన్ని పటిష్టంగా అమలు పరచడం తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్షించారు. సమావేశంలో డిఆర్ఓ డి.పుష్పమణి, ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ, తదితరులు పాల్గొన్నారు.

## కొమరవరం, మహాలక్ష్మి చెరువు లలో వైఎస్ఆర్సిపి సమావేశం.

అత్తిలి- మార్చి 22( ప్రభాత వార్త):తణుకు మండలం కొమరవరం, మహాలక్ష్మి చెరువు ఎర్రయ్య చెరువు గ్రామాలలో 185 ,188 ,189 ,190 బూత్ ల యందు వైఎస్ఆర్సిపి తణుకు మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు ఆధ్వర్యంలో బూత్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో బోడపాటి వీర్రాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయానికి కృషి చేయాలని, ముఖ్యమంత్రివర్యులు ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి తిరిగి తెలియజేయాలని, మంత్రి కారుమూరి చేసిన అభివృద్ధిని గుర్తుంచుకోవాలని కోరారు. 2024 ఎలక్షన్స్ లో వై ఎస్ఆర్సీపీకే ఓటు వేసి జగనన్న నే ముఖ్యమంత్రిగా గెలిపించాలని,తణుకు శాసనసభ్యులుగా కారుమూరి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కొమరవరం సర్పంచ్ కరిబండి రాజేష్ , కొమరవరం సొసైటీ అధ్యక్షులు నిమ్మకాయల సురేష్ బాబు గ్రామ నాయకులు గంటా శ్రీనివాస్ , మహాలక్ష్మి చెరువు సర్పంచ్ పాల శ్రీను , ఎర్రాయి చెరువు సర్పంచ్ సత్యనారాయణ నాయకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వైసీపీ ప్రభుత్వం
### -తోట సీతారామలక్ష్మి.

భీమవరం మార్చి 22 ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మూడు రాజధానిలలో ముఖ్య రాజధానిగా విశాఖను అభివృద్ధి చేస్తానన్న ముఖ్యమంత్రి జగన్ విశాఖను మాదకద్రవ్యాలకు కేంద్రంగా చేశారని పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి ప్రకటనలో తెలిపారు. రానున్న ఎన్నికలలో జగన్ గెలవాలని ఓటర్లకు డబ్బు చీరలు మద్యం బహుమతులతో బాటు గంజాయి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారనేందుకు సిబిఐ విచారణ సాక్ష్యం మనీ తెలిపారు.ఎన్నికలలో జగన్ గెలుపు కోసం బ్రెజిల్ కి చెందిన డ్రగ్స్ మాఫియాతో వైసిపి చేతులు కలిపిందని వైసీపీకి చెందిన కంపెనీలతో డ్రగ్స్ రవాణా చేస్తున్నారన్నారు.అంతర్జాతీయ డ్రగ్స్ కుంభకోణంలో వైసీపీ నాయకుల హస్తం ఉందని రానున్న ఎన్నికలలో విశాఖ మరియు రాష్ట్రం నుండి వైసీపీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

## మానవత్వం......



భీమవరం మార్చి 22 ప్రభాతవార్త :మానవతా సాంఘిక సేవా సంస్థ, భీమవరం మండల శాఖ ఆధ్వర్యంలో భీమవరం పట్టణానికి చెందిన గుడాల సాయి అనే చిరు వ్యాపారికి సైకిల్ అందించే కార్యక్రమం నిర్వహించారు. సర్వోదయ మండలి కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మానవతా సాంఘిక సేవ సంస్థ డైరెక్టర్ ఇందుకూరి ప్రసాదరాజు సైకిల్ అందించి మాట్లాడుతూ పేదరికంతో ఉన్న గుడాల సాయి కుటుంబ పోషణకై పాఠశాలల వద్ద తినుబండారాలు అమ్ముకుంటూ జీవిస్తున్నాడని, ఆర్థిక ఇబ్బందితో ఉన్న అతనికి సైకిల్ అందించాలని మా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అల్లు శ్రీనివాస్ కోరిన మీదట సైకిల్ అందించామని తెలిపారు. అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ కాయకష్టం చేసుకునే పేదవారికి ఎంతో కొంత సాయం చేయడం ద్వారా వారికి కొంత కష్టాలు తొలగిపోతాయని సహకరించిన అధ్యక్షులు బుద్ధరాజు వెంకటపతి రాజు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గాతల జేమ్స్, ఇందుకూరి శివాజీ వర్మలు పాల్గొన్నారు.

## ఆచంట నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం
### జగన్ రెడ్డి ఎమ్మెల్యే రంగరాజు హామీలు నెరవేర్చని ప్రభుత్వం

పెనుగొండ:- ఆచంట నియోజకవర్గం లో ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం అని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండ మండలం ములపర్రులో ప్రజల వద్దకు పితాని ఎన్నిక పాద యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో పెనుగొండలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలకు నోచుకోలేదని, అలాగే స్థానిక శాసనసభ్యులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో వైఫల్యం చెందారని అన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేసిన జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే రంగరాజు మాటలను ప్రజలు విశ్వసించారని అన్నారు. రైతులకు ధాన్యం సేకరించిన సొమ్ము నేటికీ ఖాతాల్లో జమ కాలేదని కోట్ల రూపాయలకు గాని 100 కోట్లు బ్యాంకు ఖాతాలో జమ కాలేదన్నారు ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి సంక్షేమాన్ని అమలు చేయలేనని ప్రజలకు చెప్పి చెంపలు వేసుకోవాలని అప్పుడు ప్రజలు మన్నిస్తారని అన్నారు. రాబోయేది రాష్ట్రంలో టిడిపి బిజెపి జనసేన కూటమిని అధికారంలోకి వస్తుందని కేంద్రంలో ఎన్డీఏ కూటమి విజయం అని అన్నారు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా అభివృద్ధి పరుస్తామని రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనతో ఉద్యోగాలు సృష్టిస్తామని అన్నారు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అమరావతి ఆంధ్రుల ఏకైక రాజధాని అని అన్నారు. నియోజకవర్గంలో త్రాగునీరు రహదారులు డ్రైనేజీ ఆఖరికి కనీసం ఆర్ అండ్ బి రహదారుల గుంతలు పోర్చలేని ప్రభుత్వంగా జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులు ఖాతాల్లో జమ కాలేదని మండిపడ్డారు ఈ కార్యక్రమంలోటిడిపి మండల అధ్యక్షుడు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్ సెక్రెటరీ గుత్తుల లోకేష్ కుమార్ జనసేన మండల అధ్యక్షులు కొండవీటి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి రామోజు శివప్రసాద్ జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వెంగళదాసు దానయ్య చిట్టూరి శ్రీనివాస్ ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు వెంద్ర ఏడుకొండలు క్లస్టర్ ఇంచార్జ్ మన్నె రమేష్ యూనిట్ ఇంచార్జ్ బొక్క విశ్వనాథం గ్రామ తెలుగు యువత అధ్యక్షులు వెంద్ర గణేష్ కన్వీనర్స్ దిగుమతి రామకృష్ణ సయ్యద్ అహ్మద్ అలీషా ఉటాల వెంకటేశ్వరరావు జనసేన నాయకులు మెల్ల రమేష్ బోనం నాగబాబు కైరం నాని చిక్కాల నాగబాబు కామరెడ్డి త్రిమూర్తులు సి. హెచ్. శివ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకమైన పాలన కోసం,
## వైకాపాకే ఓటెయ్యండి

పెనుమంట్ర, మార్చి-22, ప్రభాతవార్త:: పారదర్శకమైన పాలన కోసం, వైకాపాకే ఓటెయ్యాలని స్థానిక శాసనసభ్యులు, ఆచంట వైకాపా అభ్యర్థి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజుకు అన్నారు. గురువారం మండలంలోని ఓడూరు, నెలమూరు గ్రామాల్లో ఎన్నికల శంఖారామ ప్రచార పాదయాత్రలో శ్రీ రంగనాథరాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజుకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, ఆచంటలో తనను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో ఈ ఐదు సంవత్సరాలలో పారదర్శకమైన చక్కని పరిపాలన అందించమన్నారు. ఈ ఐదు సంవత్సరా ల్లో నవరత్నాల వల్ల లబ్ధి పొందిన వారు ఫ్యాను గుర్తుకు ఓటేస్తే వేస్తే మరల భారీ మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వంలో విద్యా, వైద్యం పేదల చెంతకు చేరింది అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్ల పట్టాలు ఎలాంటి అవినీతికి తావు లేకుండా మంజూరు చేస్తామన్నారు. జగన్ ప్రభుత్వం వలన లబ్ధి పొందాము అనుకుంటేనే మాకు ఓటు వేయండి అని శ్రీ రంగనాథరాజు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కర్రి గౌరి సుభాషిణి, ఎంపీపీ కర్రి వాసు రెడ్డి, అచంట నియోజకవర్గం వాలంటీర్ల కన్వీనర్ కర్రి అనురాధ జోగి రెడ్డి, వైకాపా నాయకులు బుర్ర రవి కుమార్, కుచ్చర్ల పాటి మంగతా యారు వెంకట పతి రాజు, కోయ మోహన్ రావు, నాగరాజు లక్ష్మి, వెంకట్రామ రాజు, వెలగల వెంకట రమణ, అల్లం భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై సమీక్షించిన ఆర్.ఓ .



అత్తిలి - మార్చి 22(ప్రభాత వార్త ):అత్తిలి మండల తహసీల్దార్ వారి కార్యలయం లో తణుకు రిటర్నింగ్ అధికారి బి. వెంకట రమణ ఎన్నికల ప్రవర్తన నియమావళి , సి విజిల్ యాప్, తదితర అంశములపై సమీక్ష చేశారు. ఈ సమావేశమునకు తహసీల్దార్ ఎ. తాతారావు, ఎంపీడీఓ వి వి.ఎస్ఎస్. రామారావు,అధికారులు,మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అత్తిలి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, అత్తిలి మండల పరిషత్ ప్రాథమిక స్కూల్స్ లలో పోలింగ్ స్టేషన్స్ , మధ్యాహ్న భోజన పథకం ను తణుకు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వెంకట రమణ పరిశీలించారు.

## చేనేత వర్గాలను అక్కున చేర్చుకుంటాం:ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు (పోడూరు), మార్చి-22, ప్రభాతవార్త: అధికారంలోకి రాబోయే టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో చేనేత, దళిత, రైతాంగాన్ని అక్కున చేర్చుకొని, ఆదుకుంటామని ఎమ్మెల్యే, టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టిడిపి జనసేన నాయకులతో కలిసి మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి పాదయాత్రలో భాగంగా శుక్రవారం పాలకొల్లు మండలం వాలమర్రు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో మగ్గం నేసే చేనేత వర్గాలకు విద్యుత్ 200 యూనిట్ల వరకు ఉచితంగా ఉండేదని, నూలు సబ్సిడీగా ఇచ్చేవారని తెలిపారు. తుఫాన్ సమయంలో పది రోజులు పాటు 10 కేజీలు బియ్యం ఉచితంగా అందేవని నేడు జగన్ ప్రభుత్వంలో ఏ ఒక్కటి అమలు జరగడం లేదని అన్నారు. మగ్గం ఉంటే రూ.24వేలు ఇస్తామని ప్రభుత్వం చెప్పిన నిబంధనల పేరుతో అది అమలు జరగడం లేదని తెలిపారు. దళిత వర్గాలకు సంబంధించి తన కుమారుడికి ఆపరేషన్ నిమిత్తం ఆరు లక్షల ఖర్చు అయిన ఆరోగ్యశ్రీ నుంచి ఒక్క రూపాయి కూడా రాలేదని ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. మరో మహిళ ప్రమాదవశాత్తు తన కుమారుడు చనిపోతే ఎటువంటి ఆది సహాయం అందలేదని టిడిపి అధికారంలో ఉంటేచంద్రన్న బీమా కింద రూ 5 లక్షల వరకు వచ్చేదని తెలిపిందన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి గద్ది దింపుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఉద్దరాజు రామకృష్ణంరాజు, శాల ఉదయమని కంఠ , తమ్మ నరసింహారావు, నార్ని నారాయణస్వామి, బండారు లక్ష్మీనారాయణ, అత్యంశెట్టి రామయ్య, వాస కోటేశ్వరరావు, రావూరి ఏసు బండారు ఆదిలక్ష్మి, తమ్మలక్ష్మి, పాల విజయ్ కుమారి, సేవ మిత్ర, సాధికార మిత్ర తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాకు ప్రజల బ్రహ్మరథం పడుతున్నారు :గుడాల

పాలకొల్లు (పోడూరు), మార్చి-22, ప్రభాతవార్త:: పాలకొల్లు మండలం వడ్లవారిపాలెం గ్రామంలో పాలకొల్లు వైకాపా అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామం లో ప్రజలు ఆయన బ్రహ్మరథం పడుతూ గడప గడప కు హారతులు ఇస్తు మహిళ ఆడపడుచులు ఆయన తమ మధ్యకు రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఏ సమస్య వచ్చినా వెంటనే మీ గోపన్న ఉన్నాడని ఫోన్ చేస్తే చాలు క్షణాల్లో మీకు అందుబాటులో ఉంటానని గూడాల భరోసా కల్పించారు. ప్రతి గడపలోనూ జగనన్న ప్రభుత్వం చాలా అద్భుతంగా ఉందని ప్రతి ఇంట్లోను పార్టీలకు అతీతంగా జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు, పెన్షన్లు, అమ్మఒడి , విద్యాదీవెన, జగనన్న ఆసరా నవరత్నాలు వాలంటరీ సచివాలయం వ్యవస్థ స్థాపించి ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలు అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్సి కమిషన్ మెంబెర్ చెల్లె%శీ% ఆనంద్ ప్రకాష్, మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీ చిట్టూరి కనక లక్ష్మి, ఏడుకొండలు, జడ్పీటీసీ నడపన గోవిందరాజులు నాయుడు, గుంటూరి పెద్ది రాజు, మాజీ ఏఎంసి చైర్మన్ సాల నరసయ్య, ఛాంబర్ అధ్యక్షులు గుమ్మాపు పెద్ద రాజు, గ్రామ సర్పంచ్ పెన్మత్స ఏసు రాజు, పాలకొల్లు మండలం కన్వీనర్ విపర్తి ప్రభాకర్, పాలకొల్లు మండలం గౌరవ అధ్యక్షులు మైలబతుల మైఖేల్ రాజు, పాలకొల్లు పట్టణం అధ్యక్షులు చందాక సత్తిబాబు, పోడూరు మండలం కన్వీనర్ పితాని సత్యనారాయణ పాల్గొన్నారు.

## టిడిపి నుండి వైకాపాలోకి చేరికలు



పోడూరు, మార్చి-22, ప్రభాతవార్త: ఆచంట మండలం పెనుమంచిలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మండలంలోని తూర్పు పాలెం క్యాంప్ కార్యాలయంలో ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు చేతుల మీదుగా శుక్రవారం వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కండువాలను వేసి ఆహ్వానించారు. వైకాపా తీర్థం పుచ్చుకున్న వారిలో ప్రవా వెంకట రమణారావు, మాజీ నీటి సంఘ డైరెక్టర్ నిమ్మకాయలు గంగరాజు, మాజీ బూత్ కన్వీనర్ గ్రామ రైతు సంఘం అధ్యక్షులు బర్రి సుబ్బారావు, మాజీ నవ్వారు సొసైటీ అధ్యక్షుడు నిమ్మకాయల గంగారావు, మాజీ బూత్ కన్వీనర్ ఈశ్వరరావు, వద్దనపు అశోక్, రొక్కల రవికుమార్, రొక్కల సత్య నారాయణ, రొక్కల సాంబమూర్తి, అన్నం నీడివెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## శుక్రవారం డ్రైడే పాటించడం ద్వారా వ్యాధులు దూరం....



లింగపాలెం ప్రభాతవార్త మార్చి 22 : ప్రతి శుక్రవారం గ్రైడే పాటించడం ద్వారా దోమ కాటు వ్యాధులను తరిమికొట్టవచ్చు అని ఆరోగ్య విస్తరణ అధికారి అబ్రా హుస్సేన్ పేర్కొన్నారు.మండలంలోని ప్రగడవరం, వెంకంపాలెం గ్రామాల్లో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు .ప్రతి శుక్రవారం నీటి తొట్టెలను శుభ్రపరచుకొని పొడిగా ఉంచుకోవాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు.ఫ్రైడే డ్రై డే పాటించడం ద్వారా దోమకాటు ద్వారా వచ్చే డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా ఫైలేరియా వ్యాధులనుండి రక్షణ పొందవచ్చు అన్నారు.కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లు భరత్ కుమార్, అరుణ, విష్ణుమూర్తి, నర్మదా, సునీత ఆశ కార్యకర్తలు సుజాత తదితరులు పాల్గొన్నారు

## సిఎస్ఐ చర్చిలో ప్రతిష్ట మహోత్సవం



చాట్రాయి,మార్చి22, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలోని పోలవరం గ్రామంలో పురాతన సీఎస్ఐ దేవాలయం ప్రతిష్ట దిన మహోత్సవం ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎస్ఐ కృష్ణ గోదావరి అధ్యక్ష కండ కోశాధికారి అలెగ్జాండర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో శాంతి నెలకొలవాలంటే ఏసుక్రీస్తును ప్రార్థించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ మల్లెల్లి సురేష్, డీనరీ చైర్మన్ గంటా శ్రీనివాసరావు, జగన్మోహన్ రావు పలువురు పాస్టర్లు హాజరయ్యారు చర్చి పాస్టర్ నివాసానికి సంఘస్తులు గృహం నిర్మించుకోగా ఆ గృహానికి తనవంతుగా సిఎస్ఐ సంఘం నుంచి కొంత సొమ్మును ఇప్పిస్తానని అలెగ్జాండర్ కోశాధికారి మాటిచ్చారు, చర్చి ప్రతిష్ట కార్యక్రమంలో సంగతులు సంఘ పెద్దలు యువకులు అందరూ విరివిగా పాల్గొనగా పండుగలా జరిగింది.

## గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



ముసునూరు, మార్చి22 ప్రభాతవార్త: ఏపీ ఆర్ ఈ ఐ (ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ, గుంటూరులోనే కొరిటిపాడు కేంద్రంగా) గురుకులాల్లో ప్రవేశం పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ముసునూరు పాఠశాల ప్రిన్సిపాల్ కొండబత్తుల ప్రవీణ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మార్చి 31వ తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న బాల బాలికలు ఐదో తరగతిలో ప్రవేశం పొందేందుకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఏపీ . ఆర్. జెసి కళాశాలలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా ముసునూరు, నిమ్మకూరు, పులిగడ్డ, ఏలూరు జిల్లాలోని నాగిరెడ్డి గూడెం, అప్పలరాజు గూడెం పాఠశాలల్లో నిబంధన మేరకు ప్రవేశం పొందవచ్చు అన్నారు. వివరాల కొరకు సెల్ నెంబర్ 8712625032 కు సంప్రదించాలన్నారు. ఏప్రిల్ 25వ తేదీన ఐదో తరగతి విద్యార్థులకు జిల్లా కేంద్రాలలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, ఇంటర్మీడియట్లో చేరే విద్యార్థులకు మధ్యాహ్నం 2. 30 నుంచి సాయంత్రం 5. గంటల వరకు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.

## రవాణా రంగ కార్మికుల హక్కులకై ఉద్యమించిన కిరణ్



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఆటో మోటార్ రవాణా రంగ కార్మికుల హక్కుల కోసం ఉద్యమించిన కిరణ్కు ఇఫ్టూ జిల్లా కమిటి విప్లవ జోహార్చుల అర్పిస్తుందని కేవీ.రమణ అన్నారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం ధర్మన్న స్మారక భవనంలో కిరణ్ చిత్రపటానికి న్యాయవాది ఉద్దండం ఏసుబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కే.వీ.రమణ మాట్లాడుతూ గత 35 ఏళ్ళ నుంచి కార్మిక హక్కుల రక్షణ కోసం ప్రధానంగా ఆటో రంగ కార్మికుల జీవన భృతి పెరగాలని అనేక ఆందోళనలో కిరణ్ పాల్గొన్నారని గుర్తు చేశారు. చిన్న వయస్సులోనే కేన్సర్ బారిన పడి కిరణ్ మృతి చెందడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు తమ్మ సోమలింగ మల్లిఖార్జునరావు, ముప్పిడి అబ్బులు, గంపల వెంకటేష్, పీవోడబ్ల్యు నాయకురాలు కే.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇందుపల్లి సత్య ప్రకాష్



నూజివీడు, మార్చి22 ప్రభాతవార్త: ప్రతిష్టాత్మకంగా శుక్రవారం జరిగిన నూజివీడు బార్ అసోసియేషన్ ఎన్నికలలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా ప్రముఖ న్యాయవాది ఇందుపల్లి సత్య ప్రకాష్ ఎన్నికైనారు. కార్యదర్శి గా మడుపల్లి మధురవి శంకర్ లు గెలుపొందారు.మిగిలిన వారిలో ఉపాధ్యక్షులు గా మల్లవల్లి రమేష్, జాయింట్ సెక్రటరీ గా అక్కినేని రమాకుమారి , కోశాధికారిగా బసవరాజు ఫణి కుమార్, లైబ్రేరియన్ గా దుర్గారావు ,మహిళా ప్రతినిధిగా నందూరి పద్మాంజలి ఒకే నామినేషన్లు బరిలో మిగలడం తో ఏకగ్రీవం గా ఎంపిక చేయడం జరిగినట్లు సత్య ప్రకాష్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ ను పట్టణంలో పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బసవరాజు ఫణి , ఎన్నికల అధికారిగా బోగోలు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జనసేన - టీడీపీల ఉంగుటూరు మండల స్థాయి సమావేశం

నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం నారాయణపురం క్యాంపు కార్యాలయంలో జనసేన - టీడీపీ పార్టీల ఉంగుటూరు మండల స్థాయి సమావేశం జనసేన-తెలుగుదేశం, బీజేపీ పార్టీల కూటమి అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు గార్ల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ జనసేన - టీడీపీ- బీజేపీ పార్టీల కార్యకర్తలు సమన్వయంగా పని చెయ్యాలని,వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ మనందరి లక్ష్యం అని తెలిపారు. అనంతరం గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ కూటమి అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు కీ మద్దతు ఇవ్వవలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన -టీడీపీ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశ అభ్యర్థికి పాదయాత్రకు సంఘీభావం


నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియో జకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి.అభ్యర్థి.మద్దిపాటి వెంకట రాజు.గౌరీపట్నం నుండి ద్వారకాతిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు. గత మూడు రోజులుగా. చేయుచున్న పాదయాత్రకూ.ఈరోజు ఉదయం.అనంతపల్లి నుండి బయలుదేరిన పాదయాత్రకు.సంఘీభావం తెలియజేసి. మద్దిపాటి వెంకట రాజుకి సాలువ కప్పి పూలదండతో సత్కరించిన. ఉంగుటూరు తెలుగుదేశం పార్టీ ఎస్సీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చే కూరి ఆశీర్వాదం. గంటా యువరాజు. బి రత్నం రాజు తాడిగడప సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పేరుపాలెం సౌత్ గ్రామంలో జనసేనపార్టీలోకి భారీ చేరిక బోమ్మిడి



మొగల్తూరు మార్చి 22 ప్రభాతవార్త :రాష్ట్ర జనసేన పార్టీ అధినేత కోణిదల పవన్ కాళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలను చూసి మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామానికి చెందిన సుమారు 250 మందివివిధ పార్టీలకు చెందిన వారు శుక్రవారం నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బోమ్మిడి నాయకర్ ఆద్వర్యంలో జనసేన పార్టీలో చేశారు వారికి నాయకర్ ముందుగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారుఅంబేడ్కర్ కాలనీకి చెందిన ఎస్సీ సామాజికవర్గ సోదరులు పాలపర్తి వెంకటేశ్వరరావు, కత్తిమండ నాగేశ్వరరావు, నల్లి రమేష్, నల్లి రాజు, నల్లి వెంకటరావు, పిడకల చిన్న, నల్లి శ్రీను, నలగంగుల కాశీరావు, నలగంగుల శ్రీను, పాలపర్తి రవి, పాలపర్తి శ్రీను, నల్లి పాల్, నల్లి పాని, పాలపర్తి రాజేష్, నలగంగుల పెద్దిరాజు, కొల్లాబత్తుల చిట్టిబాబు, నలగంగుల ఏడుకొండలు, పిడకల నాగపండు, పిడకల ఏసు, పిడకల జాన్, నల్లి విక్కి, నల్లి నాగపండు, కొల్లాబత్తుల అన్వేష్, కత్తిమండ రాణి, కత్తిమండ అన్వేషమ్మ, కొల్లాబత్తుల మరియమ్మ, పిడకాల సరోజినీ, పిడకాల బేబీ, పాలపర్తి పార్వతి, నల్లి కొండ, నలగంగుల లక్ష్మీకాంతం, నలగంగుల పుష్ప, నలగంగుల సుధ, బూసి మేరీ, పిడకాల కమలమ్మ మరియు వారి వర్ధనపు ప్రసాద్ ఆధ్వర్యంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ రాబోయే ఎన్నికల్లో ఎన్డిఏ కూటమి విజయానికి కృషి చెయ్యాలి అని కోరారు ఈ కార్యక్రమంలో బందెల రవీంద్ర, వనమాలి శ్రీను, కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు, కుసుమ కిరణ్, గూడపాటి శ్రీకాంత్, నల్లి నాగరాజు, కప్పల నిఖిల్, నల్లి బుల్లిరాజు, వర్ధనపు పండు, పాకెర్ల కిరణ్, బళ్ల బాబులు, ఓసూరి రాంబాబు, బళ్ల సూరిబాబు, తోట వెంకటేష్, గుణ్ణం నరేష్, పాలపర్తి కోటేశ్వరరావు, యర్రంశెట్టి మధు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు

## ఘనంగా పొన్నవాహనోత్సవం



అత్తిలి – మార్చి 22( ప్రభాత వార్త ): అత్తిలి మండలం బల్లిపాడు మదన గోపాల స్వామి వారి కల్యాణోత్సవం సందర్భంగా పొన్న వాహనోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. నిర్వహించారు. వివిధ పుష్పాలతో అందంగా అలంకరించిన పొన్న వాహనాన్ని వాహనాన్ని బ్యాండు వాయిద్యాలతో ఊరేగింపు ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ఎత్తున బాణాసంచా కాల్చారు. బాణాసంచా కలుపును తిలకించడానికి వేలాదిమంది వివిధ ప్రాంతాలనుండి తరలి వచ్చారు.


## తెలుగు దేశ అభ్యర్థికి పాదయాత్రకు సంఘీభావం

నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియో జకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి. అభ్యర్థి. మద్దిపాటి వెంకట రాజు. గౌరీపట్నం నుండి ద్వారకాతిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు. గత మూడు రోజులుగా. చేయుచున్న పాదయాత్రకూ. ఈరోజు ఉదయం. అనంతపల్లి నుండి బయలుదేరిన పాదయాత్రకు. సంఘీభావం తెలియజేసి. మద్దిపాటి వెంకట రాజుకి సాలువ కప్పి పూలదండతో సత్కరించిన. ఉంగుటూరు తెలుగుదేశం పార్టీ ఎస్సీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చే కూరి ఆశీర్వాదం. గంటా యువరాజు. బి రత్నం రాజు తాడిగడప సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలి డీఎస్పీ లక్ష్మయ్య

ఆగిరిపల్లి మార్చి 22 ప్రభాకర్: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల నియమావళి పై సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నూజివీడు డి.ఎస్.పి లక్ష్మయ్య అధికారులకు ఎన్నికలు విధులు గురించి వివరించారు. ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చర్యలు చేపట్టాలన్నారు. సీఐ రామకృష్ణ మాట్లాడుతూ ఆర్టికల్ 24 నుండి 29 వరకు ఎన్నికల నియమావళి గురించి పొందుపరచబడినదని, మండలంలోని ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ఎన్నికల పరిధిలోకి వస్తారని ఉద్యోగులు రూల్స్ అతిక్రమిస్తే మోడల్ కోట్ ఆఫ్ కాంటాక్ట్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎండిఓ శామ్యూల్ తాసిల్దార్ మృత్యుంజయరా మహిళా పోలీసులు మహిళా పోలీసులు వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు తదితరు అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పీఎం మోడీతోనే సాధ్యం : ఎంఎస్పి అధ్యక్షుడు రమేష్



ప్రభాతవార్త–ఏలూరు : ఎస్సీ వర్గీకరణ పిఎం నరేంద్ర మోడీ వల్లే సాధ్యమని, వర్గీకరణ అంశానికి అనుకూలంగా ఉన్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కందుల రమేష్ అన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి కూటమి విజయమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కన్నా దళిత జాతి ప్రయోజనాలు ముఖ్యమని రమేష్ తెలియజేశారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సమావేశం శుక్రవారం ఏలూరు నగరంలోని లంకపేట ప్రాంతంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కందుల రమేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్విరామంగా పోరాటం చేస్తున్నామని, వర్గీకరణకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా కూడా సహకరించలేదన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వం అమలు చేసిన 26 రకాల రుణాలను సైతం జగన్మోహన్ రెడ్డి రద్దుచేసి దళితులకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ప్రపంచవ్యాప్తంగా గౌరవిస్తున్నప్పటికీ సీఎం జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విదేశీ విద్య పేరును మార్చి జగనన్న విదేశీ విద్య పేరు పెట్టి అవమానించారన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. దళితులను విద్య, ఉద్యోగ, రాజకీయపరంగా జగన్ ప్రభుత్వం అరగదొక్కిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణపై నోరు విప్పని జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మాదిగలు అందరం కలిసి ఓడిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తనగాల శేఖర్, చౌటపల్లి విజయ, విస్సన్నపల్లి సిద్దు, నమ్మిన లక్ష్మి, కొత్తపల్లి మురళి, తాళ్లూరి నాగేంద్రబాబు, కొలికిపాము రామకృష్ణ, మద్దాల తిరుపతిరావు, ముల్లపూడి సుమన్, కొలికిపాము హైమ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం ఎన్నికల నియమా వళ్ళని అనుసరించి వాహనాలను తనిఖీ చేస్తున్న నిడమర్రు ఎస్సై ఐ. శ్రీను నిడమర్రు కాలనీ ఆర్ అండ్ బి రహదారిపై వాహనాలను తనిఖీలు భాగంగా రహదారిపై వెళ్లే వాహనాలను తనిఖీలు చేయడం జరిగింది పోలీసు బృందంతో

## ఎన్నికల నియమావళిపై సమీక్ష




ఆచంట(పోడూరు), మార్చి–22, ప్రభాతవార్త: ఆచంట నియోజక వర్గంలో అందరూ యంపిడివో, తహసిల్దార్ లకు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీం హెడ్స్ కు, పంచాయితీ కార్యదర్శులకు గ్రామ రెవిన్యూ అధికారులకు, మహిళ పోలీస్ లకు గూగుల్ మీట్ ద్వారా సి–విజిల్ మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ గురించి ఆచంట ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్వామి నాయుడు శుక్రవారం రివ్యూ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిజిల్ యాప్ నిర్వహణకు కేటాయించిన అధికారులు 24 గంటలు గ్రామములో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎన్నికలలో ప్రచారం చేయు అభ్యర్థులకు మరియు ఇంటింటి ప్రచారంలో పాల్గొనే ప్రజా ప్రతినిధులకు, సింగల్ విండో పద్దతిలో 19 రకాల అనుమతులు సువిధ పోర్టల్ ద్వారా మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం ఆయన మండలం లోని ఆచంట వేమవరం, పెనుమంచిలి లోని పోలింగ్ స్టేషన్లు ఆచంట తహసిల్దార్ తో కలసి అక్కడి మౌళిక సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎన్నికల అధికార యంత్రాంగం ఉన్నారు.

## కలవపూడిలో ఇంటింటికి శివన్న



కాళ్ల మార్చి 22 (ప్రభాతవార్త) : పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే తన ఆశయమని ఉండి మాజీ శాసనసభ్యులు వేటుకూరి వెంకట శివరామరాజు( కలవపూడి శివ)అన్నారు. మండలంలోని కల్వపూడి శివారు మామిడిపూడిలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజల అందరితో మమేకమై, మాటమంతి కలుపుకొని, ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలతో 20 సంవత్సరాల విడదియారాని సంబంధం ఉన్నదని, ఇక్కడి ప్రజల కష్ట నష్టాలు తనకు తెలుసునని శివ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానన్నారు . తను తండ్రి వేటుకూరి వెంకట సుబ్బరాజు రైతుల పక్షపాతి, పేదల పక్షపాతి అన్నారు. ఈ ప్రాంతం శివారు ప్రాంతం కావడంతో తాగునీరు సాగునీరుకి ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. వారి కష్టాలు తీర్చడానికి తమ కుటుంబీకులు ఎంతో కష్టపడ్డారన్నారు. పూర్వం వ్యవసాయంచేయడానికి రైతులు ఎన్నో ఇబ్బందులుపడే వారని తర్వాత క్రమంలో ఆక్వారంగ%శీ% అభివృద్ధి చెందడంతో ఆక్వా హబ్ గా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేములపల్లి సింగగుడెం గ్రామాల్లో వైసీపీ ఎంపీ అభ్యర్థి ఖమ్మం విజయరాజు మేము సిద్ధం మా బూతు సిద్ధం



లింగపాలెం ప్రభాతవార్త మార్చి 22:లింగపాలెం మండలం,వేములపల్లి సింగగూడెంలో మండల పార్టీ అధ్యక్షులు కొఠారు మోహన్ రావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మేము సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ వై.సి.పి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పార్టీ శ్రేణులు, మహిళలు నీరాజనాలు పలుకుతూ విజయరాజు గారికి స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్ళి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. అనంతరం విజయరాజు గారు మీడియాతో మాట్లాడుతూ... రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే సంక్షేమ పథకాలు అన్ని అమలు అవుతాయని పేద మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ లేబర్ బోర్డ్ వైస్ చైర్మన్ దయాల నవీన్ బాబు వైస్ ఎంపీపీ మట్ట సురేష్ వై.సి.పి నాయకులు, రంగాపురం సొసైటీ చైర్మన్ పర్సన్ రెడ్డిన శ్రీను కాంగ్రెస్పార్టీ నాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు ఈనుగంటి. సతీష్ బాబ షేక కాకాని, లింగపాలెం మండల సచివాలయాల కన్వీనర్అన్నపనే ని శాంతారావు కోటగిరి చిన్నబాబు కోటగిరి హరీష్ చల్లగుళ్ల రాంబాబు కలకొండ పురుషోత్తం బోగోలు సర్పంచ్ తాడేపల్లి శాంతారావు కొప్పుల వెంకటేశ్వరరావు ఎంపీటీసీ టు కర్లపూడి ఝాన్సీ ఆనంద్ అభిమానులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్..



భీమవరం మార్చి 22 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ విప్, సిట్టింగ్ ఎమ్మెల్యే, వైసిపి అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టారు. ముందుగా వినాయకుడిని, మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అక్కడనుండి వేలాది మంది నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మావుళ్ళమ్మ గుడి నుండి పోలీసు బొమ్మ సెంటర్ మీదుగా ఇండియన్ బ్యాంకు రోడ్డుకు చేరుకుని, అక్కడి నుండి వెంకటేశ్వర స్వామి గుడి, మారుతి టాకీస్ వద్ద ఆంజనేయస్వామి గుడి, వినాయకుడి గుడి వరకు ఆయన పాదయాత్ర చేసి ఎన్నికల ప్రచారం జరిపారు. ఇంటింటికి, షాప్ షాప్ కి వెళ్లి మరీ ఓట్లు అడిగారు. ఎమ్మెల్యేగా ఒక ఓటు తనకు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు మరొక ఓటు చొప్పున రెండు ఓట్లు వేయాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 2004 నుండి 2009 వరకు భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగింది అన్నారు. అలాగే 2019 నుండి నేటి వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానని అన్నారు. నాడు నేడు కూడా భీమవరం నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులు ల్యాండ్ మార్కులు ప్రజలకు కనిపిస్తున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను కూడా అమలు చేయడంతో పాటుగా ఆనాటి ఎన్నికలలో ఇవ్వని హామీలను కూడా ప్రజల సంక్షేమం కోసం అమలు చేశారని తెలిపారు. రెండేళ్ల పాటు కరోనా సమయంలో కూడా ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత దేశంలో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే ఉందని అన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా నవరత్న పథకాలను అందించడం జరిగిందన్నారు. అయితే ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఏదో విధంగా గద్దె దింపడానికి చంద్రబాబు కూటమి గుంపు గుంపులుగా వస్తుందని అన్నారు. ప్రతిపక్షం ఒంటరిగా పోటీ చేస్తే ఆత్మహత్యే శరణ్యమని, జగన్ ఎదుర్కోలేకనే గుంపులుగా వస్తున్నారని ఆయన విమర్శించారు. నావల్ల మీకు మేలు జరిగితేనే ఓటు వేయండని ప్రజలను ధైర్యంగా కోరుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, భీమవరంలో తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా ఉమాబాలను నెగ్గించడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కదం తొక్కారని అన్నారు. ప్రతిపక్షానికి ఓటమి భయం పట్టుకుందని, ఎవరు ఎన్ని విధాలుగా వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మీ ఇంటిలో ఒకడిగా మీ ముందుకు వస్తున్నానని, మీరంతా నన్ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, డాక్టర్ వేగిరాజు రామకృష్ణంరాజు, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమా బాల నియోజవర్గంలోని ప్రజా ప్రతినిధులు ,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాలేజీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం ర్యాలీ.




భీమవరం టౌన్ మార్చి 22 ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా భీమవరం లోని బివి రాజు కళాశాలలో ప్రపంచ జల దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అధికారు లు కళాశాల ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ కలసి ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో సేవ్ వాటర్ సేవ్ లైఫ్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ కార్యకర్తలకు నీటి యొక్క ఉపయోగం ప్రాముఖ్యత గూర్చి వివరించారు. ఈరోజు మనం కాపాడుకునే బొట్టు బొట్టు నీరే రేపటి తరానికి జీవన ఆధారమవుతుందని వివరించారు. నీటి ఉపయోగం పట్ల బాధ్యతగా తమ వంతు కృషిని నిర్వహించాలని సూచించారు. మరియు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఎన్ఎస్ఎస్ విభాగాలను పాల్గొన్నందుకు కార్యకర్తలను ప్రశంసించారు.

## పంట మురుగు కాలువల పనులను యధావిధిగా కొనసాగించాలి.



భీమవరం టౌన్ మార్చి 22 ప్రభాతవార్త : మార్చి ఏప్రిల్ నెలలో కూలీలకు ఉపాధి కల్పిస్తున్న పంట మురుగు కాలువల పనులను యధావిధిగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ ఉపాధ్యక్షులు కౌరు పెద్దిరాజు సహాయ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్ర రావులు కోరారు. ఉపాధి హామీ పనులలో పంట కాలువలు మురుగు కాలవలలో పనులు చేయించొద్దని పై అధికారుల ఆదేశాలు వచ్చాయని క్రింది స్థాయి సిబ్బంది కూలీలకు పనులు కల్పించ పోవడంతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకత్వం లిజిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్ నులి కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఈ సమస్యను డ్వామా పీ డీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా సత్యనారాయణ పెద్దిరాజు వీరభద్రం మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో ముఖ్యంగా పంట కాలువలు మురుగు కాలువల్లో ఎక్కువ పనిదినాలు కల్పిస్తాయని ఇతర ప్రాంతాల వలె చెరువు పనులు ఇక్కడ ఉండవని అన్నారు ప్రతి సంవత్సరం మార్చి నెలలో ముమ్మరంగా పనులు జరిగేవని ఈ సంవత్సరం ఈ నిర్ణయం వల్ల పనులు సక్రమంగా గ్రామాల్లో చూపడం లేదని తెలిపారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు ప్రభుత్వం దృష్టికి ఇక్కడ వాస్తవ పరిస్థితులను తీసుకెళ్లి బడ్జెట్లో నిధులు పెంచి ఎక్కువ రోజులు పని దినాలు కనీస వేతనం అందించే చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు.

## ఓటు వేటువేసి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలి



భీమవరం మార్చి 22 ప్రభాతవార్త : ఓటు వేటువేసి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని,ఓటు వేయకపోవడం కూడా నేరమని మ్యాజిక్ స్టార్ బోస్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో అడ్డ వంతెన దగ్గర కాటన్ పార్క్ లో ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యతపై సదస్సు నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ వేగేశ్న వెంకట కృష్ణంరాజు (మహాదేవపట్నం), మంతెన సత్యనారాయణ రాజు (కలవపూడి), ముదుండి వెంకట రాజు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిప ప్రతి పౌరుడు ఓటు నమోదు చేసుకోవాలని స్వచ్ఛందంగా ఓటు వేటువేసి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ గాంధి ఆదేశాల మేరకు ఈ అవగాహనా కార్యక్రమాలు, స్వచ్ఛంధ సంస్థలతో కలిసి నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్య పరిరక్షణకు వజ్రాయుధం లాంటిదని చాలా మంది నిర్లక్ష్యంతో ఓటు వేయటం లేదని అన్నారు. మన జిల్లాలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో గొట్టుముక్కల కాశీ విశ్వనాథ రాజు, కే రాఘు నాగరాజు, రామ నందం, కే చాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## 3 శాతం మాత్రమే నీరు ఉపయోగం

### - సంస్కార్ స్కూల్లో ప్రపంచ జల దినోత్సవం



భీమవరం టౌన్ మార్చి 22 ప్రభాతవార్త : ఎన్నో జల వనరులు ఉన్నప్పటికీ 3 శాతం మాత్రమే నీటిని ఉపయోగించుకుంటున్నామని, మిగిలిన జలం ఉప్పు నీటిగానే నసముద్రంలోకి పోతుందని పర్యావరణ శాస్త్రవేత్త యూత్ హాస్టల్స్ నాయకులు డాక్టర్ మట్లపూడి సత్యనారయణ అన్నారు. స్థానిక సంస్కార్ స్కూల్లో శ్రీవిజ్ఞానవేదిక, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. సత్యనారయణ మాట్లాడుతూ చాలా చోట్ల జల ఇబ్బంది కూడా ఉందని, జలాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని, జలం కూడా పర్యావరణం అవుతుందని అన్నారు. ప్రిన్సిపల్ ఎ సత్యవతి మాట్లాడుతూ త్రాగునీరు మానవ ఆరోగ్యానికి, శ్రేయస్సుకు చాలా అవసరం, పోషకాహారం, గాలి, మానవ జాతికి ప్రాథమిక జీవనోపాధిని అందిస్తుందన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఇవి లేకుండా మనిషి జీవించడం అసాధ్యమని, మంచినీటి విషయానికి వస్తే, గ్రహం మొత్తం వైశాల్యంలో కొద్ది భాగం మాత్రమే మానవ ఉపయోగానికి అనుకూలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వి కుమారి, కే కుమారి, ఎస్ కే చాన్ భాషా విద్యార్థులు పాల్గొన్నారు.

## విదేశాలు కు వద్దు.. భారత్ లోనే స్టార్టప్ లు పెట్టండి!



భీమవరం మార్చి 22 ప్రభాతవార్త :సాంకేతిక నిపుణులు తమ పరిజ్ఞానంతో స్వదేశంలోనే స్టార్టప్ లు ఏర్పాటు చేయాలని ప్రముఖ సాఫ్ట్వేర్ రంగ నిపుణులు ఆటో డిట్ కో ఫౌండర్ ఎస్ ఆర్ కె ఆర్ పూర్వ విద్యార్థి అల్లూరి పృథ్వీరాజ్ పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐ ఎస్ టి ఈ) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిపుణ 24 పేరిట జరిగే జాతీయస్థాయి విద్యార్థి సింపోజియం కు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ఐ ఎస్ టి ఈ ఫ్యాకల్టీ అడ్వైజర్ ఎస్ రామ్ గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఇండియాలో స్టార్టప్పులు ఏర్పాటు చేస్తే వాటికి మంచి ఆదరణ ఉందని , ప్రభుత్వాలు చేయూతనివ్వడంతోపాటు మార్కెటింగ్ సదుపాయాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయని దీనిని ప్రతి టెక్నో క్రాట్ గమనించాలని ఆయన సూచించారు. టెక్నాలజీ వేగంగా ప్రగతి చెందుతుందని విద్యార్థులు దానిని అందుకునేందుకు ఇంగ్లీష్ ప్రావీణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ స్వయంగా అభివృద్ధి చేసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి అల్లూరి పృథ్వీరాజ్ ఎంతో డిమాండ్ ఉన్న విదేశాలకు వెళ్లకుండా స్వదేశంలోనే స్టార్టర్ ప్రారంభించడమే కాకుండా తమ కళాశాలకు చెందిన కొంతమంది విద్యార్థులకు కూడా ఉపాధి కల్పిస్తున్నారని నేటి విద్యార్థులు అయినను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఐ ఎస్ టి ఈ వంటి టెక్నికల్ బాడీలలో పనిచేసిన విద్యార్థులు చదువు ముగిసిన తర్వాత అత్యధికులు స్టార్టప్లు వైపు మొగ్గు చూపటం అభినందనీయం అన్నారు. ఐ ఎస్ టి ఈ ఫ్యాకల్టీ అడ్వైజర్ ఎస్ రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సింపోజియం కు దక్షిణ భారతదేశంలో పలు ఇంజనీరింగ్ కళాశాల నుండి విద్యార్థి బృందాలు వచ్చి పాల్గొంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఐ ఎస్ టి ఈ విద్యార్థి విభాగం చైర్మన్ ఎన్ శశాంక్, వైస్ చైర్మన్ శశి చందన్, స్టూడెంట్ కౌన్సిలర్ పి .రూప్ చంద్ సెక్రటరీ పి శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ బి కళ్యాణ్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు

# చెమటలో చర్మరక్షణ



అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. వేడి, చెమటకు చర్మంపై మొటిమలు, మచ్చలు.. ఇబ్బంది పెడతాయి. వీటికి వాయుకాలుష్యం, ఒత్తిడి, ఆహారపుటలవాట్లు తోడై.. ముడతలు, నల్లటి వలయాలు, నిస్తేజమైన చర్మం మిమ్మల్ని కలవర పెట్టొచ్చు. ఈ సమస్యల్ని పరిష్కరించడానికి ఐస్‌క్యూబ్స్‌తో ఆ ప్రదేశంలో మర్దన చేస్తే సత్వర ఉపశమనం లభిస్తుంది. చర్మం కాంతిమంతంగానూ మెరుస్తుంది.

- ఐస్‌ట్రేలక్ష టొమాటో, కలబంద గుజ్జు, దోసకాయ రసం, గ్రీన్‌టీ, కాఫీ, రోజ్‌వాటర్ వంటి పదార్థాలను ఫ్రీజ్ చేసి ముఖానికి మృదవువుగా వలయాకార పద్ధతిలో మర్దన చేయాలి.
- ఒకవేళ మీ చర్మం సున్నితంగా ఉంటే నేరుగా కాకుండా ఈ ఐస్‌క్యూబ్స్‌ని మెత్తని క్లాత్ లేదా టిష్యూలో చుట్టి రుద్దాలి. ఇది కోల్‌నడ కంప్రెస్ట్‌గా పనిచేస్తుంది.
- జిడ్డు చర్మం ఉన్న కొంతమందిలో ముఖంపై ఉండే రంధ్రాలు పెద్దగా కనిపిస్తుంటాయి. వీటిలో దుమ్మూ, ధూళి చేరతాయి. వీటిని తొలగించడానికి ఐస్‌క్యూబ్స్ బాగా ఉపయోగపడ తాయి. ఇవి రంధ్రాల్లో పేరుకున్న మురికీ, మలినాలను తొలగించి శుభ్రం చేస్తాయి. మంచు ముక్కలతో షేషియల్ చేస్తే క్రమంగా రంధ్రాల పరిమాణం తగ్గి చిననవిగా కనిపిస్తాయి.
- ఐస్‌క్యూబ్స్‌తో మసాజ్ చేయడం వల్ల ఆ ప్రాంతంలో రక్త ప్రసరణ జరిగి ముఖానికి ఆక్సిజన్ అంది ఆరోగ్యకరమైఉన మెరుపు సంతరించుకుంటుంది. ఒత్తిడి వల్ల ఏర్పడే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మంబిగుతుగా మారుతుంది.
- మేకప్ వేసుకునే ముందు ఈ ఐస్‌క్యూబ్‌తో మర్దన చేసి తరువాత ప్రైమర్‌ను వేస్తేజిడ్డుతత్వం అదుపులో ఉంటుంది. అలంకరణ ఎక్కువ సేపు తాజాగా ఉంటుంది... □

# విజయకెరటాల ఏక్తా కపూర్..



**ఆ అవార్డును అందుకున్న తొలి భారతీయురాలు.. భారతీయ టెలివిజన్ రంగాన్ని మహారాణిలా ఏలుతున్న ఏక్తా కపూర్ చరిత్ర సృష్టించింది. అమెరికా వెలుపల వివిధ దేశాల్లోని టెలివిజన్ కంటెంట్ నుంచి ఎంచి ఇచ్చే ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డ్సులో ఆమెను 'డైరెక్టరేట్ అవార్డ్' వరించింది. ఆ అవార్డు అదుకున్న తొలి భారతీయురాలు ఏక్తా.**

ఏక్తా కపూర్ (48)కు ముందు అభినందనలు చెప్పాలి. టెలివిజన్ రంగంలో సుదీర్ఘకాలం నిలిచినందుకు, ఢక్కామొక్కీలు తిని విజయం సాధించినందుకు, వేల మందికి ఉపాధి కల్పించినందుకు, టెలివిజన్ చానల్స్ ప్రైమ్‌టైమ్‌ను ఏదో ఒక కాలక్షేపంతో నింపినందుకు, ఇంకా కొనసాగుతున్నందుకు, ఇప్పటివరకూ ఆమె 17,000 గంటల టెలివిజన్ కంటెంట్‌ను ప్రొడ్యూస్ చేసిందంటే దాని వెనుక శ్రమను, ప్యాషన్‌ను, వ్యాపార శ్రద్ధను అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు. 45 సినిమాలను కూడా ఆమె ప్రొడ్యూస్ చేసింది. వ్యాపార ఎత్తుగడల్లో భాగంగా నాసిరకం/సరసమైన కంటెంట్‌ను తయారు చేసి విమర్శలు ఎదుర్కొన్నా అన్ని రకాల జానర్స్‌లో కంటెంట్ తయారు చేస్తాను. దేనికి తగ్గ ప్రేక్షకులు దానికి ఉంటారు అనే ధోరణిలో ముందుకు దూసుకుపోతోందామె. అందుకే ఆమె కృషికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది.

**అంతర్జాతీయ గుర్తింపు..** అమెరికాలోని ఇంటర్నేషనల్ అకాడెమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ప్రతి సంవత్సరం అమెరికా బయటి దేశాలలో టెలివిజన్ రంగంలో విశేష కృషి చేసిన వారికి ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డులను బహుకరిస్తుంది. ఇవి టెలివిజన్ ఆస్కార్స్ లాంటివి. ఈ అవార్డులు భారతీయులకు వరించడం తక్కువ వివిధ కేటగిరీల్లో ఇచ్చే ఈ అవార్డుల్లో విశిష్టమైన డైరెక్టరేట్ అవార్డును ఈ సంవత్సరానికి ఏక్తా కపూర్‌కు ఇచ్చారు. ఈ అవార్డు అందుకున్న ఏక్తా ఈ అవార్డు నా మాతృ దేశం కోసం అంటూ భవోద్వేగానికి గురైంది.

**విభిన్న వ్యక్తిత్వం....**
ఏక్తా కపూర్ టెలివిజన్ రంగంలో (1995) అడుగు పెట్టే సమయానికి అదంతా పురుష ప్రపంచం. తండ్రి జితేంద్ర (నటుడు) దగ్గర 50 లక్షలు తీసుకొని బాలాజీ టెలి ఫిల్మ్స్' కింద కొన్ని పైలట్ ప్రాజెక్ట్స్ తీస్తే అన్నీ రిజెక్ట్ అయ్యాయి. దాంతో 50 లక్షలూ వృథా అయ్యా యి. ఆ తర్వాత ఆమె మానో యా మనో, 'హమ్ పాంచ్' సీరియల్స్‌తో హిట్స్ మొదలుపెట్టింది. 2000 సంవత్సరంలో 'కె' అక్షరం సెంటిమెంట్‌తో మొదలెట్టిన 'క్యూంకి సాస్‌భీ కభీ బహుథీ' టెలివిజన్ చరిత్రను తిరగరాసింది. ఇది పొందినంత టిఆర్‌పి మరే సీరియల్ పొందలేదు. కహానీ ఘర్ ఘర్ కీ, పవిత్ర రిష్తా, కుంకుమ భాగ్య లాంటి 134 సీరియల్స్ ఇప్పటి వరకూ తీసింది. పెద్ద పెద్ద సెట్లు, మహిళా పాత్రదారులకు ఖరీదైన చీరలు, ఆభరణాలు, కుటుంబ రాజకీయాలు ఇవన్నీ ఏక్తా మొదలుపెట్టి మొత్తం దేశంలో అదే ట్రెండ్ ఫాలో అయ్యేలా చేసింది.

**సరోగసీ ద్వారా ...**
ఏక్తా వివాహం చేసుకోలేదు. కాని 2019లో సరోగసి ద్వారా కుమారుడికి జన్మనిచ్చింది. కొడుక్కి తండ్రి పేరు 'రవి కపూర్' అని పెట్టుకుంది. అవార్డు వేదిక మీద ఏక్తామాట్లాడుతూ 'మా నాన్నకు, నేనిక్కడ ఉంటే నా కొడుకు కోసం బేబీ సిట్టింగ్ చేస్తున్న మా అన్నయ్య తుషార్‌కపూర్‌కు కృతజ్ఞతలు అంది ప్రస్తుతం సొంత ఓటిటి ప్లాట్‌ఫామ్ ఆల్ట్ బాలాజీ కోసం ఏక్తా ఎక్కువగా కంటెంట్‌ను తయారు చేస్తోంది. □

# ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఊదారంగు





అమ్మాయిలకు ఇష్టమైన కలర్ అనగానే పింక్ అని చెప్పేస్తారు. కానీ ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో మహిళలు సాధించిన విజయాలకు సంకేతంగా ముచ్చటగా మూడు రంగుల్ని ఎంపికచేసింది ఐక్యరాజ్యసమితి. స్త్రీల స్వచ్ఛమైన మనసుకు తెలుపు రంగునీ, ఆశావాద దృక్పథానికి ఆకుపచ్చనీ, స్త్రీల వ్యక్తిత్వాన్నీ గౌరవాన్నీ పోరాటాన్నీ ప్రతిబింబించేలా ఊదానీ ఎంపిక చేశారట. ఈ రంగులన్నీ 1908లో బ్రిటన్‌లోని విమెన్స్ సోషల్ అండ్ పొలిటికల్ యూనియన్ జరుపుతోన్న ఉద్యమం నుంచే పుట్టుకొచ్చాయి. సమానత్వం కోసం నాటి మహిళలు చేసిన పోరాటంలో ప్రదర్శించిన ప్లకార్డులూ జెండాలూ ధరించిన దుస్తుల నుంచే ఈ రంగుల్ని ఎంపికచేశారట. అయితే ఈ మూడింటిలోనూ ఊదా రంగులోనే పోస్టర్లని డిజైన్ చేయడం, ఆ కలర్ దుస్తుల్ని ధరించడం చేస్తున్నారు. ఎందుకంటే పర్పుల్ ఓ మ్యాజిక్ కలర్. ఆత్మవిశ్వాసాన్నీ నారీ శక్తినీ ప్రతిబింబిస్తుంది. న్యాయాన్నీ సమానత్వాన్నీ సూచిస్తుంది. రాయల్‌గానూ, అందంగానూ కనిపిస్తుంది. అంతెందుకు.. కార్ల ప్రపంచంలో రోల్స్ రాయిస్‌ని ఎంత గొప్పగా భావిస్తారో రంగుల ప్రపంచంలో పర్పుల్‌కీ అంతే ప్రత్యేకత ఉంది. అందుకే ఐక్యరాజ్యసమితి పర్పుల్ ఈజ్ ద మోస్ట్ పవర్‌ఫుల్ కలర్.






# సాధనతోనే నైపుణ్యాలు



**కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలంటే సాధన చేయాలి. మరి ఆ నేర్చుకున్న విషయాలు గుర్తుండాలంటే ఏం చేయాలో తెలుసా!**

సాధారణంగా వాద్యకారులు, సర్జన్లు.. వంటి వారికి చేతివేళ్లు చురుగ్గా స్పందించాలి. వారి నియంత్రణలో ఉండాలి. నిజానికి వారికే కాదు, ఏవైనా కొత్త స్కిల్స్ నేర్చుకోవాలనుకుంటే, మనలోనూ ఫైన్ మోటార్ స్కిల్స్ మెరుగుపడాలి. అందుకు వ్యాయామం చాలా ముఖ్యమట. ఫిజికల్‌గా యాక్టివ్‌గా ఉండడం వల్ల త్వరగా నేర్చుకోవడమే కాదు ఎక్కువకాలమూ అవిగుర్తుంటాయని యూనివరిసటీ ఆఫ్ కొపెన్‌హెగన్ చేసిన పరిశోధనలు చెబుతున్నాయి. ఇంకా చెప్పాలంటే ఏదైనా స్కిల్ నేర్చుకునే ముందూ, తర్వాతా వ్యాయామం చేస్తే మెరుగైన ఫలితాలు అందుకోవచ్చట. ఎక్సర్‌సైజ్ చేసిన వారికీ, అసలు చేయని వారికీ, కొద్దిగా చేసిన వారికీ, చేతివేళ్లతో ఆపరేట్ చేసే తేలికైన ఓ కంప్యూటర్ గేమ్‌ను ఇచ్చి పరీక్షించారట. అందులో వ్యాయా మం చేసేవారి సామర్థ్యం 10 శాతం పెరిగి నట్లు గుర్తించా రు. పిల్లలు, పెద్దలూ, వయసు పైబడిన వారిలోనూ ఇవే ఫలితాలు కనిపించాయట. ముఖనయంగా రిహాబిలిటేషన్ తీసుకుంటున్నా వారికి వ్యాయామం బాగా ఉపయోగపడుతుందట. మరి ఇంకేం మీరూ సిద్ధంకండి! □

### చెలి చిట్కా

- ఫ్రిజ్‌లో నుంచి తీసిన వెన్న వెంటనే మెత్తబడాలంటే చల్లని గిన్నెలో వేయండి.
- బీట్‌రూట్‌ను సన్నగా తురిమి ఎండబెట్టి మెత్తటిపొడరుగా చేసుకొని ఫుడ్‌కలర్‌గా ఉపయోగించ వచ్చును. □

# పిల్లల్లో దురలవాట్లు -4

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**ఆరం ట్రిఫిల్లినం :** పెదవులు వాచి ఎర్రబడే వరకు, రక్తంకారే వరకు కొరకడం, లోపలికి పీల్చడం చేసే వారికిది మంచి మందు.

**టివి సెల్, కంప్యూటర్, వీడియోగేమ్స్ ఎక్కువగా ఆడడం:** 38% మంది టివి చూస్తూ తినడం, చదవడం, హోంవర్క్ చేయడం చేస్తే 90% మంది సెల్‌లో వీడియోగేమ్స్ ఆడడం, కంప్యూటర్ ఎక్కువగా వాడడం ఎక్కువైంది. వీటి వెలుతురు కంటి రెటీనాపై ప్రభావం చూపడం వల్ల దృష్టిలోపాలు, కండ్లు పొడి బారడం, తలనొప్పి, నరాల బలహీనత, ఆహారం ఎక్కువగా లేదా తక్కువగా తినడం వల్ల పోషణ లోపం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. వీటిని సరైన దూరంలో ఉంచి కొంత టైమ్‌లో వాళ్ళకి ఇవ్వాలి. ఎడ్యుకేషన్ కోసమే కంప్యూటర్, సెల్ ఇవ్వాలి.

**. రూటా:** ఐస్ట్రెయిన్, కండ్లు అలిసిపోయి నొప్పులు,నీళ్ళు కారడం, కళ్ళ మంటలు, కండ్లు వీక్‌గా ఉండడం, కళ్ళార్పకుండా కంటిన్యూగా చూడడం వల్ల ఇరిటేషన్, మంట, కండ్లలో వత్తిడి, తలనొప్పి, చూపు మసకగా ఉండే వారికిది ముఖ్యమైన మందు.

**బెల్లడోనా:** కండ్లు పొడిగా, బిర్రబిగిసి మంటగాను, వేడిగాను ఉండి వెలుతుర్ని చూడలేకపోవడం, కండ్ల వాపు, నీరు కారుటను తగ్గించే మందు.

**యుఫ్రేషియా :** కనురెప్పలు ఉబ్బి మంటగా కండు దురదగాను, ఎర్రగా ఉండి నీళ్ళు కారడం, దురదగాను, సెల్,టివి, కంప్యూటర్ కాంతి వలన (కండ్లని చికిలించి చూడడం) సాయం కాలం, ఇంటి లోపల ఎక్కువవుతుంది.

**ఫిసోస్టిగ్మా:** సెల్, టివి, కంప్యూటర్స్ ఎక్కువగా చూసేవారిలో కండ్లు నొప్పి, నరాలు లాగడం, నీళ్ళు కారడం, చూపు మసకగా ఉండి దృష్టి లోపాలేర్పడే వారికిది మంచి మందు.

**స్కూల్ ఫోబియా : 5%** పిల్లల్లో స్కూల్ ఫోబియా ఉంటుంది. క్రొత్త వాతావరణం, క్లాసు రూములో కూర్చొని చదవడం, ఇంటికి దూరంగా ఉండడం, ఫ్రెండ్స్ కామెంట్స్, టీచర్ల పనిష్‌మెంటు వంటి అనేక కారణాలతో తలనొప్పి, కడుపునొప్పి, వికారం, మైకం అంటూ స్కూల్‌కి పోకుండా ఎగరకొడతారు. దీనివల్ల వీరిలో ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్, చదువులో వెనకబడి పోవడం, టెన్షన్ వంటి సమయలతో బాధపడతారు. కాబట్టి వారికి ముందే టాయిలెట్ ట్రైనింగ్ ఆహారం వారంతట వారే తినడం, చదువు పట్ల ఆసక్తి రేకెత్తించేలా నచ్చచెప్పడం ప్రీ స్కూల్‌లోనే అలవాటు చేస్తే ఏ సమస్య ఉండదు. తిట్టి, కొట్టి బలవంతం చేసేకొద్ది పిల్లలు మొండికేస్తారు.



**కాల్కేరియా కార్బ్:** వీరికి తెలివితేటలున్నా బద్దకం, ఏకగ్రతాలోపం వల్ల క్లాసులో ఇచ్చిన హోమ్‌వర్క్ మెల్లగా పూర్తిచేస్తారు. బస్సు ప్రయాణం, స్కూల్ వాతావరణం నచ్చదు. వారి పనులు తొందరగా చేయాలని ఒత్తిడి చేస్తే మొండిగా తయారవుతారు.

**లైకోపొడియా :** కొత్త చోటన్నా, కొత్త మనుషులన్నా భయం, స్కూల్‌కి వెళ్ళాలంటే భయంతో ఏడ్చి హడావిడి చేసే పిల్లలు, మూతి ముడుచుకొని చిరాకుగా ఉంటారు సున్నితమైన చురుకైన పిల్లలు ఎప్పుడూ తల్లికొంగు పట్టుకొని తిరుగుతారు.

**బైరాట్రాకార్బ్:** ఏకాగ్రతాలోపం, జ్ఞపకశక్తి తక్కువ. కొత్తవాళ్లన్నా, కొత్తచోటన్నా భయం, సిగ్గు, పిరికి తనంతో దాక్కొంటారు. స్కూల్‌కి వెళ్ళాలంటే భయం, చదువు సరిగా అబ్బని వారికిది మంచిమందు.

**బిస్మత్ :** పిల్లలు ఇంట్లో వాళ్లని వదిలి స్కూల్‌కి వెళ్ళాలంటే భయం, అజీర్ణవ్యాధితో కూడిన తలనొప్పి వస్తుంది. విరేచనాలు, తలత్రిప్పు, నిస్త్రాణతో ఏడిసి పడుకుంటారు. కారణాన్ని బట్టి పిల్లలకి నచ్చచెప్పి స్కూల్ వాతావరణాన్నికి అలవాటు చేయాలి. □

# గ్యాస్‌స్టౌవ్‌తోనూ సమస్యే..

ఉదయం లేచిన దగ్గర నుంచీ సాయంత్రం వరకూ మన ఇంట్లో గ్యాస్‌స్టౌవ్ వెలుగుతూ ఉండాల్సిందే. అయితే గ్యాస్ స్టవ్ వెలిగించి, వంటచేసేటప్పుడు దాన్నుంచి వెలువడే నానో పార్టికల్స్ మనకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులను కలిగించే ప్రమాదం ఉందని పర్డ్యూ యూనివర్సిటీ చేసిన తాజా అధ్యయనంలో తేలింది. అధిక సంఖ్యలో గాల్లోకి విడుదలయ్యే ఈ నానో పార్టికల్స్ మనలో, ముఖనయంగా పిల్లల్లో ఆస్తమా లాంటి అనేక రకాల జబ్బులకు కారణమవుతున్నాయట. ఈ ప్రయోగం కోసం ఓ చిన్న ఇంటిని ఏర్పాటు చేసుకుని, అందులో రోజు వారీ పనలు చేశారట. ఇంట్లో సెన్సార్లను అమర్చి, గాలి నాణ్యతను నిశితంగా పరిశీలించారట. కారు పొగగొట్టం నుంచి విడుదలయ్యే కాలుష్యం కంటే 10-100 రెట్లు ఎక్కువగా ఏరోసాల్ నానో క్లస్టర్స్ ఈ మంట వల్ల విడుదలవు తాయట. కంటికి కనిపించని ఇవి, శ్వాసకోశ వ్యవస్థలోకి తేలిగా చేరి, వాటి పనితీరుని దెబ్బతీస్తాయట. కేవలం 20 నిమిషాలు నీళ్ళు చాలు.. ట్రిలియన్ల కొద్దీ పరమాణువులు బహిర్గతమవుతాయట. అందుకే వంట చేసేటప్పుడు ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ను తప్పనిసరిగా ఆన్ చేసుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు. అది లేని సమయంలో వంట గదిలోకి గాలీ, వెలుతురూ వచ్చేలా చూసుకోవాలి. లేదా విండో ఫ్యాన్, ఎయిర్ ఫిల్టర్ లాంటివి ఉపయోగిస్తే మేలు □



# రాముని పాలనలో..



త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి పరిపాలనా కాలంలో ధర్మం నాలుగు పాదాల మీద నడిచేదంటారు. ఆ విషయాన్ని బలపరిచే ఉదంతాలు అనేకం రామాయణ మహాకావ్యంలో చూస్తాం. ఆదికవి వాల్మీకి విరచిత సంక్షిప్త రామాయణంలో నపుత్ర మరణం కించిద్ద్రక్ష్యం పురుషాఃక్వచిత్ అన్నారు. రామరాజ్యంలో తండ్రి కంటే ముందు పుత్రులు మరణించడం అన్నది లేదు. రషివాక్యం సత్యదూరం కాదు కదా!

నిర్దస్యుర భవల్లోకో నానర్థం కశ్చిదస్పృశత్
నచస్మవృద్ధా బాలానాం ప్రేత కార్యాణి కుర్వతే

వాల్మీకి రామాయణం యుద్ధకాండలోని ఈ శ్లోకానికి రామరాజ్యంలో దొంగలు లేరు. పిల్లలకు ప్రేతకార్యం చేసే అవసరం ఎన్నడూ ఎక్కడా కలగలేదు అనేది భావం. ఆ కాలంలో ప్రజలెవ్వరినీ అకాలమృత్యువు హరించలేదంటూ తలసీదాసు రామాయణంలోనూ లిఖితమైంది. కంకంటి పాపరాజు ఉత్తర రామాయణంలో సుతులు లేక కలంగు సుదతు లెక్కడ లేరు అంటూ భరతుడు శ్రీరామచంద్రుడికి తెలియ జేయడం కనిపిస్తుంది. ఇందులోనే ధర్మాభిదానమంత కడు నిక్కమొనర్చె ముదుసల్లనైనను గడియబోక అనే ప్రయోగం ఉంది. రామరాజ్యంలో ప్రజలెవ్వరూ బాధపడలేదు. లోకం ధర్మబద్ధంగా నడిచింది. అకాల మరనాలు సంభవించవు అనేది భావం. □



ఆధ్యాత్మికం

# కాకరతో కేన్సర్ దూరం!



**కాకరకాయ అనగానే అబ్బో చేదు అనేస్తాం. కానీ ఇందులో ఉన్న పోషకాల విలువ తెలిస్తే మాత్రం ఔరా అనడం ఖాయం. మరి అవి మీకందించే ప్రయోజనాలేంటో చూద్దామా.**

- రక్తంలోని చక్కెర స్థాయురలను అదుపులో ఉంచడంలో కాకరకాయ ఔషధంలా పనిచేస్తుంది. అలానే పొటాషియం రక్తపోటు సమస్య రానివ్వదు. ఐరన్, ఫోలిక్ యాసిడ్‌లు హృద్రోగాలను దూరం చేస్తాయి. ఇందులోని విటమిన్లు, ఐరన్, జింక్ వంటివి పోషకాల లేమిని తీరుస్తాయి.
- ఇందులోని యాంటీఆక్సిడెంట్లు ఎ,సి విటమిన్లు, జింక్, బయోటిన్ వంటివి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి మెరిసేలా చేస్తాయి. ముఖంపై వృద్ధాప్య ఛాయలను త్వరగా రానివ్వవు.
- కాకరకాయలో తక్కువ కెలొరీలు ఉండి, పీచుమెండుగా ఉండటంతో తిన్న వెంటనే కడుపునిండిన భావన కలుగుతుంది. త్వరగా ఆకలి వేయదు. జీర్ణశక్తి మెరుగుపడి, అధిక బరువు అదుపులోకి వస్తుంది.
- వ్యాధికారకాలైన వైరస్, బ్యాక్టీరియాలతో పోరాడే శక్తినిచ్చే యాంటీ ఆక్సిడెంట్లు కాకరలో పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కారక కణాల పెరుగుదలను అడ్డుకోవడంతో పాటు రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లను రానివ్వవు. □

# ఐపిఎల్‌కు వీళ్లు చాలా స్పెషల్

## అందరి కళ్లు వారిపైనే



**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** మండు వేసవిలో కోట్ల మంది క్రికెట్ అభిమానులను ఉత్కంఠభరింతంగా, అలరించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజన్ 17 హై టెన్షన్ జట్ల మధ్య ప్రారంభం అయింది. ముఖ్యంగా ఐపీఎల్ అంటే దుమ్ము రేపుతూ చెలరేగిపోయే ఇండియన్ క్రికెటర్లు ఈ సారి ఎలాంటి ఆటతీరు కనపరుస్తారో అని కోట్ల కళ్లు ఎదురు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ 17వ సీజన్‌లో ఇండియన్ టీమ్‌లో ప్రధానంగా కొందరు ఆటగాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అటువంటి ఆటగాళ్ల గురించి తెలుసుకుంటే ఐపీఎల్‌లో అందరి చూపు మహేంద్రసింగ్ ధోనీ మీద ఉంటాయి. ఈ లెజెండ్‌కి ఇదే చివరి ఐపీఎల్ అన్న అనుమానలకు తోడుగా, చాలా కూల్‌గా తన కెప్టెన్సీ వదిలేసి మరింత షాక్‌కు గురి చేశాడు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో ధోనీని చూడలేమన్న భావనలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా ఇండియా ఫ్యాన్స్ ధోనీ కోసమే ఈ సారి చెన్నై మ్యాచ్‌లు చూస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇక ముంబయ్ ఇండియన్స్ ఆటగాడు, టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మపైనే అభిమానులు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. రికార్డు స్థాయిలో తమ జట్టుకు 5 టైటిళ్లు అందించిన రోహిత్‌ను కాదని ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఈ సారి హార్దిక్ పాండ్యాని కెప్టెన్‌ను చేశారు. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుండి పక్కన పెట్టడంతో నెట్టింట్లో మీమ్స్ బాగా వైరల్ అయ్యాయి. కానీ ప్రాక్టీస్‌లో అందరితో కలిసి పాల్గొనడం, ప్రధానంగా హార్థిక్‌తో మామూలుగానే ఉండటంతో రోహిత్ మీద కెప్టెన్సీ తొలగింపు ప్రభావం ఏమీ లేదని అభిమానులు నమ్ముతున్నారు. కానీ మ్యాచ్‌లు జరిగే కొద్దీ రోహిత్ శర్మ వ్యవహారం ఎలా ఉంటుందనేది మాత్రం. ఆసక్తికర అంశంగా తయారయింది. మరోపక్క టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహీ టన్నుల కొద్దీ పరుగులు తీసిన రికార్డు ఉన్నా చాంపియన్‌గా నిపలేదనే లోటు బెంగుళూరు ఆటగాళ్లతో పాటు, అభిమానులను కలవరపరుస్తోంది. దీంతో ఈ సారి ఎలాగైనా కప్ కొడతాం, అందుకు ఏం చేయాలో అంతా చేస్తాం అన్న విరాట్ మాటలతో, అలాగే బెంగుళూరు అమ్మాయిలు విమెన్ టైటిల్ సాధించడంతో మరి మెన్స్ క్రికెట్ టీం ఏం చేస్తుందో అన్న చర్చ ఊపందుకుంది. ఈ పరిస్థితుల్లో రాయల్ చాలెంజర్స్ ఈ సారి మరింత కసిగా కప్ వేటలో బిరిలోకి దిగనుందనేది అర్థమవుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే అభిమానుల కళ్లు విరాట్‌తో పాటు, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు మీద ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. కాగా గత ఏడాది రోడ్డు ప్రమాదంలో గాయపడి కోరుకుని ఈ ఐపీఎల్‌కి అందుబాటులోకి వచ్చిన రిషబ్ పంత్ ఈ సారి ఎట్రాక్షన్ ప్లేయర్‌గా ఉన్నాడు. వికెట్ కీపర్‌గా తన ప్రదర్శన ఎలా ఉండబోతోందన్న ఆసక్తి కలుగుతోంది. దాదాపు 15 నెలలు క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషబ్ ప్రాక్టీస్‌లో ఫిట్‌గానే కనిపించాడు.

అలాగే ముంబై పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మళ్లీ లీగ్‌లో కనపించనున్నాడు. ఇప్పటికే ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో దుమ్ము రేపే ప్రదర్శన ఇచ్చిన ఈ రేసుగుర్రం ఈసారి ముంబయ్‌కి బలం అవ్వనున్నాడు. ఇక కోల్‌కతా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, గాయంతో గతంలో లీగ్ మధ్యలో దూరమైన కేఎల్ రాహుల్ ఈ సారి అందుబాటులోకి రావడంతో అందరి కళ్లూ అతనిమీదే ఉన్నాయి. వీరితో పాటు అందరి చూపు ముఖ్యంగా టీమిండియా సెలెక్టర్ల చూపు ఉన్న ఆటగాళ్లు జితేశ్ శర్మ, సంజు శాంసన్‌లు ఉన్నారు. టీ-20 ప్రపంచ కప్‌నకు రిషబ్ పంత్ పూర్తి ఫిట్‌నెస్ సాధించని పక్షంలో పంజాబ్ కింగ్స్‌కు ఆడుతున్న జితేశ్ శర్మ, రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ టీమిండియా వికెట్ కీపర్ల జాబితాలోముందు వరుసలో ఉంటారు. ఇప్పటికే పంత్ గైర్హాజరీలో కొన్ని మ్యాచ్‌లు ఆడిన జితేశ్, సంజూ ఈ ఐపీఎల్ ప్రదర్శనని బట్టి టీమిండియా ప్రపంచ కప్ విమాన మెక్కే ఆటగాళ్లలో ముందుంటారు.



## టీమిండియాలో వికెట్‌కీపర్ కోసం
# ఆరుగురు పోటీ

### ఐపిఎల్‌లో చూపిన ప్రతిభతోనే వరల్డ్ కప్‌కు ఎంపిక

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** క్రికెట్ లవర్స్ ఎంతగానే ఎదురు చూస్తున్న అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజన్ 17 ప్రారంభమైంది. ఈ టోర్నీ క్రికెట్ అభిమానులకు పూర్తి స్థాయిలో ఎంటర్‌టైన్మెంట్ అందించనుంది. అయితే దీని తర్వాత కూడా ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. జూన్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ20 ప్రపంచ కప్ ప్రారంభం నుంది. అయితే అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్‌లో చూపిన ప్రతిభ ఆధారంగానే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) టీ20 వరల్డ్ కప్‌కు ప్లేయర్లను ఎంపిక చేయనుంది. అయితే వికెట్ కీపర్‌గా ఎవరికి అవకాశం వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. దీనికిగాను ఆరుగురు ప్లేయర్లు పోటీ పడుతున్నారు. వీరిలో రిషబ్ పంత్, ఇషాన్ కిషన్, జితేష్ శర్మ, కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, సంజూ శాంసన్‌లు ఈ స్థానం కోసం పోటీపడుతున్నారు. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో స్ట్రాంగ్ ప్లేయర్లను ఎంపిక చేస్తుంది. కానీ వికెట్ కీపర్ స్లాట్ ఫిల్ చేయడమే కష్టంగా మారుతుంది. మే 2వ తేదీతో టీ 20 వరల్డ్‌కప్ సెలక్షన్ పూర్తవుతుంది. అయితే సెలక్టర్ల దృష్టిలో పడాలంటే వికెట్ కీపర్ బ్యాటర్లు అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్-2024లో అద్భుతమైన కీపింగ్ స్కిల్స్‌ను ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఒక్క అవకాశం వీరిలో ఎరికి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. కాగా రిషబ్ పంత్ బెస్ట్ వికెట్ కీపర్ అని చెప్పుకోవచ్చు. యాక్సిడెంట్ తర్వాత కొన్ని నెలుగా క్రికెట్‌కు దూరమైన ఈ టాలెంటెడ్ ప్లేయర్ ఐపీఎల్‌తో రీ ఎంట్రీ ఇస్తున్నాడు. ఇప్పటికే ఢిల్లీ కెప్టెన్ కమ్ కీపర్‌గా బాధ్యతలు చేపట్టాడు. లీగ్‌లో పంత్ ఆట తీరును బట్టి అతన్ని టీ 20 వరల్డ్ కప్‌కు ఎంపిక చేసే అవకాశం ఉంది. సెలక్టర్లు వికెట్ కీపర్ స్థానం కోసం మరికొంత మందిని కూడా పరిశీలిస్తున్నారు. వారిలో జితేష్‌శర్మ ఒకరు. ఈ ప్లేయర్‌కు ఇటీవల టీ 20 ఇంటర్నేషనల్స్ ఆడిన అనుభవం ఉంది. సంజు శాంసన్, ధ్రువ్ జురెల్ కూడా ఈ స్థానం కోసం పోటీ పడుతున్నారు. కానీ వారిని తీసుకుంటారా లేదా అనే దానిపై అనిశ్చితి నెలకొంది. వీరిద్దరిలో వరల్డ్ కప్ మ్యాచ్‌ల్లో ఎవరు ఆడాలనేది రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ నిర్ణయిస్తాడు. అదే జట్టులో వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్‌కూడా ఉన్నాడు. జురెల్ ఎంత వరకూ వికెట్ కీపర్‌గా ఆడతాడనే సందేహం ఉంది. ఎందుకంటే ఈ టీమ్‌లో శాంసన్ వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తాడు.

ఫలితంగా అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్ సమయంలో జురెల్ వికెట్, కీపింగ్ స్కిల్స్ చూపించే అవకాశం రాకపోవచ్చు. మరో పోటీదారుడు కెఎల్ రాహుల్ గాయం నుండి పూర్తిగా కోలుకోవాల్సిన అవసరం ఉంది. అతడు ఐపీఎల్ ఆడేందుకు ఫిట్‌గా ఉన్నా, కీపింగ్ చేయవద్దని వైద్యులు చూచించడంతో తన ప్రయత్నాలు ఎంత వరకూ నెరవేరతాయనేది సందిగ్ధమే అవుతుంది. డీల్ ఆర్డర్ ఆప్షన్లు టీ20 వరల్డ్ కప్‌కు మిడిల్‌ఆర్డర్ సెలక్షన్ కూడా మేనేజ్‌మెంట్‌కు సవాలుగానే ఉంది. టాప్ ఆర్డర్‌లో రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్ ఆడవచ్చు. వికెట్ కీపర్‌కూడా బలమైన మిడిల్ లేదా లోయర్ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ అయిఉండాలి. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌ను ప్రపంచ కప్‌కు సెలక్ట్ చేసే అవకాశాలు బహు అరుదుగా ఉన్నాయి. ఎందుకంటే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డులో యాక్టివ్‌గా ఉండే ఆటగాళ్లకే ప్రాధాన్యతన ఉంటుంది.

## ఒలింపిక్స్ ప్రారంభ వేడుకల్లో
# రష్యా అథ్లెట్లపై నిషేధం



**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** పారిస్‌లో త్వరలో ప్రారంభం కాబోతున్న ఒలింపిక్స్ ఆరంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనకుండా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) రష్యాతో పాటు, బెలారస్ అథ్లెట్లపై నిషేధం విధించింది. జూలై 26వ తేదీన జరిగే ఈ ప్రారంభ వేడుకల్లో అథ్లెట్ల పరేడ్‌ను గతానికి భిన్నంగా స్టేడియంలో కాకుండా సీన్ నదిలో నిర్వహించనున్నారు. వేలాది మంది అథ్లెట్లు ఐఫిల్ టవర్ దిశగా పడవలపై వెళ్తూ పరేడ్ చేయనున్నారు అయితే విశ్వక్రీడల్లో తటస్థ అథ్లెట్లుగా పాల్గొంటున్న రష్యా, బెలారస్ ప్లేయర్లను వీక్షకులుగా మాత్రమే అనుమతిస్తామని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ స్పష్టం చేసింది. ఈ వేడుకల్లో ఆ రెండు దేశాల క్రీడాకారులను భాగస్వాములం చేయబోమని వెల్లడించింది. ఉక్రెయిన్‌పై యుద్ధం కారణంగా ఈ రెండు దేశాలపై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నిషేధం విధించినట్లు తెలిపింది. ఇక సస్పెండ్ చేసిన అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం (ఐబీఏ)తో రష్యా, బెలారస్ దేశాల జాతీయ సమాఖ్యలు సంబంధాలు తెంచుకోవాలని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సూచించింది.



## బ్యాడ్మింటన్ టోర్నీలో రెండో రౌండ్‌లో
# సింధు ఓటమి

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ క్రీడాకారిణి పివీ సింధు రెండో రౌండ్‌లోనే నిష్క్రమించింది. ఉమెన్స్ సింగిల్స్ రెండో రౌండ్‌లో సింధు 21-16, 19-21, 16-21 తేడాతో జపాన్ షట్లర్ టోమోకా మియాజాకి చేతిలో పరాజయం పాలైంది. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో పోరాడి ఓడింది. తొలి గేమ్‌ను నెగ్గి శుభారంభం చేసిన ఆమె చివరి రెండు గేమ్‌లను కోల్పోయింది.

నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ప్రత్యర్థిని నిలువరించలేకపోయిన సింధు మ్యాచ్‌ను జపాన్ క్రీడాకారిణికి సమర్పించింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో భారత యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. రెండో రౌండ్‌లో ప్రియాన్షు 21-14, 21-13 తేడాతో చైనా ఆటగాడు లీ లాంక్సీని చిత్తు చేశాడు. మరో షట్లర్ కిరణ్ జార్జ్ 21-18, 21-19 తేడాతో జపాన్‌కు చెందిన టకుమా ఒబయాషిపై గెలుపొంది రెండో రౌండ్‌కు చేరుకున్నాడు.

ఉమెన్స్ డబుల్స్‌లో గాయత్రి గోపిచంద్-ట్రీసా జాలి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. రెండో రౌండ్‌లో గాయత్రి జోడీ 21-10, 21-12 తేడాతో మరో భారత జంట ప్రియా-శ్రుతిపై గెలుపొందింది. మరో భారత జంట తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప జోడీకి రెండో రౌండ్‌లోనిరాశ తప్పలేదు. జపాన్‌కు చెందిన రుయ్ హిరోకామి-యునా కాటో జోడ చేతిలో 21-17, 21-16 తేడాతో అశ్విని జోడీ పరాజయం పాలైంది.

# 8.3%గా భారత్ ఆర్థికవృద్ధి

### నీతి ఆయోగ్ మాజీ సిఇఒ

**న్యూఢిల్లీ, మార్చి 22:** ఆర్థికవృద్ధిపరంగా భారత్ రానున్న కాలంలో జపాన్, జర్మనీ దేశాలను దాటిమూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా నిలుస్తుందని నీతి ఆయోగ్ మాజీ సిఇఒ అమితాబ్‌కాంత్ చెప్పారు. వచ్చే ఐదేళ్లలో భారత్ వృద్ధిపెరుగుతూనే ఉంటుందన్నారు. భారత్ ఆర్థికవృద్ధి గడచిన మూడు త్రైమాసికాలలో 8.3శాతంగా ఉందని ఐఎంఎఫ్ స్వయంగా వెల్లడించిందని కాంత్ అన్నారు. అంతేకాకుండా ప్రపంచ ఆర్థిక విస్తరణకుగాను వచ్చే దశాబ్దకాలంలో భారత్ 20శాతం వాటాను సమకూరుస్తుందని అన్నారు. 2047 నాటికి భారత్ 35 లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారేందుకు దక్షిణాది భారత్ కూడా కీలకం అవుతుందన్నారు. ఇందుకుగాను భారత్ ముందుగా నైపుణ్య శిక్షణ, సామర్థ్యం పెంపుపై దృష్టిసారించిందన్నారు. ప్రపంచ దేశాలకు భారత్ 30శాతం నైపుణ్యం ఉన్న మానవవనరులను అందిస్తోందన్నారు. 2047 నాటికి మరింత పెరుగుతుందని, భారీ కంపెనీలు భారత్‌లో మరింతవృద్ధి నమోదుచేయడంతోపాటు



ఎంఎస్ఎంఇలు, ఎస్ఎంఇలకు కూడా చేదోడువాదోడుగా నిలుస్తాయని, పరిశోధన అభివృద్ధి రంగం మరింతగా పెరుగుతుందని జిడిపిలో ప్రస్తుతం ఉన్న 0.7శాతం నుంచి కనీసం 2.5 నుంచి మూడుశాతం వరకూ వృద్ధిని నమోదు చేస్తుందన్నారు. భారత్‌లో ప్రస్తుతం అమలవుతున్న జిఎస్టీ వల్ల భారీ డివిడెండ్లు అంటే ఆదాయవనరులు అందుతున్నాయన్నారు. అలాగే దివాలా స్మృతిని అమలులోకి తీసుకువచ్చామని, రియల్‌ఎస్టేట్ రెగ్యులేషన్ చట్టంవల్ల ఇన్వెస్టర్లకు భద్రత పెరిగిందని అన్నారు. అంతేకాకుండా ఈ చట్టంవల్ల రియాల్టీలో క్రమశిక్షణ, క్రమబద్ధీకరణ పెరుగుతూ వచ్చిందని మాజీ సిఇఒ వెల్లడించారు.

## ఐటి కంపెనీలకు యాక్సెంచర్ షాక్

**వాషింగ్టన్, మార్చి 22:** యుఎస్ ఆధారిత టెక్ దిగ్గజం యాక్సెంచర్ ఆర్థిక అనిశ్చితి కారణంగా 2024 ఆర్థిక సంవత్సరానికి తన రాబడి అంచనాను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. సవరణ ఫలితంగా ప్రీమార్కెట్ ట్రేడింగ్ షేర్లలో 5.6శాతం క్షీణత ఏర్పడింది. గతంలో 2024 కాలానికి కంపెనీ తన వృద్ధిని 2-5శాతంగా అంచనా వేయగా, ప్రస్తుతం దానిని 1-3 శాతం మధ్యకు తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. ఆర్థిక అనిశ్చితులతో క్లయింట్లు కన్సల్టింగ్ సేవలపై ఖర్చులను తగ్గించే సవాలుతో కూడిన పరిస్థితుల మధ్య తాజా గ్రోత్ అంచనాల సర్దుబాటు నెలకొంది. ప్రస్తుతం యాక్సెంచర్ ఐటి కన్సల్టింగ్ సేవల్లో దిగజారిన డిమాండ్‌తో పోరాడుతోంది. దీనికి తోడు ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణ పరిస్థితుల దృష్ట్యా సెంట్రల్ బ్యాంకులు అధిక వడ్డీరేట్లను కొనసాగించడంతో తీవ్రమైన పరిస్థితులను చూస్తున్నాయి. టెక్ పరిశ్రమలో డీల్స్ మందగించడంతో యాక్సెంచర్ ఉద్యోగుల తొలగింపులను ప్రారంభించింది. ఉద్యోగులకు తొలగింపుల పరిహారం ఈ యేడాది 450 మిలియన్ డాలర్లకు చేరుకుంటుందని కంపెనీ అంచనా వేస్తోంది. గత యేడాదిలో ఇది 1.1 బిలియన్ డాలర్లుగా ఉన్న విషయం విదితమే. ఈ సమయంలో కంపెనీ దాదాపు 19వేల మంది ఉద్యోగులను తగ్గించింది. ఇక దేశీయ టెక్ దిగ్గజాలైన టిసిఎస్, ఇన్ఫోసిస్ కూడా ఈ యేడాది ప్రారంభంలో నిరుత్సాహకమైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలు వెచ్చిస్తున్న ఖర్చులో తిరోగమనాన్ని ప్రతిబింబిస్తుంది. గత ఆరు త్రైమాసికాలుగా పరిశ్రమ వృద్ధి క్షీణిస్తున్నట్లు బైర్డ్ ఈక్విటీ విశ్లేషకులు గుర్తించారు. యాక్సెంచర్ మళ్లీ బలమైన వృద్ధి బాట పెట్టేందుకు కొన్ని సంవత్సరాలు అవసరమయ్యే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. ఇతర భారతీయ టెక్ కంపెనీల పరిస్థితులు కూడా కష్టతరంగానే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ప్రఖ్యాత టెక్ కంపెనీల భవిష్యత్తు ఆర్డర్ బుక్ చాలా వీక్ గ్రోత్ కలిగి ఉన్నాయి. యాక్సెంచర్ కొత్త బుకింగ్‌లు రెండవ త్రైమాసికానికి 2శాతం క్షీణించి 21.58 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. కమ్యూనికేషన్స్, మీడియా అండ్ టెక్నాలజీ విభాగం నుంచి వచ్చే ఆదాయం సంవత్సరానికి 8శాతం తగ్గింది.



## ఎన్‌ఫ్యూజ్ సొల్యూషన్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, మార్చి 22:** ఎన్‌ఫ్యూజ్ సొల్యూషన్స్ ఐపిఒ ర్యాలీ చేసింది. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ ఎస్ఎంఇలో రూ.115కి లిస్టయ్యాయి. బంపర్ లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు ఇంట్రాడేలో గరిష్టంగా ఒక్కోటి రూ.120 మార్కుకు చేరాయి. ఇంట్రాడేలో ఈ షేరు 2శాతానికిపైగా క్షీణించి రూ.12 మార్కుకు పడిపోయాయి. ఎన్‌ఫ్యూజ్ సొల్యూషన్ లిమిటెడ్ ఐపిఒ తాజా ఇష్యూ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.22.44 కోట్లుగా ఉంది. ఐపిఒ కోసం కంపెనీ 23.38 లక్షల తాజా షేర్లను జారీ చేసింది. మార్కెట్లో జాబితా చేయబడిన ఐపిఒ మార్చి 15 నుంచి 19 వరకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం తెరిచి ఉంది. ఈ క్రమంలో ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.91-96గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఒక్క లాట్ కొనుగోలు కోసం రూ.1,15,200 వెచ్చించారు. మార్చి 14న యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.6.37 కోట్లను విజయవంతంగా సమీకరించింది. 3 రోజుల సబ్‌స్క్రిప్షన్ సమయంలో ఐపిఒ మొత్తంగా 400 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది.




## రూ.9.4 లక్షల కోట్ల ఆపిల్ సంపద ఆవిరి!

# వాణిజ్యం

**వాషింగ్టన్, మార్చి 22:** స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో ఏకఛత్రాధిపత్యంతో అపారలాభాలు గడిస్తున్న ఆపిల్‌పై వివిధ దేశాలు కన్నెర్ర చేస్తున్నాయి. మార్కెట్‌లో పోటీ అనేదే లేకుండా గుత్తాధిపత్యం కొనసాగిస్తున్నందుకు ఆపిల్‌పై యాంటీ ట్రస్ట్ చట్టాల ఉల్లంఘన కింద అమెరికా న్యాయశాఖ కేసు దాఖలు చేసింది. ఇప్పటికే ఐరోపా దేశాల్లో ఇలాంటి కేసులు ఎదుర్కొంటున్న ఆపిల్‌కు సొంత దేశంలో కూడా ఇదే పరిస్థితి ఎదురవడంతో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఆపిల్ ఇన్వెస్టర్లలో టెన్షన్ పెరుగుతుండడంతో కంపెనీ షేరు ధర భారీగా తగ్గింది. ఆపిల్ షేరు 4.1శాతం మేర క్షీణించడంతో దాని మార్కెట్ విలువలో 113 బిలియన్ డాలర్ల మేర అంటే దాదాపు రూ.9.41 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయాయి. ఫలితంగా ఈ యేడాది ఇప్పటివరకు నష్టాలు 11శాతానికి చేరుకున్నాయి. మూడు లక్షల కోట్ల సంపదతో ఒకప్పుడు ప్రపంచంలో అత్యంత విలువైన సంస్థగా పేరు పడ్డ ఆపిల్ తాజాగా నాస్‌డాక్, ఎస్అండ్‌పి సూచీల్లో నిరాశాజనకంగా కనిపించింది. తాజాగా అమెరికా న్యాయశాఖ ఆపిల్‌పై సంచలన ఆరోపణలు చేసింది. మార్కెట్‌పై గుత్తాధిపత్యంలో కస్టమర్ల నుంచి డబ్బులు దండుకుంటోందని ఆరోపించింది. 'ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగనిస్తే మార్కెట్‌పై ఆపిల్ పట్టు మరింత బిగుసుకుంటుంది. కంపెనీలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నందుకు కస్టమర్లు అధిక ధరలు చెల్లించే పరిస్థితి రాకూడదు' అని న్యాయశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. తన గుత్తాధిపత్యం ఆధారంగా ఆపిల్ కస్టమర్లు, డెవలపర్లు, కంటెంట్ క్రియేటర్లు, ఆర్టిస్టులు, పబ్లిషర్లు, చిన్న వ్యాపారుల నుంచి అధిక మొత్తం వసూలు చేస్తోందని అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం, యాప్ స్టోర్ ద్వారా ఆపిల్ అద్భుత లాభాలు గడిస్తోంది. డెవలపర్ల నుంచి యాప్ స్టోర్ 30 శాతం వరకూ కమిషన్ వసూలు చేస్తోంది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం తీవ్ర ఒడుదుడుకుల మధ్య లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ సూచీలపై ప్రభావం చూపించాయి. అటు ఐటి షేర్లలో నష్టాలు మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీశాయి. శుక్రవారం ఉదయం 72,231 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ కాసేపటికే 72,172 పాయింట్లకు పడిపోయింది. మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకున్న సూచి ఒక దశలో 73వేల మార్క్‌ను దాటింది. ఆ తర్వాత మళ్లీ అమ్మకాల ఒత్తిడికి గురైంది. చివరికి 190.75 పాయింట్లు పెరిగి 72,831.94 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.80 పాయింట్లు పెరిగి 22,096.75 పాయింట్ల వద్ద నిలిచింది. ఇంట్రాడేలో 72,172పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.34 పైసలు క్షీణించి రూ.83.47గా ముగిసింది. మెటల్, ఆటో, రియాల్టీ, ఎఫ్ఎంసిజి, హెల్త్‌కేర్ రంగాల సూచీలు రాణించాయి. ఐటి షేర్లు 2శాతానికిపైగా కుంగాయి. నిఫ్టీలో యుపిఎల్, మారుతి సుజుకి, హీరో మోటార్స్, బజాజ్ ఆటో, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, ఇన్ఫోసిస్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్ షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## స్పైస్‌జెట్ క్రెడిట్ సూయిస్ బకాయిలు చెల్లింపు

**ముంబై, మార్చి 22:** దేశీయ విమాన సంస్థ స్పైస్‌జెట్ తన బకాయిలను క్లియర్ చేసిందని క్రెడిట్ సూయిస్ బ్యాంకు శుక్రవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. బ్యాంక్ రిక్వెస్ట్ మేరకు ఈ కేసు విచారణను జులై నెలాఖరుకు వాయిదా వేసింది. ఈ వివాదం నవంబర్ 2011 నాటి నుంచి సాగుతుంది. అప్పటి కళానిధి మారన్ యాజమాన్యంలోని స్పైస్‌జెట్, ఎస్ఆర్ టెక్నిక్స్‌తో 10 సంవత్సరాల ఎయిర్ క్రాఫ్ట్ సర్వీసింగ్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అయితే ఒప్పందం ప్రకారం చెల్లింపులను స్వీకరించడానికి అన్ని హక్కులను క్రెడిట్ సూయిస్‌కు అప్పగించగా, స్పైస్‌జెట్ దాదాపు రూ.200 కోట్లకుపైగా చెల్లింపులు చేయకపోవడంతో సూయిస్ బ్యాంకు పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసులో భాగంగా గత విచారణలో చెల్లింపులను ఆలస్యం చేయవద్దని కోర్టు స్పైస్‌జెట్‌ను ఆదేశించింది. అయితే కోర్టు ఆదేశాలను సంస్థ ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వకంగా పాటించడం లేదని ఆరోపిస్తూ ధిక్కార చర్యలను తీసుకోవాలని క్రెడిట్ సూయిస్ మార్చి 2023లో పిటిషన్ దాఖలు చేసింది. ఫిబ్రవరి 15 నాటికి చెల్లించాల్సిన 15 మిలియన్ డాలర్లలో 13.75 మిలియన్ డాలర్లు మాత్రమే అందుకున్నట్లు క్రెడిట్ సూయిస్ కొద్ది కాలం క్రితం కోర్టుకు తెలిపింది. పెండింగ్‌లో ఉన్న బకాయిలను మార్చి 15 లోగా చెల్లించాలని కోర్టు ఎయిర్ లైన్‌ని ఆదేశించగా, తాజాగా స్పైస్‌జెట్‌బకాయిలను క్లియర్ చేసిందని క్రెడిట్ సూయిస్ సుప్రీంకోర్టుకు తెలపడం విశేషం.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.